అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్శిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్లపల్లి, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :23 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ బుధవారం- 24 - సెప్టెంబర్- 2025

## కుంభమేళాకు వేలకోట్లు ఇచ్చారు..
## మేడారం జాతరకు ఎందుకు ఇవ్వరు..?

- కుంభమేళాకు వేల కోట్లు ఇస్తున్న కేంద్రం, మేడారం జాతరను విస్మరించిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు.
- మేడారం జాతరకు జాతీయ హోదా ఇవ్వాలని, నిధులు మంజూరు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.
- ఆలయ విస్తరణ పనుల్లో ఆదివాసీ సంస్కృతికి ప్రాధాన్యత ఇస్తూ, రాతి కట్టడాలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు.
- ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.
- గత ప్రభుత్వాలు మేడారం ఆలయ అభివృద్ధిని నిర్లక్ష్యం చేశాయని సీఎం ఆరోపించారు.
- రాబోయే మహా జాతర నాటికి పనులను పూర్తి చేసి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూస్తామని పేర్కొన్నారు.



హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి ములుగు జిల్లాలోని మేడారంలో పర్యటించారు. మేడారం ఆలయ అభివృద్ధి, విస్తరణపై స్థానిక పూజారులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆలయ అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన ప్రణాళిక, డిజైన్లను పూజారులు, ఆదివాసీ సంఘాలకు వివరించారు. వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను, విశ్వాసాలను మిగతా.. 2లో

### హెచ్1బీ వీసా ఫీజు పెంపు..
### ట్రంప్, నవారోపై శశిథరూర్ విమర్శలు



ట్రంప్ రాజకీయ కారణాలతో ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారన్న కాంగ్రెస్ ఎంపీ

సుంకాలు, ఫీజు పెంపు అంశాలు అమెరికా సమస్యలు పరిష్కరించగలవని ట్రంప్ భావిస్తున్నారని ఎద్దేవా

అధిక ఫీజుల కారణంగా కంపెనీలు ఉద్యోగాలను అవుట్ సోర్సింగ్‌కు ఇచ్చేస్తాయన్న థరూర్

అమెరికా అధిక సుంకాల తర్వాత హెచ్-1బీ వీసాల ఫీజును పెంచడంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీ శశిథరూర్ తీవ్రంగా స్పందించారు. ట్రంప్ రాజకీయ కారణాలతోనే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. సుంకాలు, వీసాల ఫీజు మిగతా.. 2లో

### 'ఆయుధాలు వదిలేస్తాం' 'పోరాటం కొనసాగించే తీరుతాం' : మావోయిస్టుల్లో భిన్నాభిప్రాయాలు



వరుస ఎన్‌కౌంటర్ల వల్ల పార్టీ బలహీనపడింది.

కొందరు నాయకులు చర్చలకు సిద్ధమని చెప్పగా, మరికొందరు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

పౌరహక్కుల సంఘాలు మావోయిస్టులతో చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

భవిష్యత్తులో శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నామని మావోయిస్టులు పేర్కొన్నారు.

హైదరాబాద్ : వరుస నష్టాలతో కునారిల్లుతున్న మావోయిస్టు పార్టీకి ఛత్తీస్ గఢ్‌లో జరిగిన తాజా ఎన్ కౌంటర్ రూపంలో మరో ఎదురుదెబ్బ తగిలింది. ఒకేసారి ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు మృతి చెందడంతో ఆ పార్టీ మనుగడే అగమ్యగోచరంగా మారింది. ఈ సంవత్సరం మిగతా.. 2లో

### కుండపోత వర్షం, క్లౌడ్ బరస్ట్ - ఈ ప్రాంతాలకు తాజా హెచ్చరిక..!!



తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం కారణంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. తాజాగా వాతావరణ శాఖ ఏపీలోని పలు జిల్లాలతో పాటుగా హైదరాబాద్ నగరానికి భారీ వర్ష ముప్పు ఉందని హెచ్చరించింది. ఏపీలోని పలు జిల్లాలకు పిడుగులు పడే అవకాశం ఉందని పేర్కొంది. వాతావరణ శాఖ తాజా హెచ్చరికలతో అధికార యంత్రాంగం అప్రమత్తం అయింది. మరోసారి హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరించారు.

## పాకిస్థాన్ కు దిమ్మతిరిగే షాక్ ఇచ్చిన భారత్..
## ఇప్పట్లో కోలుకోవడం కష్టమే..

పాక్ విమానాలపై అక్టోబర్ 24 వరకు గగనతల నిషేధాన్ని భారత్ పొడిగించింది.

ఈ నిర్ణయం వల్ల పాకిస్తాన్‌కు ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లనుంది.

పహల్గామ్ దాడి తర్వాత భారత్ పాక్ ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది.

సరిహద్దుల్లో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఇంకా కొనసాగుతున్నాయి.





జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో ఏప్రిల్ 22న ఉగ్రవాదులు జరిపిన మారణ హోమంలో 26 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. అయితే పాకిస్థాన్ పై ఆ సమయంలో భారత్ కఠిన ఆంక్షలు విధించింది. సింధూ నదీ జలాల పంపిణీ నిలిపివేత, అటారీ- వాఘా బోర్డర్ మూసివేత, ఇరు దేశాల మధ్య వాణిజ్యం నిలిపివేత అలాగే భారత గగనతలంపై మిగతా.. 2లో

### వైసీపీ హయాంలోనే రూ.4వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు



ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై శాసనమండలిలో వాడివేడి చర్చ

గత ప్రభుత్వం రూ.4000 కోట్ల బకాయిలు పెట్టిందన్న మంత్రి లోకేశ్

వైసీపీ వాయిదా తీర్మానాన్ని తిరస్కరించిన మండలి ఛైర్మన్

కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.1200 కోట్లు విడుదల చేశామని వెల్లడి

మిగిలిన బకాయిలు 3 నెలల్లో చెల్లిస్తామని హామీ

### ఈపీఎఫ్ఓలో రికార్డు.. ఒక్క నెలలో 21 లక్షల మంది కొత్త సభ్యులు



- ఈపీఎఫ్ఓలో భారీగా పెరిగిన కొత్త సభ్యుల సంఖ్య
- ఒక్క జులై నెలలోనే నికరంగా 21.04 లక్షల చేరికలు
- కొత్తగా చేరిన వారిలో 61 శాతం మంది యువతే
- 16 లక్షల మంది ఉద్యోగాలు మారి తిరిగి ఈపీఎఫ్ఓలోకి
- మహిళా ఉద్యోగుల సంఖ్యలోనూ వృద్ధి
- కొత్త చేరికల్లో మహారాష్ట్ర అగ్రస్థానం

దేశంలో ఉపాధి అవకాశాలు పుంజుకుంటున్నాయని సూచిస్తూ ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ)లో కొత్త సభ్యుల చేరిక భారీగా పెరిగింది. ఈ ఏడాది జులై నెలలో రికార్డు స్థాయిలో నికరంగా 21.04

### హెచ్-1బీ ఫీజుల పెంపు.. భారత ఐటీపై తక్షణ ప్రభావంపై నివేదిక ఏం చెబుతోందంటే..!



హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంపు

భారత ఐటీ కంపెనీలపై తక్షణ ప్రభావం స్వల్పమేనన్న ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ నివేదిక

స్థానికంగా నియామకాలు, ఆఫ్‌షోరింగ్‌పై ఆధారపడటమే కారణమని వెల్లడి

ఆఫ్‌షోరింగ్, ఆటోమేషన్ వైపు కంపెనీల మొగ్గు

భారత్‌లోని టెక్కీలకు జీసీసీలలో పెరగనున్న ఆకర్షణ

### ఈ నగరంలో రెండు గంటలకు మించి ఫోన్ చూడకూడదు!



జపాన్‌లోని టోయోవాకే నగరంలో స్మార్ట్‌ఫోన్ వాడకంపై ఆంక్షలు

వినోదం కోసం రోజుకు రెండు గంటలకే పరిమితం చేయాలని ఆర్డినెన్స్

దేశంలోనే ఇలాంటి నిర్ణయం తీసుకున్న తొలి నగరంగా రికార్డు

చదువు, ఆఫీస్ పనులకు ఈ నిబంధన నుంచి మినహాయింపు

నియమం పాటించకపోయినా ఎలాంటి జరిమానాలు ఉండవు

అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త మార్గదర్శకాలు

### 'విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ'పై క్లారిటీ ఇచ్చిన మంత్రి నారా లోకేశ్



- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని మంత్రి లోకేశ్ హామీ
- రూ.11,440 కోట్లతో కేంద్రం పునరుద్ధరణ ప్యాకేజీ ప్రకటించిందని వెల్లడి
- ప్రతిపక్ష వైసీపీ అసత్య ప్రచారాలు చేస్తోందని తీవ్ర విమర్శలు
- మహిళల గౌరవంపై శాసన మండలిలో అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదం
- కియా రాకతో అనంతపురం రూపురేఖలు మారాయని వెల్లడి
- ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి కుమారస్వామికి లోకేశ్ ధన్యవాదాలు

### ప్రధాని ఇంటి ముందు కూడా గుంతలు.. మీడియా మాత్రం కర్ణాటకనే చూపిస్తోంది: డీకే శివకుమార్

- బెంగళూరు గుంతల సమస్యపై స్పందించిన డీకే శివకుమార్
- ఇది దేశవ్యాప్త సమస్య అని, కర్ణాటకను టార్గెట్ చేస్తున్నారని ఆగ్రహం
- భారీ వర్షాల్లోనూ రోజుకు వేల గుంతలు పూడుస్తున్నామని వెల్లడి
- రోడ్ల మరమ్మతులకు రూ.1,100 కోట్లు కేటాయించినట్లు ప్రకటన

## ప్రైవేట్ ఆస్పత్రులకు
## సీఎం చంద్రబాబు వార్నింగ్
### సిజేరియన్లు తగ్గించకుంటే లైసెన్స్ రద్దు

ఏపీలో ప్రైవేట్ ఆస్పత్రుల్లో సిజేరియన్లు పెరగడంపై సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు.

అనవసర సిజేరియన్లను ప్రోత్సహిస్తే లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు.

సహజ ప్రసవాలను ప్రోత్సహించాలని ఆరోగ్యశాఖకు ఆదేశాలు ఇచ్చారు.

వైద్యులు లాభాల కోసం కాకుండా, ప్రజల ఆరోగ్యం కోసం పనిచేయాలని సూచించారు.



ఏపీలో సిజేరియన్ ఆపరేషన్లు ఆందోళనకరంగా పెరుగుతున్నాయని.. వాటిలో 90 శాతం ప్రైవేట్ ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీ వేదికగా స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇలాంటి ధోరణిని ఏమాత్రం ఆమోదించదని హెచ్చరించారు. సహజ ప్రసవాన్ని ప్రోత్సహించే దిశగా మిగతా.. 2లో

# ఈపీఎఫ్ఓలో రికార్డు.. ఒక్క నెలలో
# 21 లక్షల మంది కొత్త సభ్యులు

మొదటి పేజి తరువాయి

గతేడాది జులైతో పోలిస్తే ఇది 5.55 శాతం అధికమని ఈపీఎఫ్ఓ మంగళవారం విడుదల చేసిన ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. ఉద్యోగ భద్రత, ప్రయోజనాలపై ఉద్యోగుల్లో అవగాహన పెరగడం కూడా ఈ వృద్ధికి కారణంగా నిలుస్తోంది. ఈ గణాంకాలలో అత్యంత ముఖ్యమైన అంశం యువత భాగస్వామ్యం. జులైలో కొత్తగా చేరిన 9.79 లక్షల మంది చందాదారులలో ఏకంగా 61.06 శాతం, అంటే 5.98 లక్షల మంది 18-25 ఏళ్ల మధ్య వయసు వారే కావడం గమనార్హం. వీరిలో ఎక్కువ మంది మొదటిసారిగా వ్యవస్థీకృత రంగంలో ఉద్యోగాల్లోకి అడుగుపెట్టిన వారేనని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఇది దేశ శ్రామిక శక్తిలో యువత కీలక పాత్ర పోషిస్తోందనడానికి నిదర్శనంగా నిలుస్తోంది. అంతేకాకుండా, ఉద్యోగాలు మారినప్పటికీ చాలామంది ఈపీఎఫ్ ప్రయోజనాలను కొనసాగించేందుకే మొగ్గు చూపుతున్నారు. జులైలో సుమారు 16.43 లక్షల మంది పాత సభ్యులు తమ ఉద్యోగాలు మారి తిరిగి ఈపీఎఫ్ఓ సంస్థల పరిధిలోకి వచ్చారు. తమ పీఎఫ్ ఖాతాలను ముగించుకోకుండా, కొత్త కంపెనీకి బదిలీ చేసుకోవడం ద్వారా వారు తమ దీర్ఘకాలిక ఆర్థిక భద్రతను కాపాడుకుంటున్నారు. గతేడాదితో పోలిస్తే ఇలా తిరిగి చేరిన వారి సంఖ్య 12.12 శాతం పెరిగింది. శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యం కూడా పెరుగుతోంది. జులై నెలలో కొత్తగా 2.80 లక్షల మంది మహిళలు ఈపీఎఫ్ఓలో చేరగా, నికరంగా 4.42 లక్షల మంది మహిళా చందాదారులు పెరిగారు. ఇది మరింత సమ్మిళిత శ్రామిక శక్తి వైపు దేశం పయనిస్తోందనడానికి సంకేతమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. రాష్ట్రాల వారీగా చూస్తే, కొత్త చేరికల్లో మహారాష్ట్ర అగ్రస్థానంలో నిలిచింది. మొత్తం నికర చేరికల్లో 20.47 శాతం వాటాతో ఆ రాష్ట్రం ముందుంది. కర్ణాటక, తమిళనాడు, గుజరాత్, హర్యానా, ఢిల్లీ, తెలంగాణ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు కూడా గణనీయమైన సంఖ్యలో కొత్త సభ్యులను చేర్చాయి. దేశవ్యాప్తంగా నమోదైన మొత్తం కొత్త చేరికల్లో దాదాపు 60.85 శాతం ఈ ఐదు రాష్ట్రాల నుంచే ఉండటం విశేషం.ద

## హెచ్-1బీ ఫీజుల పెంపు..
## భారత ఐటీపై తక్షణ ప్రభావంపై నివేదిక ఏం చెబుతోందంటే..!

అమెరికా హెచ్-1బీ వీసా దరఖాస్తు ఫీజును ఏకంగా లక్ష డాలర్లకు పెంచినా, భారత ఐటీ సేవల సంస్థలపై తక్షణ ప్రభావం పరిమితంగానే ఉంటుందని ఓ ప్రముఖ నివేదిక స్పష్టం చేసింది. గత దశాబ్ద కాలంగా భారత ఐటీ కంపెనీలు హెచ్-1బీ వీసాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గించుకోవడమే ఇందుకు ప్రధాన కారణమని ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ నివేదిక మంగళవారం వెల్లడించింది. అమెరికాలోనే స్థానికంగా నిపుణులను నియమించుకోవడం (లోకలైజేషన్), ఎక్కువ ప్రాజెక్టులను భారత్‌కు తరలించడం (ఆఫ్‌షోరింగ్) వంటి వ్యూహాలను అనుసరించడం వల్లే ఈ మార్పు సాధ్యమైందని తెలిపింది. అయితే, తక్షణ ప్రభావం తక్కువే అయినప్పటికీ మధ్య కాలంలో మాత్రం సవాళ్లు తప్పవని నివేదిక హెచ్చరించింది. అమెరికాలో ప్రాజెక్టుల నిర్వహణ వ్యయం భారీగా పెరిగిపోతుందని, ఇది కంపెనీల ఆర్థిక ప్రణాళికలపై ప్రభావం చూపుతుందని పేర్కొంది. ఈ పెరిగిన ఖర్చులను అధిగమించేందుకు ఐటీ సంస్థలు తమ వ్యాపార నమూనాలను పునఃసమీక్షించుకోవాల్సి వస్తుందని వివరించింది. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు కంపెనీలు కొన్ని కీలక వ్యూహాలను అనుసరించవచ్చని నివేదిక అంచనా వేసింది. ఆఫ్‌షోరింగ్‌ను మరింత వేగవంతం చేయడం, కెనడా, మెక్సికో వంటి సమీప దేశాల్లో తమ కార్యకలాపాలను విస్తరించడం వంటివి అందులో ముఖ్యమైనవి. అలాగే, భౌగోళికంగా వైవిధ్యం కోసం ఐరోపా, ఆసియా-పసిఫిక్ దేశాల్లో ఇతర కంపెనీలను కొనుగోలు చేయడం, ఉత్పాదకతను పెంచుకునేందుకు ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీలపై పెట్టుబడులు పెట్టడం వంటి చర్యలు చేపడతాయని తెలిపింది. ఈ మార్పుల వల్ల అమెరికాలో ఆన్‌సైట్ అవకాశాలు తగ్గి, భారత్‌లోని గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు (జీసీసీలు) టెక్కీలకు మరింత ఆకర్షణీయంగా మారే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. ఫీజుల పెంపు వాస్తవ ప్రభావం 2027 ఆర్థిక సంవత్సరం నుంచి కనిపించవచ్చని అంచనా వేసింది. ప్రపంచవ్యాప్తంగా కొన్ని సవాళ్లు ఉన్నప్పటికీ, భారత్ ఆర్థిక మూలాలు బలంగా ఉన్నాయని, 2025 ద్వితీయార్థంలో అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదిరితే మార్కెట్‌కు అది సానుకూల అంశంగా మారుతుందని నివేదిక అభిప్రాయపడింది.

## ఈ నగరంలో రెండు గంటలకు మించి ఫోన్ చూడకూడదు!

స్మార్ట్‌ఫోన్ వ్యసనం ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోతున్న తరుణంలో జపాన్‌లోని ఓ నగరం వినూత్న నిర్ణయం తీసుకుంది. ప్రజలు వినోదం కోసం స్మార్ట్‌ఫోన్‌లు, పర్సనల్ కంప్యూటర్లు, టాబ్లెట్ల వాడకాన్ని రోజుకు కేవలం రెండు గంటలకు పరిమితం చేయాలని కోరుతూ ఒక ఆర్డినెన్స్‌ను ఆమోదించింది. ఐచి రాష్ట్రంలోని టోయోవాకే మున్సిపల్ అసెంబ్లీ ఈ మేరకు మంగళవారం మెజారిటీ ఓటుతో తీర్మానం చేసింది. జపాన్‌లో ఇలాంటి నిబంధన తీసుకువచ్చిన తొలి నగరంగా టోయోవాకే నిలిచింది. ఈ కొత్త నిబంధన అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానుంది. అయితే, ఇది కేవలం ఒక మార్గదర్శకం మాత్రమేనని, దీన్ని ఉల్లంఘించిన వారిపై ఎలాంటి జరిమానాలు విధించబోమని నగర పాలక సంస్థ స్పష్టం చేసింది. చదువు, ఆఫీస్ పనులు, ఇంటి పనుల కోసం ఎలక్ట్రానిక్ పరికరాలను వాడుకోవడానికి ఈ నిబంధన నుంచి మినహాయింపు ఇచ్చారు. ఈ నిర్ణయం వెనుక ఉన్న ఉద్దేశాన్ని నగర మేయర్ మసఫుమి కౌకి వివరిస్తూ, "ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే మా ప్రధాన లక్ష్యం. స్మార్ట్‌ఫోన్ల వాడకం వల్ల నిద్రలేమి వంటి సమస్యలు వస్తున్నాయో లేదో ప్రజలు గమనించుకోవాలి. మేము స్మార్ట్‌ఫోన్‌లను వ్యతిరేకించడం లేదు, కానీ వాటి వాడకంలో పరిమితులు ఉండాలని కోరుతున్నాం" అని తెలిపారు. కుటుంబ సభ్యుల మధ్య సంభాషణలు పెంచడం కూడా ఈ ఆర్డినెన్స్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ ఆర్డినెన్స్‌లో భాగంగా, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు రాత్రి 9 గంటల తర్వాత, 18 ఏళ్లలోపు వారు రాత్రి 10 గంటల తర్వాత స్మార్ట్‌ఫోన్లు, ఇతర గ్యాడ్జెట్లు వాడకుండా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ నిర్ణయంపై స్థానిక ప్రజల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. కొందరు ఇది తమ వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకోవడమేనని విమర్శిస్తుండగా, మరికొందరు కుటుంబంతో చర్చించడానికి ఇదొక మంచి అవకాశమని భావిస్తున్నారు. ప్రజల అభిప్రాయాలను, నిబంధన ప్రభావాన్ని ఎప్పటికప్పుడు సమీక్షించి, అవసరమైతే మార్పులు చేస్తామని నగర కౌన్సిల్ హామీ ఇచ్చింది.

## ప్రధాని ఇంటి ముందు కూడా గుంతలు..
## మీడియా మాత్రం కర్ణాటకనే చూపిస్తోంది: డీకే శివకుమార్

బెంగళూరు నగరంలోని అధ్వాన రోడ్లపై వెల్లువెత్తుతున్న విమర్శలను కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ గట్టిగా తిప్పికొట్టారు. ఈ సమస్య ఒక్క బెంగళూరుకే పరిమితం కాదన్న ఆయన, దేశ రాజధాని ఢిల్లీని ఉదాహరణగా చూపించారు. నిన్న విలేకరులతో మాట్లాడుతూ "నిన్న నేను ఢిల్లీలో పర్యటించాను. ప్రధానమంత్రి నివాసం ఉండే రోడ్డులోనే ఎన్ని గుంతలు ఉన్నాయో మీడియా గమనించాలి" అని వ్యాఖ్యానించారు. రోడ్లపై గుంతలు ఉండటం దేశవ్యాప్త సమస్య అని, కానీ మీడియా మాత్రం కేవలం కర్ణాటకను లక్ష్యంగా చేసుకుని ప్రచారం చేస్తోందని ఆయన ఆరోపించారు. "దేశమంతటా ఇదే పరిస్థితి ఉంది. గతంలో బీజేపీ ప్రభుత్వం సరిగ్గా పనిచేసి ఉంటే రోడ్లు ఎందుకిలా ఉంటాయి?" అని ఆయన ప్రశ్నించారు. భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ, తమ సిబ్బంది ప్రతిరోజూ వేలాది గుంతలను పూడ్చివేస్తూనే ఉన్నారని శివకుమార్ స్పష్టం చేశారు. టెక్ హబ్ అయిన బెంగళూరు 'గుంతల నగరంగా' మారిపోయిందంటూ ఇటీవల కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి విమర్శించిన విషయం తెలిసిందే. దీనికి తోడు, రోడ్లు సరిగా లేవనే కారణంతో 'బ్లాక్‌బక్' అనే లాజిస్టిక్స్ సంస్థ ఔటర్ రింగ్ రోడ్ నుంచి తమ కార్యకలాపాలను మార్చుకుంటామని ప్రకటించడంతో ఈ వివాదం మరింత ముదిరింది. అయితే, కంపెనీల బెదిరింపులను, బ్లాక్‌మెయిలింగ్‌లను తాము ఏమాత్రం పట్టించుకోమని గతవారమే శివకుమార్ స్పష్టం చేశారు. నగరాన్ని బాగుపరిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో భాగంగా రోడ్ల మరమ్మతులు, నిర్మాణం కోసం రూ.1,100 కోట్లు కేటాయించినట్లు ఆయన ప్రకటించారు. నవంబర్ లోగా గుంతలన్నింటినీ పూడ్చివేయాలని కాంట్రాక్టర్లకు తుది గడువు విధించినట్లు తెలిపారు. స్వచ్ఛమైన బెంగళూరు, సాఫీగా సాగే ట్రాఫిక్ తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

## హెచ్1బీ వీసా ఫీజు పెంపు..
## ట్రంప్, నవారోపై శశిథరూర్ విమర్శలు

మొదటి పేజి తరువాయి




పెంపు వంటి అంశాలు అమెరికాలోని సమస్యలను పరిష్కరించగల మాయా సాధనాలు అని ట్రంప్ భావిస్తున్నారని విమర్శించారు. ట్రంప్ నిర్ణయాలు దేశీయ రాజకీయాలతో ముడిపడి ఉంటాయని అన్నారు. హెచ్-1బీ వీసాల కారణంగా ఎక్కువ వేతనాలు తీసుకునే అమెరికన్ల కంటే తక్కువ వేతనాలు జీతాలు తీసుకునే భారతీయుల వైపే అమెరికా కంపెనీలు మొగ్గు చూపుతున్నాయని శశిథరూర్ అన్నారు. ఫీజును లక్ష డాలర్లకు పెంచితే తమకు కావాల్సిన, ఎక్కువ నైపుణ్యం కలిగిన వారు మాత్రమే అమెరికాకు వస్తారని వారు భావిస్తున్నారని ఎంపీ విమర్శించారు. అయితే ఈ నిర్ణయం వెనుక ట్రంప్ లాజిక్ ఏమిటో, ఇది నిజంగా సాధ్యమవుతుందా అనేది తనకు అర్థం కావడం లేదని శశిథరూర్ అన్నారు. అధిక ఫీజుల కారణంగా ఎక్కువ కంపెనీలు ఎక్కువ ఉద్యోగాలను అవుట్‌సోర్సింగ్‌కు ఇచ్చేస్తాయని పేర్కొన్నారు. అమెరికాలోని అనేక సమస్యలకు సుంకాలు పరిష్కారమని, అవి మాయాసాధనంగా ట్రంప్ భావిస్తున్నారని అన్నారు. ఈ టారిఫ్‌ల నుంచి వచ్చే బిలియన్ డాలర్లతో అమెరికాలో నెలకొన్న ద్రవ్యలోటును పూడ్చాలనేది ఆయన ఉద్దేశమై ఉంటుందని ఆయన విమర్శించారు. అయితే, భారత్‌పై సుంకాల విధింపుతో భారత్‌లో ఆయనపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైందని అన్నారు. అధిక సుంకాల ద్వారా దిగుమతులు ఖరీదైనవిగా మారి, దేశీయ తయారీ పునరుద్ధరించబడుతుందని, తద్వారా అమెరికన్లకు ఉద్యోగాలు లభిస్తాయని ట్రంప్ భావిస్తున్నట్లుగా ఉన్నారని ఆయన అభిప్రాయపడ్డారు. భారత్‌పై ట్రంప్ ట్వీట్లు, ఆయన సలహాదారుడు నవారో చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని శశిథరూర్ అన్నారు. ట్రంప్ విధించిన టారిఫ్‌లు భారత్‌కు కొంతమేర నష్టం కలిగిస్తాయని, కానీ అధిక సుంకాలు మాత్రం అన్యాయమేనని అభిప్రాయపడ్డారు. అయితే ప్రస్తుతం వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు జరుగుతున్న

# ప్రైవేట్ ఆస్పత్రులకు సీఎం చంద్రబాబు వార్నింగ్

మొదటి పేజి తరువాయి

వెంటనే చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖపై ఆదేశాలు జారీ చేశారు.

సహజ ప్రసవాలకు ప్రాధాన్యం..

ఎప్పుడైనా సరే ఆపరేషన్ అంటే అది ఆపరేషనే.. భగవంతుడు ఇచ్చిన సహజసిద్ధమైన శరీరాన్ని కోయడం మంచిది కాదని సీఎం వ్యాఖ్యానించారు. ప్రసవం సహజంగా జరగడం తల్లీ బిడ్డల ఆరోగ్యానికి ఎంతో మంచిదని ఆయన వివరించారు. అవసరం లేని పరిస్థితుల్లో సిజేరియన్‌లను తప్పనిసరిగా నియంత్రించాలని ప్రభుత్వం దృఢంగా నిర్ణయించుకుందని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రులు వాణిజ్య ప్రయోజనాల కోసం గర్భిణులను సిజేరియన్ వైపు మళ్లిస్తున్నాయనే ఆరోపణలు వస్తున్నాయని సీఎం మండిపడ్డారు. ఇలాగే కొనసాగితే ఆ ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, అవసరమైతే లైసెన్స్ రద్దు చేసే స్థాయిలో కూడా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఆరోగ్యశాఖకు ముఖ్య ఆదేశాలు..

ఈ మేరకు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కి సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. గర్భిణులకు సురక్షిత ప్రసవంపై అవగాహన కల్పించాలని.. ప్రసవానికి ముందే యోగా శిక్షణ అందించేలా చూడాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా సహజ ప్రసవాల ప్రోత్సాహం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని.. ఆస్పత్రుల్లో జరిగే సిజేరియన్ శాతంపై ప్రతి నెలా సమీక్ష జరిపి ప్రభుత్వానికి నివేదిక అందించాలని ఆదేశించారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యం..

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కావాలనేది మన అందరి ఆకాంక్ష అని సీఎం అన్నారు. గర్భిణులకు సురక్షిత ప్రసవం హక్కు అని,



వైద్యులు, ఆసుపత్రులు లాభాల కోసం కాకుండా బాధ్యతతో వ్యవహరించాలని ఆయన సూచించారు. సహజ ప్రసవాలు ప్రోత్సాహం పొందేలా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం ఖాయమని వివరించారు.

### రాష్ట్రంలో గణాంకాల వాస్తవాలు..

ప్రస్తుతం రాష్ట్రంలో 98 శాతం ప్రసవాలు ఆసుపత్రుల్లోనే జరుగుతున్నాయి. వాటిలో 42 శాతం ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరుగుతుండగా, మిగతావి ఎక్కువగా ప్రైవేట్ ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయి. గర్భిణుల్లో అనీమియా శాతం 32 శాతం ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో 1.15 లక్షల మంది వైద్యులు ఉన్నప్పటికీ, సిజేరియన్ శాతం నియంత్రణలో లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా క్రమంగా తగ్గుతోందని.. అభివృద్ధి చెందిన దేశాల్లోనూ ఇదే పరిస్థితి ఉందని వెల్లడించారు. యూపీ, బిహార్ వల్లే భారత్‌లో జనాభా బ్యాలెన్స్ అవుతోందన్నారు. ఏపీలో పీహెచ్‌సీల సంఖ్య.. జాతీయ సగటు కంటే ఎక్కువగానే ఉందని అన్నారు. డబ్ల్యూహెచ్‌వో ప్రకారం మెడికల్ ఆఫీసర్లు మన వద్ద ఎక్కువే ఉన్నారని.. ప్రస్తుతం రాష్ట్రంలో 1.15 లక్షల మంది వైద్యులు ఉన్నారని చెప్పుకొచ్చారు.ద

## 'విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ'పై
## క్లారిటీ ఇచ్చిన మంత్రి నారా లోకేశ్

విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణపై గత కొంతకాలంగా నెలకొన్న ఆందోళనలకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శాసనమండలి వేదికగా తెరదించారు. స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించే ప్రణాళిక ఏదీ లేదని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే కర్మాగారం పునరుద్ధరణ కోసం రూ.11,440 కోట్ల భారీ ప్యాకేజీని ప్రకటించిందని గుర్తుచేశారు. ఈ ప్యాకేజీతో స్టీల్ ప్లాంట్ తిరిగి పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని, ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ విషయంలో చొరవ తీసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.నేడు శాసనమండలిలో రాష్ట్రంలో పరిశ్రమలు, పెట్టుబడులపై జరిగిన స్వల్పకాలిక చర్చలో మంత్రి లోకేశ్ మాట్లాడారు. విశాఖ ఉక్కుపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చినప్పటికీ, ప్రతిపక్ష వైసీపీ ప్రజలను తప్పుదోవ పట్టించేలా అసత్య ప్రచారాలు చేస్తోందని ఆయన మండిపడ్డారు. వాస్తవాలను తెలుసుకోకుండా విమర్శలు చేయడం ప్రతిపక్షానికి అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా, 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి అనేక పెద్ద పరిశ్రమలను తీసుకువచ్చినట్లు లోకేశ్ గుర్తుచేశారు. ముఖ్యంగా, అనంతపురం జిల్లాకు కియా మోటార్స్ పరిశ్రమను తీసుకురావడం ద్వారా ఆ ప్రాంత రూపురేఖలే మారిపోయాయని తెలిపారు. "కియా రాకముందు అనంతపురం జిల్లాలో ప్రజల తలసరి ఆదాయం రూ.70 వేల కంటే తక్కువగా ఉండేది. ఆ పరిశ్రమ, దాని అనుబంధ యూనిట్ల రాకతో అక్కడి యువతకు ఉపాధి అవకాశాలు పెరిగి, తలసరి ఆదాయం గణనీయంగా వృద్ధి చెందింది" అని ఆయన వివరించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఇలాంటి పెట్టుబడులు ఎంతో కీలకమని పేర్కొన్నారు. మండలిలో తీవ్ర వాగ్వాదంఇదే చర్చ సందర్భంగా, మహిళల గౌరవం అనే అంశంపై అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ప్రతిపక్ష నేతలు మహిళల గౌరవం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని లోకేశ్ విమర్శించారు. "నిండు సభలో నా తల్లిని దారుణంగా అవమానించినప్పుడు ఈ నేతలకు మహిళల గౌరవం గుర్తుకు రాలేదా? ఆ అవమానంతో ఆమె కోలుకోవడానికి రెండు నెలలు పట్టింది. ఆ బాధ ఏంటో నాకు తెలుసు. మా పార్టీ మహిళలపై అక్రమ కేసులు పెట్టినప్పుడు వీరు ఏం చేశారు? మహిళలను అవమానించే వైసీపీ నేతలకు వారి గౌరవం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు" అని లోకేశ్ తీవ్ర స్వరంతో అన్నారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి, ఉపాధి కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, విశాఖ ఉక్కు వంటి రాష్ట్ర ఆస్తులను కాపాడటంలో వెనకడుగు వేసేది లేదని ఆయన స్పష్టం

## కుండపోత వర్షం, క్లౌడ్ బరస్ట్ - ఈ ప్రాంతాలకు తాజా హెచ్చరిక..!!

మొదటి పేజి తరువాయి

నగర వ్యాప్తంగా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం వాతావరణం పొడిగా ఉందని పేర్కొన్నారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అటు ఏపీలో పలు జిల్లాలకు పిడుగుపాటు హెచ్చరిక జారీ అయింది. విజయ నగరం, మన్యం, అల్లూరి, విశాఖ జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కాగా.. శ్రీకాకుళం, కోనసీమ, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన మోస్తారు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. తిరుపతి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురుస్తాయని.. 40-50కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఇక, తెలంగాణలోని ఇక వికారాబాద్, సంగారెడ్డి, నారాయణపేట, మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రాబోయే 2 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ జిల్లాల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ నగరంలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి నగరం అతలాకుతలమైంది. అత్యధికంగా షేక్‌పేటలో 10.6 సెం.మీ. వర్షపాతం నమోదు కాగా, శ్రీనగర్ కాలనీలో 10.0, ఖైరతాబాద్ సెస్ వద్ద 9.0, బంజారాహిల్స్ వెంకటేశ్వర కాలనీలో 8.2, మైత్రివనం 6.9, ముషీరాబాద్ జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద 6.3 సెం.మీ. వర్షపాతం నమోదైంది.

## వైసీపీ హయాంలోనే రూ.4వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు

మొదటి పేజి తరువాయి




ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై ఏపీ శాసనమండలిలో వాడివేడి చర్చ జరిగింది. గత వైసీపీ ప్రభుత్వం ఏకంగా రూ.4,000 కోట్లు బకాయి పెట్టి, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని మాట్లాడుతోందని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చ కోరుతూ వైసీపీ సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని ఛైర్మన్ తిరస్కరించడంతో సభలో గందరగోళం మొదలైంది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... వైసీపీ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "గత ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.4,000 కోట్లకు చేరాయి. కోవిడ్ సమయంలో రూ.644 కోట్లు, ఆర్టీఎఫ్ కింద రూ.3,000 కోట్లు, ఎంటీఎఫ్ కింద మరో రూ.895 కోట్లు పెండింగ్‌లో పెట్టారు. ఇంత భారీ మొత్తంలో బకాయిలు పెట్టిన మీరు ఇప్పుడు ఎలా మాట్లాడతారు?" అని నిలదీశారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2024-25 సంవత్సరానికి గాను ఇప్పటికే రూ.1,200 కోట్లు విడుదల చేసిందని, మిగిలిన రూ.1,400 కోట్ల బకాయిలను రాబోయే మూడు నెలల్లోగా చెల్లిస్తామని స్పష్టం చేశారు. ఈ అంశంపై చర్చకు పట్టుబట్టిన వైసీపీ మండలి పక్ష నేత బొత్స సత్యనారాయణపై లోకేశ్ విరుచుకుపడ్డారు. బీఏసీ సమావేశంలో ఈ అంశాన్ని ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. తమ డొల్లతనం బయటపడుతుందనే భయంతోనే అక్కడ ఈ విషయం లేవనెత్తలేదని ఆరోపించారు. విద్యా రంగంపై ఎప్పుడైనా, ఎక్కడైనా చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. గతంలో విద్యా రంగంపై చర్చ జరుగుతుంటే బొత్స సహా ఇతర వైసీపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. వైసీపీ హయాంలో సుమారు 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని, దీనిపైనా చర్చకు సిద్ధంగా ఉన్నామని, సరైన ఫార్మాట్‌లో రావాలని సూచించారు. ఈ క్రమంలో బొత్స స్పందిస్తూ, సభలో పరుషపదాలు వాడొద్దని సూచించారు. దీనికి లోకేశ్ బదులిస్తూ.. తాను ఎవరినీ అగౌరవపరచలేదని, "బొత్స గారు" అనే సంబోధించానని స్పష్టం చేశారు. ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదని, తాను వాడిన పరుషపదజాలం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. తాను అందరినీ గౌరవిస్తానని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## పాకిస్థాన్ కు దిమ్మతిరిగే షాక్ ఇచ్చిన భారత్..
## ఇప్పట్లో కోలుకోవడం కష్టమే..

మొదటి పేజి తరువాయి

పాకిస్థాన్ విమానాలు ప్రయాణించడాన్ని కూడా నిలిపివేసింది. అయితే తాజాగా ఆ గడువును మరోసారి పొడిగించింది కేంద్ర ప్రభుత్వం. భారత గగనతలంపై పాక్ విమానాలపై నిషేధాన్ని అక్టోబర్ 24 వరకూ పొడిగి స్తూ తాజాగా నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో పాకిస్థాన్ నుంచే ఏ విమానం కూడా భారత గగనతలం గుండా ప్రయాణించడానికి నిషేధం. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం భారత గగన తలంపై పౌర విమానాలు అలాగే మిలిటరీ విమానాలు కూడా ప్రయాణం చేయడం నిషేధం అని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిబంధనలు అక్టోబర్ 24 వరకూ అమల్లో ఉంటాయి. ఇప్పటికే ఈ డెడ్ లైన్ ను చాలాసార్లు పొడిగిస్తూ వచ్చింది కేంద్ర ప్రభుత్వం. పహల్గాం ఎటాక్ తర్వాత ఏప్రిల్ 30 నుంచి ఈ నిర్ణయం తీసుకున్నారు. అటు పాకిస్థాన్ కూడా భారత విమానయాన సంస్థలపై నిషేధం విధించింది. అయితే భారత్ తీసుకున్న నిర్ణయంతో పాకిస్థాన్ కు ఆర్థికంగా పెద్ద దెబ్బగా భావించవచ్చు. ఇక జమ్మూకాశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లా పహల్గామ్ లో ఏప్రిల్ 22 న టెర్రరిస్టులు జరిపిన దాడిలో 26 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ ఈ ఘటన వెనకున్నట్లు తేలింది. దాంతో పాకిస్థాన్ పై భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని 9 కీలక ఉగ్ర స్థావరాలపై దాడులు చేసి వాటిని ధ్వంసం చేసింది. వందలాది మంది ఉగ్రవాదులను ఏరివేసింది. ధ్వంసమైన ఉగ్రస్థావరాల్లో ముజఫరాబాద్ లోని సవాయ్ నాలా క్యాంప్, ముజఫరాబాద్ లోని సిద్నా బిలాల్ క్యాంప్, కోట్లీలోని గుల్ పూర్ క్యాంప్, భీంబర్ లోని బర్నాలా క్యాంప్, కోట్లీలోని అబ్బాస్ క్యాంప్, సియాల్ కోట్ లోని సర్జాల్ క్యాంప్, సియాల్ కోట్ లోని మెహమూనా జోయా క్యాంప్, మురిడ్ కే లోని మార్కాజ్ తైబా క్యాంప్, బహావల్ పూర్ లోని మార్కజ్ సుభానల్లా క్యాంప్.. ఉన్నాయి. వీటిని భారత్ పూర్తిగా ధ్వంసం చేసింది.

## 'ఆయుధాలు వదిలేస్తాం' 'పోరాటం కొనసాగించే తీరుతాం'
## : మావోయిస్టుల్లో భిన్నాభిప్రాయాలు

మొదటి పేజి తరువాయి

మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాళ కేశవరావుతో పాటు కేంద్ర కమిటీ సభ్యులు చలపతి, గణేశ్?లు ఎన్?కౌంటర్లలో మరణించిన విషయం తెలిసిందే. ఇలా వరుస మరణాలతో పార్టీ కంద్ర కమిటీలో తెలుగు సభ్యుల సంఖ్య ఆరుకు పడిపోయింది. పైగా వందల సంఖ్యలో మావోయిస్టులు ఎన్?కౌంటర్లలో మరణించడంతో వారిలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చర్చలు జరపాలని పౌరహక్కుల సంఘాల డిమాండ్ : ఈ నేపథ్యంలో సోమవారం జరిగిన ఎన్?కౌంటర్?లో కేంద్ర కమిటీ సభ్యులైన కట్టా రామచంద్రారెడ్డి, కడారి సత్యనారాయణరెడ్డి మృతి చెందారు. ఈ సంవత్సరంలో ఇదివరకే 248 మంది మావోయిస్టులు వివిధ ఎన్?కౌంటర్లలో ప్రాణాలు కోల్పోయారు. వరుస ఎన్?కౌంటర్ల కారణంగా మావోయిస్టులతో ప్రభుత్వం చర్చలు జరపాలని పౌరహక్కుల సంఘాలు పదే పదే కేంద్రాన్ని కోరుతున్నాయి. అయినప్పటికీ కేంద్రం నుంచి ఎలాంటి స్పందనా కనిపించడంలేదు.

మావోయిస్టుల్లో భిన్నాభిప్రాయాలు : మరోపక్క ఆయుధాలు వదిలేసి చర్చలకు వచ్చే విషయంలో మావోయిసటుల్లోనూ భిన్నాభిప్రాయాలు నెలకొన్నాయి. ఆయుధాలు వదిలేసేందుకు సిద్ధంగా ఉన్నామంటూ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి హోదాలో సోను ఎలియాస్ అభయ్ ఎలియాస్ మల్లోజుల వేణుగోపాల్ ఇటీవల ప్రకటన విడుదల చేయగా దాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్? పేరుతో మరో ప్రకటన వచ్చింది. ద్రోహం చేయడం తమ విధానం కాదు : ఈ రెండింటిపై చర్చ జరుగుతుండగానే అభయ్, వికల్ప్ పేరుతో సోమవారం మరో ప్రకటన విడుదలైంది. కేంద్ర కమిటీ సభ్యులైన అభయ్ పేరుతో దేవ్?జీ, వికల్ప్ పేరుతో హిడ్మా ఈ నెల 20న ఈ లేఖ రాశారు. ఆయుధాలను అప్పగించి ప్రజల ప్రయోజనాలకు ద్రోహం చేయడం తమ విధానం కాదని, ప్రజాయుద్ధాన్ని కొనసాగించి తీరుతామని అందులో పేర్కొన్నారు. పోరాటం కొనసాగించే తీరుతాం : ఇటీవల సోను విడుదల చేసిన ప్రకటనను కేంద్ర కమిటీ, దండకారణ్యం ప్రత్యేక జోనల్ కమిటీ, పొలిట్?బ్యూరో తిరస్కరిస్తున్నట్లు తాజా ప్రకటనలో పేర్కొంది. మారిన జాతీయ, అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో పోరాటం కొనసాగించే తీరుతామని, మరణించిన పార్టీ కార్యదర్శి నంబాళ కేశవరావు ఎలియాస్ బసవరాజు శాంతి చర్చల కోసం చేసిన ప్రయత్నంలో భాగమే ఆయుధాల అప్పగింత అని సోను ప్రకటించడం వాస్తవాలను వక్రీకరించడమేనని ఈ ప్రకటనలో వివరించారు. అంతిమ విజయం ప్రజలదే : అయితే ఆయుధాల అప్పగింతకు సంబంధించి సోను విడుదల చేసిన ప్రకటనలోని ప్రతి అంశాన్నీ తాజా ప్రకటనలో ఖండించడం గమనార్హం. ఇలాంటి పరిస్థితుల్లో అభయ్ పేరుతో ప్రకటనలు ఇచ్చే అధికారం సోనుకు లేదన్నారు. అయితే, శాంతి చర్చలకు మాత్రం ఇప్పటికీ సిద్ధంగానే ఉన్నామని, ఉద్యమంలో వెనుకంజ, ఓటములు తాత్కాలికమేనని, అంతిమ విజయం ప్రజలదే అని ప్రకటనలో పేర్కొన్నారు.

# కుంభమేళాకు వేలకోట్లు ఇచ్చారు.. మేడారం జాతరకు ఎందుకు ఇవ్వరు..?

మొదటి పేజి తరువాయి

పరిగణనలోకి తీసుకునే ఆలయ అభివృద్ధి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా నిర్మాణాలు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశామని.. ఆలయ అభివృద్ధిలో భాగస్వాములైన వారి జన్మ ధన్యమవుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జంపన్న వాగులో నీటి నిల్వ ఉండేలా సాగు నీటిపారుదల శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి నిధుల విడుదలకు సిద్ధంగా ఉన్నామని వారికి స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధికి ఒక డెడికేటెడ్ టీమ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సమీక్ష అనంతరం అక్కడే జరిగే బహిరంగసభలో పాల్గొని ప్రసంగించారు. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. "ఇది కేవలం ఒక బాధ్యత కాదు.. ఇది బాధ్యతతో కూడిన భావోద్వేగం. ఆనాడు పాలకులు సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధిపై వివక్ష చూపారు. సమ్మక్క సారలమ్మ ఆశీస్సులతో ఆనాడు ఇక్కడినుంచే నేను పాదయాత్ర మొదలుపెట్టా. ఫిబ్రవరి 6, 2023న ఈ గడ్డపై నుంచి తెలంగాణకు పట్టిన చీడ, పీడను వదిలించేందుకు అడుగులు వేశాం. ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులు. ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఐటీడీఏ ప్రాంతాల్లో అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశాం. ఏ సంక్షేమ కార్యక్రమం తీసుకున్నా ఆదివాసీ, గిరిజనుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు వేస్తున్నాం. సమ్మక్క సారక్కల గద్దెల అభివృద్ధి, ప్రాంగణ పునర్నిర్మాణంతో సీతక్కకు, నాకు ఈ జన్మ ధన్యమైనట్లే" అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. "ఆలయ అభివృద్ధికి ఎన్ని కోట్లయినా ప్రభుత్వం మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉంది. ఆదివాసీలను, పూజారులను, సంప్రదాయ కుటుంబాలను ఆలయ అభివృద్ధిలో భాగస్వాములను



చేస్తున్నాం.రాతి కట్టడాలు ఎప్పటికీ చరిత్రకు సాక్ష్యాలుగా నిలిచిపోతాయి. అందుకే సమ్మక్క సారలమ్మ అభివృద్ధిలో రాతి కట్టడాలే నిర్మిస్తాం. మహా జాతర నాటికి భక్తులకు అసౌకర్యం కలగకుండా పనులు పూర్తి చేస్తాం. పగలు, రాత్రి నిర్విరామంగా పనులు చేస్తేనే ఇది సాధ్యమవుతుంది. స్థానికుల భాగస్వామ్యం, సహకారం ఉంటేనే ఇది జరుగుతుంది. సమ్మక్క సారక్క మాలధారణ చేసినట్లుగా భక్తితో పనులను నిర్వహించాలని అధికారులను ఆదేశించా. మహా జాతరకు మళ్లీ వస్తా.. ఈసారి జాతరను గొప్పగా చేసుకుందాం" అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. "కుంభమేళాకు వేలకోట్లు ఇస్తున్న కేంద్రం.. ఆదివాసీ కుంభమేళా మేడారం జాతరకు ఎందుకు నిధులు ఇవ్వడంలేదు. జాతీయ స్థాయిలో మేడారం జాతరకు గుర్తింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా. మేడారం మహా జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరుతున్నా" అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

అక్షర విజేత
బుధవారం-24-సెప్టెంబర్- 2025

# రైతులకు రుణాలు అందించిన సొసైటీ చైర్మన్ అనుమోలు



**అక్షరవిజేత, ఎర్రుపాలెం :** మండల పరిధిలోని అయ్యవారి గూడెం సహకార సంఘము పరిధిలోని రైతులకు సొసైటీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు మంగళవారం నూతన రుణాలను ఎర్రుపాలెం లోని కేంద్ర సహకార సంఘ బ్యాంకులో మేనేజర్ దివ్య తో కలసి అందించారు.ఈ సందర్భంగా చైర్మన్ సాంబ శివరావు మాట్లాడుతూ అయ్యవారిగూడెం సహకార సంఘంలో నూతనముగా 15 మంది రైతులకు గాను 15 లక్షల 60 వేల రూపాయలుఅందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెనేజర్ దివ్య,అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్,క్యాషివేర్మొనిక,జానీ,సంఘ సెక్రెటరీ మోహనరావు, సంఘ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# ఎర్రవల్లి గ్రామంలో ఘనంగా దేవీ నవరాత్రుల ఉత్సవాలు



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎర్రవల్లి గ్రామంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు అంగరంగ వైభవంగా మొదలయ్యాయి.పురోహితులు హరీష్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ గాయత్రి దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మొట్ట మొదటిసారి దుర్గాదేవి శరన్నవరాత్రులు ఏర్పాటు చేయడం జరిగింది. కాబట్టి అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని సభ్యులు తెలిపారు.10 మంది అమ్మవారి దీక్ష తీసుకోవడం జరుగుతుందని,ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని భక్తులు వారి అదృష్టాన్ని,అమ్మవారి కృపా కటక్షాన్ని పొందగలరని దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# దుర్గా దేవిని దర్శించుకున్న బలరాం జాదవ్



**అక్షర విజేత బోత్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రం లోని, సోనార్ గల్లీలో దుర్గా మాత ను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన, రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్,అలాగే మండల కేంద్రంలో, నూతన అజ్మెర ఫ్యాషన్ షాప్ ప్రారంభోత్సవ, కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# బాలల సంరక్షణ కమిటీ ఏర్పాటు



**అక్షర విజేత నారాయణ పేట/మక్తల్ :** మగనూరు మండలం తంగిడిగి గ్రామంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారుల ఆధ్వర్యంలో స్థానిక మారెమ్మ దేవాలయ ప్రాంగణంలో గ్రామ స్థాయి బాలల సంరక్షణ కమిటీని గ్రామ పంచాయతీ సెక్రటరీ సమక్షంలో ఏర్పాటు చేయడం జరిగింది.కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో పిల్లలకు సంబందించిన ఎలాంటి సమస్యలు ఉన్నా కమిటీ దృష్టికి తీసుకోని రావాలని మరియు బాల్య వివాహాలు చేయకూడదని, పిల్లలను పనులకు పంపకూడదని, ప్రభుత్వం పిల్లలకు అందిస్తున్న పథకాలు %ఙ% సేవల గురించి తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వీరేష్, శ్రావణ్ కుమార్, సంతోష, వెంకటేష్ గౌడ్,అంగన్వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు...

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

## పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.



**అక్షర విజేత ముదిగొండ:-** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. అనంతరం వెంకటాపురం గ్రామంలోని ఆర్.కె ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధిచేస్తున్నారన్నారు.ప్రతిపక్షంలో ఉండి కూడా మధిర ను అభివృద్ధి చేసిన ఘనత భట్టి విక్రమార్క కి దక్కుతుందని ఆయన తెలిపారు.అందరూ కలిసి కట్టుగా ఉండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని ఆయన అన్నారు.

# చలో మానుకోట లంబాడీల ఆత్మగౌరవ సభ ర్యాలీని జయప్రదం చేయండి



**అక్షరవిజేత మహబూబాబాద్ :** మానుకోట జిల్లా కేంద్రంలో లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ పాల్గొన్నారు.లంబాడీల ఆత్మగౌరవ సభకు లంబాడి బిడ్డలు అందరూ రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి తండా ప్రతి జిల్లా రాష్ట్ర నలుమూలల నుంచి విద్యార్థులు మేధావులు మహిళలు రైతులు కార్మికులు మాజీ ప్రజాప్రతినిధులు ప్రస్తుత ప్రజాప్రతినిధులు అందరూ విధిగా జాతి కోసం జరిగే పోరాటంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మానుకోట లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ నాయకులు కిషన్ నాయక్,పృథ్వి నాయక్,కర్ణావత్ వెంకన్న నాయక్,గుగులోత్ భీమా నాయక్, సేవాలాల్ వెంకన్న నాయక్,బోడ లక్ష్మణ్ నాయక్,బోడ రమేష్ నాయక్,డాక్టర్ రాజకుమార్ జాదవ్,గుగులోత్ హరి నాయక్,బానోతు మంగీలాల్,బోడ హరిలాల్,మాలోత్ శ్రీను నాయక్,బానోతు రాందాస్ నాయక్,బానోతు దాము నాయక్,ధారావత్ మోతిలాల్ నాయక్,మంగీలాల్ నాయక్,మాలోత్ సురేష్ నాయక్,గుగులోత్ నందులాల్ నాయక్,కెలోత్ మల్సూర్ నాయక్,ధారావత్ శ్రీను నాయక్,బాలాజీ నాయక్,బానోతు మంగీలాల్ నాయక్,తదితర నాయకులు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టల్లో పనిచేస్తున్న కార్మికుల సమ్మెకు పి డి ఎస్ యు మద్దతు



**అక్షర విజేత ఖమ్మం :** ఎన్ఎస్పి క్యాంపులో సంక్షేమ హాస్టల్ లో పనిచేస్తున్న కార్మికులు సమ్మె చేస్తున్నారు వారికి పిడిఎస్యు ఖమ్మం జిల్లా కమిటీ మద్దతు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ ఎస్ టి హాస్టల్లలో పనిచేస్తున్న కార్మికులు వారి వేతన బకాయిలు రాక ఇబ్బందులకు గురవుతున్నారు 12 రోజుల నుండి సమ్మె చేస్తున్న ప్రభుత్వం ఎలాంటి స్పందించకుండా నిర్లక్ష్యంగా వివరిస్తుంది మరోపక్క విద్యార్థులు వార్డెన్లు కలిసి వంట చేసుకొని కాలేజీలకు వెళ్ళవలసిన పరిస్థితి ఉంది కార్మికులకు పది నెలల వేతన బకాయిలు రాక ఇబ్బందులు పడుతున్నారు. అలాగే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న ఖమ్మం జిల్లా అధికారి డిడి మాత్రం ఎలాంటి స్పందన లేదు. కనీసానికి వారు సమ్మె చేస్తున్న వారి దగ్గరికి వెళ్లి విషం తెలుసుకోకుండా ఆఫీసులకే పరిమితమైన పరిస్థితి ఖమ్మం జిల్లాలో ఉంది విద్యార్థులు కళాశాలకు వెళ్లాలంటే వారే హాస్టల్లో ఉండి వండుకొని వెళ్లే పరిస్థితి ఖమ్మం జిల్లాలో ఉంది ఏమి మాత్రం జిల్లా అధికారులు పట్టించుకోకుండా ఉన్న పరిస్థితి ఖమ్మం జిల్లాలో ఉంది ఈ ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న సమ్మె చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా ఉన్న పరిస్థితి ఖమ్మం జిల్లాలో ఉంది. ఇప్పటికైనా సంక్షేమ ఎస్టి హాస్టల్స్ పనిచేస్తున్న కార్మికుల సమ్మె చేస్తున్నారో వారి సమస్యలను పరిష్కరించేలాగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారికి న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని వారన్నారు కార్మికులకు 10 నెలలు వేతనాలు పెండింగ్లో ఉన్న బకాయిలు విడుదల చేయాలి క్యాటరింగ్ జీవో 25 రద్దు చేయాలి జీవో 60 ప్రకారం 15,600 రూపాయలు జీతాలు ఇవ్వాలి కార్మికులకు గుర్తింపు కార్డులు యూనిఫాంలో ఇవ్వాలి పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద భీమ సౌకర్యం కల్పించాలనివ వారన్నారు హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తక్షణమే కార్మికుల సమస్యలు పరిష్కరించాలి వారిని వీధుల్లోకి తీసుకోవాలి లేని యెడల పిడిఎస్యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు సిద్ధమవుతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు అజయ్ శ్రీకాంత్ అభి ఆకాష్ కార్మికులు పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రీదేవి-బ్రహ్మచారిని అలంకారంలో ఏడుపాయల వనదుర్గాదేవి









## కుంకుమార్చన- విశేష పూజలు

**అక్షరవిజేత, పాపన్నపేట :** శ్రీ ఏడుపాయల పుణ్యక్షేత్రం లో దేవీశరన్నవ రాత్రుల మహోత్సవాలు వైభవోపేతంగా, దుర్గానామస్మరణలతో మారుమ్రోగుతూ భక్తితన్మయంతో పులకించిపోతుంది. దేవీశరన్నవ రాత్రుల ఉత్సవాల్లో భాగంగా రెండవరోజైన మంగళవారం ఉత్సవ మండపంలో గాయత్రీదేవి-బ్రహ్మచారిని అమ్మవారు అలంకారంలో పట్టువస్త్రంలో వనదుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం ఉదయం రాజగోపురంలోని దుర్గాదేవి అమ్మవారికి, గోకుల్ షెడ్ లోని ఉత్సవ మండపంలో శ్రీ గాయత్రీదేవి అలంకారంలో ఉన్న దుర్గాదేవి అమ్మవారికి వేద బ్రాహ్మణ పండితులు,అర్చకుల ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల విశేష పూజలు నిర్వహించారు. ఆలయం తరపున ప్రధాన అర్చకులు శంకర్ శర్మ పట్టువస్త్రాలను సమర్పించగా, అర్చకులు శంకర్ శర్మ, రాజేశ్వర్ శర్మ, మురళీధర్ శర్మ లు దేవీ వవరాత్రుల ప్రత్యేక పూజలు, అమ్మవారికి కుంకుమార్చన విశేషాలంకరణ పూజలు నిర్వహించారు. రాజగోపురంలో అమ్మవారికి అర్చకులు పార్థీవ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు ను స్వీకరించారు. ఏడుపాయల్లో దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలతో ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది.అమ్మ వారి ప్రత్యేక పూజల్లో ఏడుపాయల మాజీ చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, కాంగ్రెస్ నాయకులు శేరి శ్రీకాంత్ రెడ్డి, జర్నలిస్ట్ లు పి సుమన్, అంతు శ్రీనివాస్,మాజీ డైరెక్టర్ పాశం అంజిరెడ్డి,సొసైటీ మాజీ డైరెక్టర్ వెంకోబా, ఎర్రం రవిసేట్, స్థానిక ఆర్యవైశ్యులు దంపతులతో కలసి పాల్గొన్నారు. మహిళలు పెద్దఎత్తున కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్,మధుసూదన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ శర్మ, తదితర సిబ్బంది చర్యలు తీసుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి





## కేంద్ర నిధులతో అమలవుతున్న పథకాల వివరాలు పక్కాగా అందించాలి

## దిశా' సమావేశంలో ఎం.పీ ధర్మపురి అర్వింద్

## పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే, కలెక్టర్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయించేందుకు అధికారులు చొరవ చూపాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీ అర్వింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిపై సమావేశంలో చర్చించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో జిల్లాలో అమలవుతున్న వివిధ పథకాల వివరాలను పూర్తి స్థాయి గణాంకాలతో పక్కాగా అందించాలని అధికారులకు సూచించారు. ఆయా పథకాల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత నిష్పత్తిలో నిధులు కేటాయిస్తున్నాయి, ఎన్ని పనులు గ్రౌండింగ్ జరిగాయి, వాటిలో ఎన్ని పూర్తయ్యాయి వంటి వివరాలను పేర్కొనాలని, ఎం.పీ లాడ్స్ నిధులతో చేపడుతున్న పనులకు సంబంధించిన పూర్తి వివరాలతో శాశ్వత ప్రాతిపదికన తప్పనిసరిగా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రం నుండి వచ్చే నిధులు ఇతర వాటికి దారి మళ్ళకుండా నిర్దేశించిన పనులకే వాటిని వెచ్చించాలని స్పష్టం చేశారు. ఆయా ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ఎనలేని తాత్సారం జరుగుతోందని, అమృత్ పథకం కింద భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పనులు ఏళ్ళ తరబడి కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. ఈ పథకం పనులపై దసరా సెలవుల అనంతరం తాను ప్రత్యేకంగా సమీక్ష జరుపుతానని, పూర్తి వివరాలతో సమావేశానికి రావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాక్లూర్ మండలం అడవిమామిడిపల్లి, మాధవనగర్ ఆర్.ఓ.బీ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని సూచించారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారుల సంస్థ తదితర శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న బ్రిడ్జిలు, కల్వర్టులు, అప్రోచ్ రోడ్ల నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయించాలన్నారు. కాగా, నిజామాబాద్ %-% ఆర్మూర్ మార్గంలో అటవీ భూమికి సంబంధించి చాలాకాలం నుండి పెండింగ్ లో ఉన్న వివాదాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కరించడం జరిగిందని, త్వరలోనే ఈ మార్గంలోని రెండు ప్రదేశాలలో రోడ్డు విస్తరణకు మార్గం సుగమం అయ్యిందని ఈ సందర్భంగా ఎం.పీ అర్వింద్ వెల్లడించారు. పీ.ఎం విశ్వకర్మ పథకం కింద అర్హులైన వారందరూ లబ్ది పొందేలా చర్యలు తీసుకోవాలని, ఈ పథకం అమలులో మూడవ స్థానంలో ఉన్న నిజామాబాద్ జిల్లాను మొదటి వరుసలో నిలుపాలని సూచించారు. పీఎంశ్రీ పథకం గురించి ఎం.పీ వివరాలు కోరగా, ఈ పథకం జిల్లాలో 8 పాఠశాలలకు కేంద్రం ద్వారా నిధులు మంజూరయ్యాయని, వాటిని అదనపు తరగతి గదుల నిర్మాణాలు, లైబ్రరీలు, ప్రయోగశాలలు, క్రీడా పరికరాలు, మైదానాల అభివృద్ధి కోసం వెచ్చించామని డీఈఓ అశోక్ తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలకు వెంటవెంటనే బిల్లుల చెల్లింపులు జరగాలని, అంగన్వాడి కేంద్రాలలో నాణ్యమైన కోడిగుడ్లు, పౌష్టికాహారం అందేలా పర్యవేక్షణ చేయాలని ఎం.పీ సంబంధిత అధికారులకు సూచించారు. నాసిరకం కోడిగుడ్లు అందించిన కాంట్రాక్ట్ ఏజెన్సీలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అన్నారు. కాగా, ఇటీవల ఏకధాటిగా కురిసిన భారీ వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని ఎం.పీ జిల్లా యంత్రాంగాన్ని కోరారు. ఈ విషయమై కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పందిస్తూ, గోదావరి, మంజీరా బ్యాక్ వాటర్ కారణంగా జిల్లాలోని పరీవాహక గ్రామాలకు ఆనుకుని ఉన్న పంటలు నీట మునగడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే పంట నష్టం జరిగిన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, ప్రభుత్వానికి సమగ్ర వివరాలతో నివేదిక పంపామని అన్నారు. అంతేకాకుండా వరదల వల్ల ఇసుక మేటలు వేసిన పంట పొలాల్లో ఉపాధి హామీ కూలీల ద్వారా ఇసుక మేటలు తొలగించేలా చర్యలు తీసుకున్నామని, వివిధ గ్రామాలలో పనులు జరుగుతున్నాయని వివరించారు. పంట

# ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు










## దరిపల్లి అనంతరాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ.

**అక్షర విజేత ఎదులపురం మున్సిపాలిటీ:** స్థానిక ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం కొత్తూరు గ్రామం శివారులో గల 'దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ" (బీటెక్ ఎ పాలిటెక్నిక్ ఎ ఎంబీఏ ఎ ఎంటెక్) నందు కళాశాల ఆవరణలో ప్రారంభమైన ఫ్రెషర్స్ డే వేడుకలకి ముఖ్య అతిథిగా వచ్చిన కళాశాల దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ ఫ్రెషర్స్ డే అనేది సీనియర్ విద్యార్థులు కళాశాల లో నూతనంగా జాయిన్ ఐన జూనియర్ విద్యార్థులకి ఇచ్చే స్వాగత కార్యక్రమ మని ప్రతి ఒక్కరూ మంచిని అలవర్చుకొని దరిపల్లి క్యాంపస్ నందు రిసోర్సెస్ అనగా ఫాకల్టీ, లైబ్రరీ, గేమ్స్, స్పోర్ట్స్, ఎన్ సీ సీ మరియు స్టార్ట్ ఆఫ్ ది ఫెసిలిటీస్ నీ అందిపుచ్చుకోవాలని తద్వారా ఉన్నత ప్రగతిని సాధించాలని ఆకాంక్షించారు. ప్రతిభ ఉండి 75 శాతం కన్నా ఎక్కువ మార్కులు డిగ్రీ కోర్సులో సాధించిన విద్యార్థినీ విద్యార్థులు తమ కళాశాలలో ఐసెట్ ద్వారా జాయిన్ అయితే విద్యార్థిని విద్యార్థులకు కళాశాల నందు యూనివర్సిటీ కి చెల్లించే ఫీజులు మరియు ఎగ్జామినేషన్స్ మరియు ఇతర ఫీజులు అన్నియు కూడా మెరిట్ స్కాలర్ షిప్ క్రింద కళాశాల నుంచి అందచేయగలమని దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ఈ సందర్భంగా అందరికీ తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల కి విచ్చేసిన కళాశాల ట్రెజరర్ దరిపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ సీనియర్స్ ఇచ్చే స్వాగతసత్కరలికి జూనియర్ విద్యార్థిని విద్యార్థులు తీసుకుంటూనే వారి నుంచి మంచిని నేర్చుకొని తద్వారా మంచి అవకాశాలు అంది పుచ్చుకునేందుకు కళాశాల పూర్వ విద్యార్థుల అలుమ్ని కనెక్ట్ ప్రోగ్రామ్ ద్వారా టాప్ ఏం ఎన్ సీ కంపెనీ లలో ఉద్యోగాలు సాధించవచ్చు అన్నారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ దరిపల్లి స్వాతి మాట్లాడుతూ ఫ్రెషర్ డే సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరిని పలకరించటం వలన మీ క్యారెక్టర్ మెరుగు పరచుకోవచ్చని అందరికీ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కి విచ్చేసిన దిశ టీం చైర్మన్ రేవతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తోటి వారితో మంచిగా మెలగాలని, తల్లిదండ్రులను, తోటి విద్యార్థిని విద్యార్థులను, గురువులను, పెద్ద వారిని అందరూ గౌరవించాలని కోరారు. ఈ సందర్భంగా డి డి యూ జే కె వై ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్యాంపస్ నందు చదువుతో పాటు ఆట పాట ల లో కూడా రాణించాలని కోరారు. ఫ్రెషర్ డే కార్యక్రమంలో ఫ్రెషర్ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు, వినోదం, స్కిట్, సోలో, గ్రూప్ డాన్స్ మరియు ఆటలు సీనియర్ విద్యార్థిని విద్యార్థులు చేసి జూనియర్ విద్యార్థులకు మార్గ నిర్దేశకులు అయ్యారు. ఈ కల్చరల్ కార్యక్రమంలో దసరా సందర్భంగా నృత్యం పౌర్ణమి సోలో మరియు అమ్మవారి గ్రూప్ డాన్స్ ద్వారా అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కరెస్పాండెంట్ దరిపల్లి స్వాతి, కళాశాల ట్రెజరర్ దరిపల్లి ప్రవీణ్, వైస్ ప్రిన్సిపాల్ చైతన్య, అలాగే కళాశాల అభివృద్ధికి తోడ్పడుతున్న విభాగాధిపతులు ఏవో చిరంజీవి, ప్రియాంక, మానసరాజ్, నవీన్, శ్రీనివాస్, రవి కుమార్, వెంకట్రావు లను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, మరియు ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే "మధిర ప్రెస్ క్లబ్" లక్ష్యం..

**నూతనంగా జర్నలిజం లోకి వచ్చిన జర్నలిస్టులు విలువలతో పని చేయాలి..**

**త్వరలో మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ నూతన కార్యాలయం ప్రారంభం..!**

**జర్నలిస్టుల పేరుతో ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడితే సహించేది లేదు..**

**వర్కింగ్ జర్నలిస్టులకు అండగా మధిర మెయిన్ ప్రెస్ క్లబ్...**

**ప్రెస్ క్లబ్ సమావేశంలో అధ్యక్ష కార్యదర్శులు జివి,అరుణ్..**



**అక్షరవిజేత, మధిర :** మధిర కేంద్రంగా గత కొన్ని సంవత్సరాలుగా ఎలాంటి ప్రెస్ క్లబ్ కార్యాలయం లేకపోవడం, ప్రెస్ క్లబ్ ఏర్పాటు నిబంధనల ప్రకారం జరగకపోవడం లాంటి వాటికి చెక్ పెడుతూ మధిరలో 2025 లో మొట్టమొదటిసారి వర్కింగ్ జర్నలిస్టులు అందరం కలిసి మధిరలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ ప్రెస్ క్లబ్ అతి కొద్ది రోజుల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని మెయిన్ మధిర ప్రెస్ క్లబ్ గా ఏర్పాటు జరుగుతుందని మెయిన్ మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జివి అరుణ్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక సితార రెస్టారెంట్ హోటల్లో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జివి అరుణ్ మాట్లాడుతూ మధిర కేంద్రంగా నూతన వరవడితో విలువలతో కూడిన జర్నలిజాన్ని అందించాలని లక్ష్యంతో వర్కింగ్ జర్నలిస్టులు మధిర ప్రెస్ క్లబ్ గా రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని కార్యాలయం ప్రారంభం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. గత కొన్నేళ్లుగా మధిరలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు 50% ఫీజు రాయితీ కల్పిస్తున్నప్పటికీ జర్నలిస్టుల పిల్లలకి ఉచితంగా విద్య అందించాలని ప్రైవేట్ విద్యా సంస్థలకు విజ్ఞప్తి చేయడం జరిగింది. అదేవిధంగా ప్రైవేట్ వైద్యశాలల్లో ఇప్పటికే ఓపి ఫ్రీగా కొందరు అందిస్తున్నప్పటికీ ఓపీ అందించి వైద్యం ఖర్చులు కూడా జర్నలిస్టు కుటుంబాలకు రాయితీ కల్పించాలని ఇప్పటికే కొందరు డాక్టర్లతో మాట్లాడటం జరిగిందని పేర్కొన్నారు. ప్రధానంగా మధిర కేంద్రంగా కొంతమంది జర్నలిస్టుల ముసుగులో అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారని వారి వల్ల వ్యాపారులకు గాని ఉద్యోగులకు గాని, ప్రజలకు గాని ఇబ్బందికరంగా ఉంటే మెయిన్ మధిర ప్రెస్ క్లబ్ దృష్టికి తీసుకొస్తే అట్టి వారిపై వాస్తవ కథనాలు ప్రశ్నించడం జరుగుతుందని పేర్కొన్నారు. గడిచిన కొంతకాలంగా అధికారులను వ్యాపారులను భయపెట్టి కొంతమంది జర్నలిస్టుల ముసుగులో స్వప్రయోజనాలకు వాడుకోవటం జరిగిందని ఇకనుంచి అలాంటివి జరగకుండా ఉండేందుకు మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ ముందుకు పోతుందని ఎవరైనా జర్నలిస్టుల ముసుగులో అక్రమాలకు పాల్పడే వారికి భయపడాల్సిన అవసరం లేదని నిజాన్ని నిర్భయంగా మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ వర్కింగ్ జర్నలిస్టుల దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. మధిర కేంద్రంగా విలువలతో కూడిన జర్నలిజాన్ని నెలకొల్పేందుకు నూతనంగా వచ్చిన జర్నలిస్టులు పాటుపడాలని సూచించారు. వర్కింగ్ జర్నలిస్టులపై ఎవరైనా అకారణంగా సందర్భం లేకుండా దుర్భసలాడిన దాడి చేసిన అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునేలా ప్రెస్ క్లబ్ ముందుంటుందని జర్నలిస్టులకు అభయమిచ్చారు. నూతన ప్రెస్ క్లబ్ కార్యాలయం ఏర్పాటు తేదీలను త్వరలో ప్రకటించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మెయిన్ ప్రెస్ క్లబ్ కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు ఉప కోశాధికారి శ్రీధర్ ప్రచార కార్యదర్శి అర్జున్, ఉపాధ్యక్షులు వంగూరు గోపి, లిక్కి రవీందర్, సహాయ కార్యదర్శులు చల్లా నరసింహారెడ్డి, బాణాల రామకృష్ణ సుధీర్ ,వాసు మహంకాళి వెంకట శ్రీనివాసరావు చారుగొండ్ల నరసింహమూర్తి బాణాల శంకరాచారి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటిస్తే భవనాలు నిలుస్తాయి...



**బిజెపి నాయకులు డిమాండ్**





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ నియోజకవర్గంలో మార్టిగేజ్ నిబంధనలకు లోబడి నిర్మాణాలు చేపట్టాలని బిజెపి నాయకుడు బిఎన్ శ్రీనివాస్ తెలిపారు. స్థానిక నాలుగో వార్డులో అక్రమంగా నిర్మించినట్లు అధికారులు గుర్తించి కూల్చివేయగా, డిఫెన్స్ ఎస్టేట్ ఆఫీసర్ తో మాట్లాడి వివరణ ఇచ్చారు. అక్రమ నిర్మాణాలపై బోర్డు సీఈఓ అధికారుల దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఇది నిర్మాణం పై అధికారులు సదర్ యజమానికి నోటీసు జారీ చేయగా, వారు కోర్టును ఆశ్రయించినా,స్టే రాలేదన్నారు. దీనితో రంగంలోకి దిగిన డిఫెన్స్ ఎస్టేట్ అధికారులు జోక్యం చేసుకొని ఆ ఇంటిని కూల్చివేసినట్లు తెలిపారు. కూల్చి వేతల పై ఎంపీ ఈటెల రాజేందర్ ఆరా తీశారని, డిఫెన్స్ ఇస్ స్టేట్ అధికారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నామని స్పష్టం చేశారు. ఇక గుళ్ళకు మూడు రోజుల క్రితం నోటీస్ ఇచ్చినట్లు తెలిసిన బీజేపీ నేతలు సదరు అధికారులతో చర్చించారు. దేవాలయాలు, ప్రార్థన మందిరాలు ప్రయివేట్ వ్యక్తులు అదీనంలో ఉంటే చర్యలు తప్పవని ఆ అధికారి హెచ్చరించారని వివరించారు. పత్రికల్లో వచ్చిన కథనలా పై బిజెపి రాష్ట్ర నాయకుడు బానుక మల్లికార్జున్ స్పందించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని మల్లికార్జున్ తెలిపారు. కంటోన్మెంట్లో అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు పత్రికలో వచ్చిన కథనాలపై ఆయన స్పందించారు. ఆ భవనాల నిర్మాణం పై బోర్డు అధికారులతో సమీక్ష చేస్తామని స్పష్టం చేశారు. పత్రికలో వచ్చిన కథనాలకు తగిన ఆధారాలు చూపాలని ఆయన డిమాండ్ చేశారు. అవినీతికి అధికారులు, బోర్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు అని పేర్లతో రాయడంను తప్పుపట్టారు. కేవలం 6 నెలల్లో భవన నిర్మాణం సాధ్యమా? అని నర్మదా మల్లికార్జున్ ప్రశ్నించారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా








**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట కలెక్టరేట్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ఇన్ వార్డు సీనియర్ అసిస్టెంట్ నిర్మల కు అలాగే లేబర్ కమిషనర్ అరుణకు కార్మికుల సమస్యల తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు అనంతల మల్లయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను కార్మికుల ప్రయోజనాల కోసం వినియోగించకుండా సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీకి 346 కోట్లు బదలాయించడం చాలా అన్యాయమని అన్నారు. 1996 చట్టం ప్రకారం బోర్డులో ఏదైనా నిర్ణయం చేయాలంటే అడ్వైజరి కమిటీ హామొదంతో చేయాల్సిన అవసరం ఉంటుంది అలాంటిది ఏమీ లేకుండా ప్రభుత్వ స్వార్థంతో నిధులు పక్కదారి పట్టించడం అన్యాయమని అన్నారు. వసూలు సెస్సు నిధులు కార్మికుల పెన్షన్, మరణ సహాయం, ప్రమాద బీమా, విద్యా సహాయం, ప్రసూతి సాయం వంటి ప్రయోజనాలకు వినియోగించాలి గాని ప్రైవేట్ కంపెనీలకు అప్పగించడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. 15 లక్షల మంది కార్మికులు వెల్ఫేర్ బోర్డులో రెన్యూవల్ కోల్పోయారని తక్షణమే వారికి యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వమే రెన్యువల్ చేయించాలని, పెండింగ్ క్లైమూలకు నిధులు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమయ్య గౌడ్ జిల్లా కోశాధికారి కొత్తపల్లి శివకృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెపాక నగేష్ లకావత్ బాలాజీ నాయక్ జిల్లా జిల్లా సహాయ కార్యదర్శి కందుల నాగలక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు కొమర రాజు నార్ల రంగయ్య కొండబోయిన లింగయ్య పాక మహేష్ జలంధర్ మాగి లింగయ్య వెంకటస్వామి యాదగిరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్

**డిఎస్పి ప్రసన్నకుమార్**

**ఇన్స్పెక్టర్ వెంకటయ్య**





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** సూర్యాపేట పట్టణంలోప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు, రోగులకు మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలందిస్తున్న వైద్యాధికారులకు రక్షణ కల్పిస్తున్నాము జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల భద్రత తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి భద్రతను తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులు పోలీస్ శాఖతో సమన్వయంగా పనిచేయాలని ఎలాంటి మెడికో లీగల్ కేసులు నమోదు అయితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రి నందు అన్ని రకాల సదుపాయాలతో ప్రజలకు ఉచితమైన మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని ఇలాంటి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏదైనా సమస్య వస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని కానీ వైద్యాధికారులపై ఆసుపత్రి నిర్మాణాలపై, వైద్య పరికరాలపై ఎలాంటి దాడులకు పూనుకోవద్దని పరికరాలను ధ్వంసం చేయవద్దు అని అన్నారు, ఇలాంటి చర్యలు చట్టపరంగా నేరం అని హెచ్చరించారు. వైద్య సహాయం కోసం వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి వైద్యాధికారులను ఎస్పీ ఆదేశించారు. ఆసుపత్రి నందు పనిచేసే ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు వచ్చినా సంబంధిత అధికారుల వద్ద పరిష్కరించుకోవాలని ఇలాంటి విభేదాలకు, వివాదాలకు వెళ్ళవద్దని కోరారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో గల పోలీస్ అవుట్ పోస్టును పరిశీలించారు సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ఎలాంటి కేసులు నమోదైన వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు తెలియపరచాలని రికార్డ్ నందు ప్రతి విషయాన్ని నమోదు చేయాలని సూచించారు, అంబులెన్స్ లకు, ప్రజల వాహనాలకు ఇబ్బంది కలగకుండా పార్కింగ్ చేయించాలని సూచించారు. మెడిపో లీగల్ కేసు నమోదు అయితే వెంటనే పోలీసు వారికి సమాచారం వచ్చేలా వైద్యాధికారులతో సమన్వయంగా పనిచేయాలని దీనిని ఇంప్లిమెంట్ చేయడానికి ప్రణాళిక తయారు చేయాలని సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ కు సూచించారు. కార్యక్రమం ముందు ఎస్పి వెంట స్థానిక డిఎస్పి ప్రసన్నకుమార్ సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య స్పెషల్ బ్రాంచ్ వైద్యాధికారులు డాక్టర్ విజయ్ కుమార్, డా.వినయానంద్ డా.లక్ష్మణ్, డా.మనీషా మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు

# జిఎస్టి తగ్గింపు షురూ సామాన్య ప్రజల సంబరాలు



**బిజెపి నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు**



**అక్షర విజేత వరంగల్ ప్రతినిధి :** దసరా కానుకగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీ తగ్గింపు పై సామాన్య ప్రజలు ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు ర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించేందుకు, భారత ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీ స్లాబ్ లను తగ్గిస్తూ చారిత్రక నిర్ణయం తీసుకున్నారు, కొత్త జీఎస్టీ స్లాబ్లు సోమవారం రోజు నుండి అమలులోకి వచ్చిన సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎల్బీనగర్ ప్రాంతం డి మార్ట్ మరియు బజాజ్ ఎలక్ట్రానిక్స్ సందర్శించి వినియోగదారుల యొక్క అభిప్రాయాన్ని తెలుసుకొని వారి యొక్క సంతోషాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ రావు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపులు ప్రత్యేకంగా సామాన్య ప్రజలు ఉపయోగించేటువంటి ఆహార పదార్థాలు, రోజువారి వస్తువులు, ఎలక్ట్రానిక్స్, ఔషధాలు, బ్యూటీ ఫిజికల్ సర్వీసెస్లో, ఇంటి నిర్మాణ ఖర్చులు, ఆటోమొబైల్స్ వీటితోపాటు సామాన్య ప్రజలు రోజు ఉపయోగించేటువంటి వస్తువుల పైననే కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు చేయడం చాలా సంతోషకరమని తెలియజేశారు. వీరితోపాటు జిఎస్టి అభియాన్ జిల్లా కన్వీనర్ రత్నం సతీష్ షా, కో కన్వీనర్ కుచన క్రాంతి కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరి మురళీకృష్ణ, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పులెపాక మార్టిన్ లూథర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నే రవీందర్,మండల అధ్యక్షులు అపురూప రజనీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కొమాకుల నాగరాజు, డివిజన అధ్యక్షులు మామిడాల సతీష్, మహిళా మోర్చా నాయకురాలు బండి సుజాత కుమార్ తదితర బిజెపి నాయకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క సన్నా చిన్న కారు రైతుకు యూరియా అందాలి



**అక్షర విజేత మెంటాడ :** యూరియా అందక అవస్థలు పడుతున్న ప్రతి ఒక రైతుకు యూరియా అందాలనే దృక్పథంతో మాజీ సర్పంచ్ స్థానిక అధికార పార్టీ నాయకుడు రాయిపల్లి రవి శంకర్ జోక్యం చేసుకొని యూరియా సమృద్ధిగా తెప్పించడం జరిగిందని అన్నారు రైతులు ఆందోళన చందనవసరం లేదని ప్రతి రైతుకు యూరియా అందే విధంగా ఏర్పాటు చేశారు. అంతటితో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా పరిపాలన చేస్తున్న కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతిని రైతు సంక్షేమమే ప్రభుత్వ కర్తవ్యం అని అన్నారు.

# బతుకమ్మకు అడ్డంకులు వస్తే పోరాటం తప్పదు



**నర్మద మల్లికార్జున్ హెచ్చరిక**

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** బతుకమ్మ వేడుకలకు అనుమ తించగా, దండియాకు మాత్రం అనుమతి లేదని అధికారులు తెలిపినట్లు నామినేటెడ్ సభ్యురాలు నర్మద మల్లికార్జున్ వివరించారు. తెలంగాణ అంటేనే బతుకమ్మ, బోనాలు వేడుకలని ఆమె గుర్తు చేశారు. బతుకమ్మ వేడుకలకు అనుమతి ఇవ్వకపోతే తామే స్వయంగా పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు. ఎవరైనా బతుకమ్మ వేడుకలకు అనుమతులు లేవని అడ్డుకుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

# కంటోన్మెంట్ బోర్డు జాయింట్ సీఈఓ పల్లవి విజయవంశీకి ఘనంగా వీడ్కోలు







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ బోర్డుకు జాయింట్ సీఈఓ గా విధులు నిర్వహించి బదిలీ అయిన పల్లవి విజయవంశీ కి బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్ ఘనంగా వీడ్కోలు పలికారు. కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో చివరిగా విధులు నిర్వహించిన ఆమెను శాలువాతో సత్కరించి పూల బొక్కలను బహుకరించి వీడ్కోలు పలికారు. ఇక సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కొత్త జాయింట్ సీఈఓ గా జె. ఆషిక్ హుస్సేన్ కు పూల గుచ్చాలు ఇచ్చి స్వాగతతం పలికారు..

# జమాతే ఇస్లామీ హింద్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సాదిక్ అహ్మద్ నియామకం






**అక్షర విజేత ఖమ్మం:-** జమాతే ఇస్లామీ హింద్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఖమ్మం పట్టణానికి చెందిన సాదిక్ అహ్మద్ నియమితులయ్యారు. ఈ నియామకంతో సంస్థ సభ్యులు, కార్యకర్తలు, వివిధ మతపరమైన పండితులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన సాదిక్ అహ్మద్, పలు కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసి, సంస్థ అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషించారు. ఆయన క్రమశిక్షణ, సేవా భావం, సమాజ సమస్యల పట్ల చిత్తశుద్ధి ఉన్న నాయకుడిగా సహచరుల ప్రశంసలు అందుకున్నారు.తన నియామకంపై స్పందించిన సాదిక్ అహ్మద్ మాట్లాడుతూ, "సంస్థ ఇచ్చిన ఈ బాధ్యతను నిజాయితీతో నిర్వర్తించి, సమాజానికి మరింత సేవ చేయడానికి కృషి చేస్తాను. జమాతే ఇస్లామీ హింద్ లక్ష్యాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు చేరవేసి, శాంతి, సహనం, సేవా భావాలను ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉంటాను" అని తెలిపారు. ఇదే సమయంలో పలు మతపరమైన పండితులు ఆయన నియామకాన్ని స్వాగతిస్తూ, రాష్ట్రంలో సామాజిక, విద్యా, మానవతా రంగాల్లో జమాతే ఇస్లామీ హింద్ కార్యకలాపాలు మరింత బలపడతాయని అభిప్రాయపడ్డారు.

# దండుమైలారం బిజెపి పార్టీ "సేవ పక్వాడ"

**స్వచ్ఛభారత్, ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ.**




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా జాతీయ పార్టీ పిలుపుమేరకు "సేవ పక్వాడ" కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. ఆ కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని దండుమైలారం గ్రామంలో మండల అధ్యక్షులు గోదాల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రాథమిక వైద్యశాలలో నిర్వహించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ప్రధానమంత్రి సామాన్య పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు నిత్యవసర వస్తువులతో ఆర్థిక భారం ఎక్కువైతుందని పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీ ని రెండు స్లాబ్ లకు కుదించి నిత్యవసర వస్తువుల పైన 18 శాతం ఉన్న జీఎస్టీని 5 శాతం నుండి 0 శాతంకు తీసుకురావడం వలన పేదలకు ఎంతో లాభం చేకూరుతుంది. అని భావించిన మన ప్రధాన మంత్రి సెప్టెంబర్ 22 నుండి జీఎస్టీ 2.0 ను అమలు చేయడం జరిగింది. జిఎస్టి 2.0 అమలు చేయడంతో గ్రామాలలో పేద ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నందున మోడీ చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ తరఫున, గ్రామ ప్రజల తరఫున పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామచంద్రయ్య హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నిత్య శ్రామికుడని నిరంతరం దేశ సేవ చేసే వ్యక్తిని దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని నరేంద్ర మోడీ తల్లి చనిపోయిన రోజు కూడా వారి తల్లి అంతక్రియల కార్యక్రమం అయిపోగానే తిరిగి దేశ సేవలో పాల్గొన్నారు. ఇలాంటి దేశభక్తులు మనకు మార్గదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నిట్టు శ్రీశైలం, రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి, దొండ రమణారెడ్డి, దండే శ్రీశైలం, కార్యక్రమ నిర్వహకులు రమేష్ చారి, సహించార్జ్ అశోక్, అర్జున్, ఇబ్రహీంపట్నం బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిలు శ్రీనివాస్ రెడ్డి, బాలశివుడు, దండుమైలారం సీనియర్ నాయకులు స్వామి గౌడ్, అయ్యప్ప రెడ్డి, సాయి, సత్తయ్య, రవి, మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి విచ్చేసినటువంటి జిల్లా నాయకులు, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

## ఎమ్మెల్యే జిఎంఆర్

## 57 లక్షల రూపాయల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ







**అక్షర విజేత పటాన్చెరు :** పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో.. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీలు, డివిజన్లకు సంబంధించిన 125 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన 57 లక్షల 74 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్య సహాయం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులకు పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మన స్పందన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణా కార్యక్రమం





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కర్ర సాము పై ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు మన స్పందన చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. దసరా నవరాత్రి వేడుకల్లో భాగంగా బోయినపల్లి డైరీ ఫార్మ్ రోడ్డులో ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పిల్లలు పెద్దలు ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరు ఈ కర్ర సాములు పాల్గొని శిక్షణ పొందాలని సూచించారు. ఈనెల 23వ తేదీ నుండి 27వ తేదీ వరకు శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పేరుగాంచిన మార్షల్ ఆర్ట్ మాస్టర్ వాసు శ్రీరామ స్వామి తర్ఫీదు నిస్తున్నట్లు వివరించారు.

# బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా చెల్పూరి విష్ణమాచారి నియామకం



**అక్షర విజేత: చిగురుమామిడి :** బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన చెల్పూరి విష్ణమాచారి నీ నియమించినట్లు జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా విష్ణమాచారి మాట్లాడుతూ జిల్లా సంక్షేమ సంఘం ఆదేశానుసారం సంఘ నిబంధనలకు లోబడి త్రికరణ శుద్ధితో పనిచేస్తాననీ తెలిపారు.తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు,యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, రాష్ట్ర,జిల్లా, మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు

# కాలేజ్ ఫీజు ఆలస్యంగా చెల్లించినందుకు అదనపు రుసుము వసూలు

## మేనేజ్‌మెంట్ విద్యార్థులకు తిరిగి చెల్లించాలని డిమండ్

## ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎన్ఎస్యూఐ అధ్యక్షుడు నంద కిశోర్.






**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** శ్రీదత్తాగ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ లో కొంతమంది విద్యార్థుల వద్ద నుండి కాలేజ్ ఫీజు ఆలస్యంగా చెల్లించినందుకు అదనపు రుసుము వసూలు చేసిన విషయం ఎన్ ఎస్ యు ఐ దృష్టికి వచ్చింది. ఈ అదనపు రుసుమును వెంటనే విద్యార్థులకు తిరిగి చెల్లించాలని మేనేజ్‌మెంట్‌ను డిమండ్ చేయడం జరిగింది. అలాగే ప్రస్తుతం ఫీజులు చెల్లిస్తున్న విద్యార్థుల వద్ద నుండి ఎలాంటి అదనపు రుసుము వసూలు చేయరాదని స్పష్టం చేశాము. విద్యార్థుల తల్లిదండ్రుల సమ్మతి తీసుకున్న తరువాత, ఫీజు చెల్లించగలిగే చివరి తేదీని మేనేజ్‌మెంట్‌కు తెలియజేస్తాము. విద్యార్థులు, తల్లిదండ్రుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని తగిన చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్యుఐ నియోజకవర్గ అధ్యక్షులు నందకిషోర్ విజ్ఞప్తి చేశారు.2

# ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం







## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.

## ముదిగొండ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం.

**అక్షర విజేత ముదిగొండ :** ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. డిప్యూటీ సీఎం ముదిగొండ మండలంలో పర్యటించి యడవల్లి గ్రామంలో 20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులకు, యడవల్లి లక్ష్మీపురం గ్రామంలో 20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, యడవల్లి ఎస్సీ కాలనీలో 68 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, మాదాపురం ఎస్సీ కాలనీలో 31 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, 12 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు, ముదిగొండ గ్రామం ఎస్సీ కాలనీలో 59.50 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ సీఎం వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ**

మధిర నియోజకవర్గం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసుకునే దిశగా కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. శాశ్వత అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామానికి మౌళిక వసతులను పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, నియోజకవర్గ ప్రజల కోరికలు అవసరాలు దృష్టిలో పెట్టుకుని వివిధ ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల కల్పన ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడుతాయని, అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, పేదలకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా క్రింద 9 రోజులలో 9 వేల కోట్ల జమ, సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుల జారీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, తమ ప్రభుత్వం అర్హులైన నిరు పేదలందరికి రేషన్ కార్డు అందిస్తున్నదని, ఇప్పటి వరకు 11 లక్షల పైగా పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు, పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని, రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని అన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం ప్రజా ప్రభుత్వం ఆలోచిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. గురుకులాల్లో చదివే పిల్లలకు మెరుగైన ఆహారం అందించేందుకు 40 శాతం డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జిలను 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వసతులు కల్పించేందుకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విలీన గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి







## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.

## ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా పట్టిష్ట చర్యలు.

## ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 6వ డివిజన్ లో సీసీ రోడ్డు, డ్రైయిన్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల.

**అక్షర విజేత ఖమ్మం టౌన్:-** ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలో విలీనమైన గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రి, మంగళవారం ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధి 6వ డివిజన్ లో పర్యటించి మునిసిపల్ నిధులు కోటి 46 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

**ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ**

నగర కార్పొరేషన్ లో విలీనమైన గ్రామాలలో ఇండ్ల నిర్మాణం త్వరితగతిన జరుగుతుందని, దీనికి అనుగుణంగా కొత్త రోడ్లు, డ్రైయిన్లు నిర్మిస్తున్నామని తెలిపారు. 6వ డివిజన్ పరిధిలో పూర్తి స్థాయిలో రోడ్డు డ్రైన్ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని అన్నారు. నగరంలో ఖాళీ స్థలాల యజమానులు బాధ్యత తీసుకొని వారి స్థలం నుంచి దుర్వాసన, దోమలు రాకుండా శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ లేకుండా భూమి లెవెలింగ్ చేయాలని, లేని పక్షంలో కార్పొరేషన్ తరపున చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.ప్రతి ఇంటిలో ఇంకుడుగుంతల నిర్మాణం చేసుకోవాలని తద్వారా భూగర్భ జలాలు పెరిగి, వేసవి కాలంలో మనకు ఉపయోగపడతాయని అన్నారు. మన ఇంటి దగ్గర ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. నగరంలో జరిగే నూతన నిర్మాణాలను ప్రారంభ దశలోనే సక్రమంగా ఉన్నాయో లేవో టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీలించాలని, రోడ్లను ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ జరిగే నిర్మాణాలకు ప్రారంభ దశలోనే అడ్డుకట్ట వేయాలని మంత్రి ఆదేశించారు.

**అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ**

నగరంలో ప్రజల ప్రయాణానికి సిసి రోడ్లు పెద్ద ఎత్తున నిర్మిస్తున్నామని, ప్రజలకు భవిష్యత్తులో నీటి సమస్య రాకుండా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో ఇంకుడుగుంతలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అపార్ట్మెంట్ల నిర్మాణసమయంలో తప్పనిసరిగా వాన నీటినీ ఒడిసి పట్టుకునే విధంగా సంపు, ట్యాంక్ లు నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, 6వ డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, మునిసిపల్ కార్పొరేషన్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ చర్యలు







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్‌లోని అస్మత్‌పేట్ ముస్లిం బస్తీ, అబ్రాహర్ నగర్‌లో వర్షపు నీరు రోడ్లపై నిలిచే సమస్యతో ఇండ్లలోకి కూడా నీరు చేరుతున్నది. ఈ పరిస్థితిని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ దృష్టికి తీసుకురావడంతో, ఆయన తక్షణమే చర్యలకు ముందయ్యారు. కార్పొరేటర్ వాటర్ వర్క్స్ మేనేజర్ యాదగిరితో బస్తీని సందర్శించి, బస్తీ వాసులతో మాట్లాడారు. త్వరలోనే డ్రైనేజ్ సమస్యను పూర్తి పరిష్కారం చేయనున్నట్లు బస్తీ నివాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ భాయ్, సెక్రెటరీ హరినాథ్ బాబా, సాయి అనీఫ్ బాయ్, అజీమ్ భాయ్, శ్రీనివాస్ రెడ్డి, సూపర్వైజర్ రాజేష్, నజ్జు భాయ్, బస్తీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లపల్లి లో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు.!!



**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని గుండ్లపల్లి గ్రామంలో మొదటిసారిగా దుర్గామాత అమ్మవారిని నెలకొల్పారు.నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవపేతంగా, వేదమంత్రాలతో, వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, గ్రామ తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, మహేందర్ యాదవ్, ఆంజనేయులు గుప్తా, శ్రీశైలం యాదవ్, వినయ్ గౌడ్, సతీష్, తిరుపతి రెడ్డి, మైపాల్ రెడ్డి, మహేష్, వినోద్, కృష్ణ గౌడ్, గడ్డం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# శివంపేట మండలంలో వివిధ గ్రామాలలోపోషక మాస ఉత్సవాలు.!!



**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం పోషణ మాస ఉత్సవాలు జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్క మహిళ ఆరోగ్యంగా ఉండాలని అక్కడ వచ్చిన ప్రతి ఒక్క మహిళలకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేయించడం జరిగింది మరియు పోషణ లోపం ఉన్న పిల్లలని కూడా పరీక్షలు చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా స్థానికంగా దొరికే 40 రకాల ఆకుకూరలను సేకరించి అక్కడ ప్రదర్శించి వాటిలో ఉన్న పోషక విలువల గురించి తెలియపరిచి ప్రతిరోజు మనం తీసుకునే ఆహారంలో సేంద్రియ పంటలతో పండించే వంటకాలను మాత్రమే తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటామని తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివంపేట సూపర్వైజర్స్ సంతోష వసుమతి మరియు స్థానిక డాక్టర్ మరియుఅంగన్వాడీ టీచర్లు స్థానిక లు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ఘనంగా డా. సిరంగి సౌందరయ్య 24వ వర్ధంతి



**అక్షర విజేత/ పరకాల ప్రతినిధి :** హిందుత్వ విలువల కోసం తన జీవితాన్ని అర్పించిన జాతీయవాది, అమరుడైన డాక్టర్ సిరంగి సౌందరయ్య 24వ వర్ధంతిని పరకాల నియోజకవర్గంలో మంగళవారం పురస్కరించుకుని ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో పరకాల, దామెర, నడికూడ, ఆత్మకూరు, గీసుకొండ, సంగెం మండలాల్లో ఘనంగా నివాళు లు అర్పించారు.డాక్టర్ సౌందరయ్య జ్ఞాపకార్థంగా నియోజకవర్గంలోని ప్రతి మండలంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి, ఆయన త్యాగాన్ని స్మరించుకున్నారు. మండల అధ్యక్షులు మాట్లాడుతూ, “మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన సౌందరయ్య, జాతీయ భావజాతిని ఆమోదించి బీజేపీ పార్టీ పటిష్టత కోసం జీవితాంతం శ్రమించారు. ఆయన ఆశయాలు ఈరోజు కూడా బీజేపీ కార్యకర్తలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి” అని పేర్కొన్నారు.నక్సలైట్ గుండాల చేతిలో ప్రాణాలు కోల్పోయిన సౌందరయ్యను “జాతీవాద అమరుడిగా” కొనియాడుతూ, పార్టీ తరఫున ఆయన త్యాగాలను ఎన్నటికీ మరిచిపోలేమని నేతలు తెలిపారు. పార్టీ శ్రేణులు ఆయన ఆశయ సాధనకు కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షుడు కాసగాని రాజ్ కుమార్, దామర మండల అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్, నడికుడ మండల అధ్యక్షుడు ఎరుకల దివాకర్, జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి, తదితర మండల అధ్యక్షులతో పాటు బిజెపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్త వీడియో కాన్పరేన్స్ కార్యక్రమం





**అక్షర విజేత గజ్వేల్ :** ప్రతి మంగళవారం వ్యవసాయ శాఖ అధ్వర్యంలో నిర్వహించబడుతున్న రైతునేస్తం వీడియో కాన్పరేన్స్ కార్యక్రమంలో మంగళవారం రోజు గజ్వేల్ రైతువేధిక లో రైతు ల సమక్షంలో జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి గ్రరు పాల్గోనడం జరిగినది. రైతు సోదరులు ప్రతి మంగళవారం నిర్వహించబడుతున్న రైతు నేస్తం కార్యక్రమాన్ని హజరై అధునిక వ్యవసాయ, సాంకేతిక యాజమాన్య పద్దతులు, ఆధికారులు ,శాస్త్రవేత్తల సూచనలను, వరి,మొక్కజొన్న ప్రత్తిలో ఎరువుల వాడకాన్ని తగ్గించాలి యూరియ వాడకాన్ని తగ్గించాలి,యూరియ ఎక్కువ వాడకం ద్వార భూమి కలుశితమయి, భూమి నిస్సారమై పంటలకు అధికంగ పురుగులు రోగాలు అధికంగ ఆశించి పంట దిగుబడి తగ్గిపోతుంది కావున రైతులు యూరియ వాడకాన్ని తగ్గించాలని కోరారు.ఆయిల్ఫామ్ పంటను రైతులు ఎక్కువ మొత్తంలో పంట సాగు విస్తరణ పెంచాలని, ప్రభుత్వం నుండి ఆయిల్ఫామ్ పంట కు సబ్సిడీ ఉన్నందున సద్వినియోగ పరుచకోవాలని కోరనైనది. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఎడిఎ బాబు నాయక్ ఎఓ గజ్వేల్ నాగరాజు, ఎఈఓ లు సౌజన్య, మాధవి, రైతులుతదితరులు పాల్గోన్నారు.

# జిహెచ్ఎంసి కమిషనర్ నీ కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి









**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపల్ పరిధిలోని సమస్యల గురించి జి హెచ్ ఎం సి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఐఏఎస్ గారిని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శ్రీ నగర్ మరియు కృష్ణారెడ్డి నగర్ లో 550 మీటర్ల స్టార్మ్ వాటర్ డ్రైన్ నీ ఏర్పాటు చేయాలని కోరారు.వెంటనే సానుకూలంగా స్పందించిన జి హెచ్ ఎం సి కమిషనర్ 2 కోట్ల 85 లక్షల రూపాయ లు మంజూరు చేయడం జరిగింది.ఈ రోజు సాయి నగర్ ఆర్చ్ %శీ% టి ఎఫ్ ఐ ఆర్ వరకు కాంపౌండ్ వాల్ కృష్ణారెడ్డి నగర్ రోడ్డు నంబర్ 1 మరియు రోడ్ నంబర్ 2.ఎస్టిమేషన్ వేయాల్సిందిగా జోనర్ కమిషనర్ ని ఆదేశించగా నేడు అక్కడికి వెళ్ళడం జరిగింది.చర్లపల్లి డివిజన్ పరిధిలో ఎడతెరిపిలేని భారీ వర్షాల కారణంగా కాలనీలు ముంపుకు గురికాకుండా తక్షణ చర్యలు చేపట్టుట గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్ , సప్పిడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి దేవాలయం వద్ద బతుకమ్మ వేడుకల్లో బీజేపీ మహిళా మోర్చా సంబరాలు







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళా మోర్చా ఆధ్వర్యంలో చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి దేవాలయం వద్ద బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ నాయకురాలు కుష్బూ సుందర్ పాల్గొన్నారు. సంబంధిత కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు, మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్ప, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, కార్పొరేటర్లు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే 150 వార్డు తరపున కార్పొరేటర్ కొంతం దీపిక, మహిళ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, సంగీత కమిటీ సభ్యులు కావ్య, సుమన, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రేవల్లి మండలం చుట్టూ ఉన్న రోడ్లంకు మోక్షం ఎప్పుడో..?

## మండల కేంద్రానికి రావాలి అంటే నరకయాతన అనుభవిస్తున్న ప్రయాణికులు

## చిన్న వానకే చిత్తడి అదుపుతప్పితే ఆసుపత్రికే

## తలుపునురు, ఏదుల, నాగపూర్ ప్రధాన రహదారులే గుంతలమయం

**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్:** భారీ వర్షాల కారణంగా రేవల్లి మండలం కేంద్రంతోపాటు పలు ప్రధాన రహదారులు, గుంతలతో నిండిపోయాయి, దీనివల్ల వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ముఖ్యంగా, మండల కేంద్రం నుండి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి వెళ్లాలి అన్న ఇటు వనపర్తి జిల్లా కేంద్రానికి వెళ్ళాలన్న నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే సొంత గ్రామం తుడుకుర్తి వెళ్లాలన్న కూడా రోడ్లు మొత్తం గుంతలమయం అయ్యాయని వార్తలు వస్తున్నాయి. ప్రధాన సమస్యలు గుంతలమయమైన రహదారులు ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల రోడ్లు దెబ్బతిని, కంకర రాళ్లు తేలి, పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి.

**ప్రయాణికులకు ఇబ్బందులు:**

వాహనాలు గుంతల్లో పడుతూ, వాహనదారులు వాటిని తప్పించుకోవడానికి ప్రయత్నిస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. చీకటి పడిన తర్వాత గుంతలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కొన్ని చోట్ల గుంతల వద్ద వాహనాలు అదుపు తప్పి దిగబడుతున్నాయి.

**నిర్వహణ లోపం:**

పలు ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ, మరమ్మత్తు పనులు సక్రమంగా జరగకపోవడం వల్ల రోడ్లు దెబ్బతింటున్నాయి. ఉదాహరణకు ఈ పరిస్థితి ఉన్న ప్రాంతాలు రేవల్లి నుండి నాగపూర్ కి , అలాగే రేవల్లి నుండి తూడుకుర్తికి దీంతోపాటు రేవల్లి మండల కేంద్రంలోని ఏదుల మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారులు గుంతలతో నిండిపోయింది. మండల పరిధిలోని ఉన్న రహదారులు అక్కడక్కడ గుంతలమయం అయ్యాయని వార్తలు వస్తున్నాయి. అదేవిధంగా పెద్ద వానలు వస్తే రేవల్లి మండల కేంద్రం నుండి తలుపునూరు గ్రామానికి రాకపోకలు బంద్ అవుతాయి మండల చివర్లో గల పిల్ల కాలువ దగ్గర చిన్నపాటి సమస్య వర్షానికి దెబ్బ తినడం వల్ల ఈ సమస్య ఏర్పడుతుంది. మొత్తంమీద, ఈ సమస్యకు భారీ వర్షాలు, సరైన నిర్వహణ లేకపోవడం ప్రధాన కారణాలు. అని గ్రామస్తులు ప్రయాణికుల ఆవేదన కావున త్వరలో రోడ్ల మరమ్మతులు చేయించాలని ప్రభుత్వాన్ని రేవల్లి మండల ప్రజలు కోరుతున్నారు.



# పాలకవీడు మండలం డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ ఘటన పరిశీలించిన



## జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీఎస్

## దాడికి పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటాం.

## ఇతర రాష్ట్రాల నుంచి పనికి కోసం వచ్చే వారి వివరాలు నమోదు చేస్తున్నాం.

## అనుమానుతుల తనిఖీ చేస్తున్నాం.

## జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క పరిశ్రమకు భద్రత కల్పిస్తున్నాం.

## కార్మికులకు సమస్యలు ఉంటే లేబర్ చట్టాలు పరిశ్రమల చట్టాల ప్రకారం సమరస్యంగా పరిష్కరించుకోవాలి.

## కె.నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిది :** పాలకవీడు మండలం డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ నందు కార్మికులు పోలీసులపై చేసిన దాడి సంఘటనకు సంబంధించి జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద పరిస్థితిని పరిశీలించారు. దాడిలో ధ్వంసమైన వాహనాలు, ఫ్యాక్టరీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ను పరిశీలించారు, దాడిలో గాయపడ్డ సిబ్బందిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పాలకీడు మండల పరిధి డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ నందు కార్మికులు కొంతమంది అక్రమంగా గుమికూడి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫ్యాక్టరీ యజమాన్యం ద్వారా పాలకవీడు ఎస్సై కు సమాచారం అందింది దీనిపై స్పందించిన ఎస్సై ఫ్యాక్టరీ వద్దకు తన సిబ్బందితో కలిసి వచ్చి అక్కడ గుమికూడిన 100 నుండి 150 మంది నిర్మాణ పనివారిని గుర్తించారు. ఉత్తరప్రదేశ్ కు చెందిన వినోద్ అనే 48 సం.రాలు అనే కార్మికుడు ఆదివారం రోజున పనికి సెలవు ఉండడంతో క్వార్టర్స్ నందు బట్టలు ఉతికే సమయంలో స్టాక్ వచ్చి పడిపోయాడు ఇతనిని అందుబాటులో ఉన్న సిబ్బంది గమనించి అతనికి మెడికల్ సహాయం అందించి మెరుగైన చికిత్స కోసం మిర్యాలగూడ నందు మ్యాక్స్ క్యూర్ హాస్పిటల్ కు తరలించడం జరిగినది, అక్కడినుండి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అతను అప్పటికే మరణించాడు అని నిర్ధారించారు. వినోద్ మృతి పై ఎలాంటి అనుమానం లేదని తోటి కార్మికులు అతని స్నేహితులు తెలపగా అంబులెన్స్ ఏర్పాటు చేసి ఇక్కడి నుండి మృతదేహాన్ని యూపీకి తదుపరి కార్యక్రమాల నిమిత్తం పంపించడం జరిగినది. దీనికి సంబంధించి కొంతమంది వ్యక్తులు యజమాన్యాన్ని డబ్బులు అడగాలన్న ఉద్దేశంతో ఈరోజు ఇక్కడ గుమిగూడగా పోలీసు వారికి సమాచారం అంది రావడం జరిగింది. పోలీసు వారు రాగానే గర్షన్ జరిగి గుంపులోని కొంతమంది అనుమానితులు పోలీసులపై రాళ్లతో దాడికి పాల్పడ్డారు ఎస్ఐ కోటేష్ కి, ఒక హోంగార్డు ఒక కానిస్టేబుల్ కి గాయాలయ్యాయి, పోలీస్ వాహనం ఒకటి ధ్వంసమైనది. ఈ ఘటనలో పోలీసు వారిపై దాడికి పాల్పడి విధులకు ఆటంకం కలిగించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. వీరిని గుర్తించి త్వరలో అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. కార్మికులకు ఏదైనా సమస్యలు ఉంటే లేబర్ చట్టాల ప్రకారం కార్మిక చట్టాల ప్రకారం పరిశ్రమల చట్టాల ప్రకారం సమస్యలను పరిష్కరించుకోవాలి తప్ప ఎలాంటి దాడులకు పాల్పడకూడదని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆకారంతో జిల్లాలో పరిశ్రమలను స్వేచ్ఛగా నిర్వహించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ భద్రత కల్పిస్తుందని ఎస్పీ అన్నారు. అనుమానితులపై జిల్లా పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు నిఘా ఉంచినదని, ఫింగర్ ప్రింట్ స్కానర్స్ తో తనిఖీలు నిర్వహిస్తుందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాకు వచ్చే లేబర్, కార్మికుల యొక్క వివరాలు నమోదు చేసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ నిర్వహణ యజమాన్యం, స్పెషల్ బ్రాంచి ఇన్స్పెక్టర్ రామారావు, కోదాడ రూరల్ సీఐ ప్రతాప్ లింగం, మునగాల సీఐ రామకృష్ణా రెడ్డి, స్థానిక ఎస్సై కోటేశ్, గరిడేపల్లి ఎస్సై నరేష్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## వీధి వ్యాపారులకు చేయూతగా

# లోకకళ్యాణ మేళ....మేప్మాపిడి

### మున్సిపల్ కమిషనర్

### హన్మంతరెడ్డిలి





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట పట్టణంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతున్న లోకకళ్యాణ మేళలో భాగంగా వీధి వ్యాపారుల ఆర్థికాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు మేప్మా పిడి, మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డితెలిపారు.మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .వీధి వ్యాపారులకు పీఎం స్వానిది పథకం కింద మొదటి విడతలో 15 వేల రూపాయలు, రెండో విడతలో 25 వేల రూపాయలు, మూడో విడతలో 50 వేల రూపాయల రుణాలు మంజూరు చేసి, వారి వ్యాపారాల విస్తరణకు తోడ్పడుతున్నామని పేర్కొన్నారు. వ్యాపారుల కుటుంబ సభ్యుల వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసి వారికి వివిధ రకాల బీమా పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. స్ట్రీట్ ఫుడ్ వ్యాపారుల కోసం ఆహార భద్రత, పరిశుభ్రతపై ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అన్నారు . ఎఫ్ఎస్-ఎస్ఏఐ కోఆర్డినేటర్ డాక్టర్ శంకర్నారాయణ ప్రసంగిస్తూ , శుభ్రత, నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో మేప్మా డీ ఎం సి జి.వసంతకుమార్, జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్ ఖదీర్, టీఎంసీ ఇ.శ్వేత, సి.ఒలు ఎన్ .రోజా, సిహెచ్. సువర్ణ, బి.ఉమారాణి, పాపమ్మతో పాటు పెద్ద సంఖ్యలో వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ అభివృద్ధికే ఆయుధ డిపో - ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**అక్షర విజేత జీలుగుమిల్లి :** మదకవారిగూడెంలో నిర్మాణం కాబోయే నేవీ ఆయుధ డిపోపై తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు అని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పష్టం చేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి దిశగా ఎన్డీఏ ప్రభుత్వం ముందడుగులు వేస్తోందని, ఈ క్రమంలోనే ఆయుధ డిపో ప్రాజెక్ట్ నిర్మాణం కాబోతుందని . అయితే, ఈ నిర్మాణం గిరిజన చట్టాలు, గిరిజన మనుగడకు విఘాతం కలిగిస్తుందని కొంతమంది చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలెవరూ నమ్మవొద్దని అన్నారు. డిపో స్థాపనతో గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయి. మొత్తం అభివృద్ధి దిశగా దూసుకెళ్తుంది.ప్రజలకు మెరుగైన ఆరోగ్య సదుపాయాలు లభిస్తాయి. ప్రత్యేక పాఠశాలలు, విద్యా వసతులు ఏర్పడతాయి. ఇది కేవలం ఆయుధాలను నిల్వ ఉంచే డిపో మాత్రమే, ఎటువంటి తయారీ యూనిట్ కాదు. ప్రజలు అపోహలకు లోను కాకుండా, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి" అని ఎమ్మెల్యే బాలరాజు స్పష్టం చేశారు. అలాగే, గతంలో ఈ ప్రాజెక్ట్ వేరే ప్రాంతానికి వెళ్లే పరిస్థితి ఏర్పడగా, ఎంపీ పుట్టా మహేష్ కృషితో జీలుగుమిల్లి మండలానికే ఈ ప్రాజెక్ట్ను తీసుకురావడంలో సఫలమయ్యామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# మేడారం వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**అక్షర విజేత పరకాల ప్రతినిధి :** తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం జాతర అభివృద్ధి, ఆలయ విస్తరణ, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించే దిశగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మేడారం పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు, ఉమ్మడి జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఆత్మ చైర్మన్‌గా సుంకవల్లి వీరభద్రరావు

## వేదాంతపురం నేతల ఘన సన్మానం



**అక్షర విజేత అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.అశ్వారావుపేట మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకవల్లి వీరభద్రరావు ను తెలంగాణ ప్రభుత్వం ఆత్మ చైర్మన్‌గా నియమించింది. హైదరాబాద్ పర్యటన ముగించుకొని స్థానికంగా అశ్వారావుపేట చేరుకున్న ఆయనను, స్వగ్రామంలో నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వేదాంతపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూన చిన్నారావు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సీనియర్ నాయకులు సుంకవల్లి వీరభద్రరావు. ప్రజాసేవలో విశేష స్పందన కలిగిన వారు అని. ఆయనకు ఆత్మ చైర్మన్ పదవిలో నియమించడం. మాకు చాలా గర్వకారణంగా ఉందని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి. శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంగీత సత్యనారాయణ, కూన దుర్గారావు, పైడి లవరాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్న ప్రసాద వితరణ చేసిన కొక్కిరాల దీప్తి-రాకేష్ రావు దంపతులు అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవారు





**అక్షర విజేత/పరకాల ప్రతినిధి :** పరకాల పట్టణంలోని కనకదుర్గమ్మ,మదన పోచమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 2 వ రోజు అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.వేద పండితులు మణిదీప్ శర్మ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు,హోమం నిర్వహించడం జరిగింది, అనంతరం చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు... ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండి సారంగపాణి, దేవునూరి మేఘనాథ్, నాగెల్లి రంజిత్, ఇంగిలి వీరేష్ రావు, మూసినిపల్లి శివ ప్రసాద్, పచ్చిక శంతన్ రెడ్డి,నిఖిల్,సాయి,రాకేష్,రాజేంద్రప్రసాద్,సత్యం,చరణ్,శివ,రజనీకాంత్,అశోక్,మనోహర్ తదితరులు పాల్గోన్నారు.

## మానవత్వం చాటుకున్న గజ్వేల్ ఎస్సై రఘుపతి గౌడ్





**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ లోని వినాయక ఫర్నీచర్స్ దగ్గర తౌగుట గ్రామానికి చెందిన చింత లక్ష్మి అనే మహిళ షాప్ ముందున్న మెట్లు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తూ అదుపు తప్పి పక్కనే ఉన్న సర్వీస్ వైర్లను ఆసరా కోసం చేతితో పట్టుకొనగా కరెంట్ షాక్ తగిలి కిందపడినది. అదే సమయంలో అటుగా వెళ్తున్న గజ్వేల్ ఎస్సై వి.రఘుపతి తన సిబ్బంది సంతోష్,స్వామి మరియు స్థానికులతో కలిసి అంబులెన్స్ రప్పించి క్షతగాత్రురాలిని గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

## పాలిటెక్నిక్ కళాశాల పునరుద్ధరణ

విద్యాసంస్థల బలోపేతానికి, వనపర్తి (పాలిటెక్నిక్) అభివృద్ధికి అంగీకరించిన ముఖ్యమంత్రి.

త్వరలోనే తీరనున్న అద్దె భవనాల ఇబ్బందులు.

వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గతంలో కని విని ఎరుగని రీతిలో విద్యాసంస్థల బలోపేతానికి, వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి నియోజకవర్గం అభివృద్ధికి మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ప్రత్యేకంగా కలిసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడంతో అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన.వనపర్తి లోని విద్యాసంస్థలన్నింటినికి సొంత భవనాల నిర్మాణానికి అనుమతులు ఇస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారని ఎమ్మెల్యే తెలిపారు.వనపర్తి.పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల పునరుద్ధరణ.పాలిటెక్నిక్ కళాశాల వెనుక గల వసతి గృహాల అభివృద్ధి.పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో కొనసాగుతున్న మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల సొంత భవన నిర్మాణానికి.వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామంలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల సొంత భవన నిర్మానం. తాత్కాలిక భవనాల్లో కొనసాగుతున్న మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల సొంత భవన నిర్మాణానికి.మైనారిటీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల సొంత భవన నిర్మాణాలకు త్వరలోనే జీవోలు జారీ కానున్నట్లు ఆయన తెలిపారు.

## నియోజకవర్గం అభివృద్దే నా లక్ష్యం

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని శ్రీనగర్ కాలనీ 45 డివిజన్లో ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మున్సిపల్ కమీషనర్ దిలీప్ కుమార్ తో కలిసి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలహనుమాన్ మందిరం పక్కన ఉన్న అండర్ బ్రిడ్జ్ పాడైపోయి ఉన్నందున వాహనదారులకు ఇబ్బందిగా మారుతున్నా క్రమంలో దాన్ని ప్రస్తుతం మరమ్మత్తు చేసి శాశ్వత పరిష్కారంగా డీపీర్ తయారు చేసి కొత్త బ్రిడ్జ్ నిర్మాణం చేపడతామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా మున్సిపల్ సిబ్బంది నిత్యం డ్రైనేజీ పూడికలు తీయాలని అవసరం ఉన్న చోట డ్రైనేజీ కాలువలు పునః నిర్మాణం చేపట్టాలని కమీషనర్ కు సూచించారు.రాష్ట్రంలో నిజామాబాదు కార్పొరేషన్ ను పారిశుధ్యంలో మొదటిస్థానంలో నిలబెట్టే దిశగా ప్రతి అధికారి, సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.నగరంలోని వీధి దీపాల కొరత పెద్ద మొత్తంలో ఉందని వీలైనంత త్వరగా వీధి ద్విపాలు ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గం అభివృద్దే తన లక్ష్యం అని నగర ప్రజలకు మౌలిక సౌకర్యల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రంలో మున్సిపల్ ఏ ఈ పావని , బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ, స్థానిక నాయకులు ఆకుల శ్రీనివాస్, నరేష్, బొబ్బిలి వేణు, ఎరన్న బీజేపీ నాయకులు పవన్, ఆనంద్,కాలని వాసులు పాల్గొన్నారు.

# బిసి లు రాజ్యాధికారం సాధించడానికి సంఘటితం కావాలి



తెలంగాణ రాజ్యాధికార పార్టి ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్





**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి :** బహుజనులు మైనార్టీలు నిరుపేదలందరూ ఓట్లు వేసి అగ్రవర్ణాలకు చెందిన నాయకులను గెలిపించడం వలన అధికారంలో వాళ్లే ఉంటున్నారని ముఖ్యమంత్రిగా కూడా అగ్రవర్ణాలకు చెందిన వారే ఉండి బీసీలను అణగదొక్కుతున్నారని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన తర్వాత వట్టే జానా యాదవ్ తొలిసారిగా సూర్యాపేట పట్టణానికి విచ్చేసిన సందర్భంగా టిఆర్పి పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు ఆయనకు ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీ వద్ద ఘన స్వాగతం పలికారు. ఎస్వి కాలేజీ నుండి పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా, శంకర విలాస్ సెంటర్, ఎంజీ రోడ్డు మీద కొత్త బస్టాండ్ వరకు భారీ ఊరేగింపును నిర్వహించారు. మహిళల కోలాటంతో , డప్పు వాయిద్య బృందాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలుచోట్ల అభిమానులు బాణాసంచ కాల్చుతూ పట్టణంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండ్ వద్ద జరిగిన బహిరంగ సభలో కార్యకర్తలను ఉద్దేశించి వట్టె జానయ్య యాదవ్ మాట్లాడుతూ ఏ పార్టి లో వున్నా అగ్రవర్ణాల నాయకులు అందరూ కలిసిమెలిసి పనిచేస్తారని నష్టపోయేది బీసీలేనని ఆయన అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రజలు గోసపడినారని, తర్వాత వచ్చినటువంటి తెలంగాణలో కూడా ప్రజలకు న్యాయం జరగలేదని ఆయన అన్నారు. ప్రశ్నించిన వారిపై అనేక కేసులు పెట్టి జైల్లో పంపించడానికి రకరకాలుగా ప్రయత్నాలు జరిగాయని ఆయన తెలిపారు. జనాభా లో అధిక సంఖ్యలో ఉన్న బీసీలు ఎస్సీలు మైనార్టీలు ఓట్లు వేసి బీసీలను గెలిపిస్తే రాజ్యాధికారం బీసీలకు వస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కాబట్టి బీసీలందరూ ఐక్యమై రాబోయే ఎన్నికలలో బీసీలను ఎన్నుకోవాలని తద్వారా రాజ్యాధికారం సాధించటానికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని ఆయన ౦తెలిపారు. అగ్రవర్ణాల నాయకుల కబంధహస్తాల నుంచి బయటకు రావాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీకి మద్దతు ఇవ్వాలని ఆయన బీసీ నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# వైద్య సేవలు నాణ్యతతో అందించాలి

వైద్య శాఖకు సంబంధించిన ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాం లు జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలి -

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి మంగళవారం ఎన్.ఐ.సి హాల్లో జిల్లా కలెక్టర్ వైద్య శాఖ పై సమీక్ష నిర్వహించారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్న స్వస్త్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారిగా ఇప్పటి వరకు ఎంత మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు, స్పెషలిస్ట్ వైద్యులు ఎవరెవరు వచ్చారు అనే వివరాలను అడిగారు. స్వస్త్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు 10వేల పైచిలుకు వరకు పిల్లలు, మహిళలు ప్రత్యేక వైద్య పరీక్షలకు హాజరు అయ్యారని, రోజుకో స్పెషలిస్ట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి హాజరై వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య అధికారి సమాధానం ఇచ్చారు. స్పెషలిస్ట్ డాక్టర్ వచ్చే ముందు రోజు ప్రజలకు సమాచారం ఇచ్చి వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు.వనపర్తి హెల్త్ పోర్టల్ లో రోగుల వివరాలు నిక్షిప్తం చేసి వారికి సంక్షిప్త సందేశం వెళ్ళే విధంగా వారి సరైన వాట్సప్ నెంబర్లు పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు విధిగా ఆభా కార్డు రిజిస్ట్రేషన్ చేయించాలని సూచించారు. జిల్లాలో ఈ సంవత్సరం 63 డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయని, డెంగ్యూ వచ్చిన ప్రాంతంలో ప్రత్యేక దృష్టి పెట్టి ఎంపీడీఓ, మున్సిపల్ అధికారుల సహకారంతో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి వైద్య పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణులకు ఎ.ఎన్.సి రిజిస్ట్రేషన్ శాతం పెంచాలనీ అదేవిధంగా 5వ ఎ.ఎన్.సి. చెకప్ సైతం నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.చిన్న పిల్లలకు ఇమ్యూనైజేషన్ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని, సమయానుసారం పిల్లలకు, గర్భిణులకు ఇవ్వాల్సిన రోగనిరోధక టీకాలు ఇచ్చే కార్యక్రమం సజావుగా నిర్వహించాలన్నారు. ఏ ఒక్క పిల్లలు వ్యాక్సినేషన్ కు దూరం కాకుండా చూసుకోవాలని ఆదేశించారు. వసతి గృహాల్లో చదువుకుంటున్న అమ్మాయిల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఈ విషయంలో ఆర్.బి.ఎస్.కే సిబ్బంది శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.మధుమేహం వ్యాధి గ్రస్తులను ముందుగానే గుర్తించడానికి హెచ్.బి. 1(సి) పరీక్షలు అధిక సంఖ్యలో నిర్వహించాలని సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా శ్రీనివాసులు, డిప్యూటీ డి.యం.హెచ్. ఒ డాక్టర్ శ్రీనివాసులు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా రంగారావు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు డా. చైతన్య, డా. సాయినాథ్ రెడ్డి, డా. పరిమళ, డా. మంజుల, మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# బస్తా యూరియా ఇవ్వలేని పాలకులు




రైతన్నకు కష్టాలే మిగిలే.

సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్.

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** అన్నం పెట్టే రైతుకు బస్తా యూరియా ఇవ్వలేని పాలకులు దేశాన్ని ఏలటం రైతుల దురదృష్టకరమని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ విమర్శించారు. మంగళవారం జిల్లాలో యూరియా కొరతకు నిరసనగా వనపర్తి ఎమ్మార్వో ఆఫీస్ ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రైతుకు యూరియా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్వో రమేష్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు పృథ్వినాదం అధ్యక్షతన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రాలకు యూరియా సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్రానిదే అన్నారు. తెలంగాణ అడిగిన యూరియా ఇచ్చి ఉంటే రైతులకుఇన్ని కష్టాలు వచ్చేవి కావన్నారు. వరి పంటకు రెండో విడత యూరియా వేసే సమయం దాటి పోతోందన్నారు. సకాలంలో వేయకపోతే దిగుబడి తగ్గుతుందన్నారు.. రైతులు ఉచితంగా యూరియా ఇమ్మనటం లేదనిడబ్బులు పట్టుకొని క్యూలో ఉదయం నుంచి రాత్రి వరకు నిలబడ్డా ఇవ్వకపోవడం కేంద్రపాలకుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అన్నారు. సుమారు 45 రోజుల నుంచి పిఎసిఎస్ లు, ప్రైవేట్ డీలర్ల వద్ద బస్తా యూరియా కోసం క్యూ లైన్ లో పనులు వదులుకొని తిండి తిప్పలు లేకుండా పంపిణీ కేంద్రాల చుట్టూ రైతులు తిరుగుతున్నారన్నారు. కేంద్రం తెలంగాణ జిల్లాలో గణపురం గోపాల్పేట అమరచింత ఆత్మకూరు పానగల్లు అన్నిచోట్ల రైతులు రోడ్ ఎక్కుతున్నా పాలకుల్లో చలనం లేదన్నారు. టోకెన్లు ఇచ్చిన 15 రోజులకు కూడా యూరియా ఇవ్వటం లేదన్నారు. ఇదిగో వస్తుంది అదిగో వస్తుందని చెప్పడం తప్ప యూరియా పూర్తిస్థాయిలో రైతులకు అందించింది లేదన్నారు. యూరియా కొరత తీర్చకుంటే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, శ్రీరామ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జే. చంద్రయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పృథ్వినాదం, వనపర్తి పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, మాజీ సహాయ కార్యదర్శి ఎర్రకురుమయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేష్,ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్ శిరీష, వంశీ, జ్యోతి, సుప్రియ, బాలస్వామి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అమ్మవారు బాల త్రిపుర సుందరి అలంకారంలో భక్తులకు దర్శనం



**అక్షర విజేత ఎర్రుపాలెం :** తెలంగాణ తిరుపతగా కొనియాటపడుతున్న జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవములను రెండో రోజు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. మంగళవారం ఉత్సవంలో భాగంగా ఉదయం ఐదు గంటలకు నుండి ప్రాతఃకాల అర్చన, యాగశాల యందు అవివాహిత దేవత పూజలు, జపములు, మండపారాధనలు ఘనంగా ఏర్పాటు చేశారు.రెండవ రోజు అమ్మవారు బాల త్రిపుర సుందరి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.అమ్మవారిని దర్శించుకున్న భక్తులు భక్తి పారువస్యంతో తన్మయం చెందారు. ఈ క్రమంలో సాయంత్రం నాలుగు గంటలకు గణపతి హోమం నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం లో 400 మంది భక్తులకు అన్న ప్రసాదం చేశారు. ఈ మహా ఉత్సవంలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, ఆలయ అర్చకులు ఉప్పల మురళీమోహన్ శర్మ, అర్చకులు రాజీవ్ శర్మ, ఆలయ అర్చకులు,సిబ్బంది, భక్తులు,గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు

## చేతి గోటి మీద అద్భుతంగా అతిచిన్న బతుకమ్మ

రామకోటి రామరాజు కళకు అభినందనలు

తెలంగాణ ఆడపడుచులకు అంకితం ఇచ్చిన రామకోటి రామరాజు





**అక్షర విజేత గజ్వేల్:** బతుకమ్మ వేడుకల్లో ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా బతుకమ్మను తయారుచేసి వారి కళను ప్రదర్శిస్తారు. అదే విధంగా చేతి గోటి మీద అతి చిన్న బతుకమ్మను చిత్రించి మంగళవారం రోజు ఆవిష్కరించి అందరిని అబ్బుర పరిచారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ బతుకమ్మలు ఎన్నో చిత్రించానని ఈ సారి అతి చిన్న బతుకమ్మకు శ్రీకారం చుట్టానన్నాడు. ఈ బతుకమ్మకు బంగారం,వెండి వర్ణం గల పూసలను ఉపయోగించానన్నాడు. తెలంగాణ ఆడపడుచులకు అంకితం ఇస్తున్నానన్నాడు.

# “ఖజానాలో కళాకారులు “ అనే పుస్తకాన్ని ఆవిష్కరించిన కేఎస్ఆర్ సి మూర్తి






**అక్షర విజేత ఖమ్మం:-** ట్రెజరీ అండ్ అకౌంట్స్ డిపార్ట్మెంట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ఈరోజు వరకు వృత్తితో పాటు ప్రవృత్తి లో భాగంగా అనేకమంది వివిధ కళలలో రాణిస్తున్నారు అలాంటివారినీ ఒక్కొక్కరిని వారి ప్రతిభ ఆధారంగా వారు సాధించిన విజయాలను తెలియజేస్తూ “ఖిఖజానా లో కళాకారులు” అనే గ్రంధాన్ని ఖమ్మం మరియు మహబూబాబాద్ జిల్లాల ఖాజానా డిప్యూటీ డైరెక్టర్ వెంటపల్లి సత్యనారాయణ రచించడం జరిగింది.. దానిని ఈరోజున ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ రాష్ట్ర డైరెక్టర్ కె ఎస్ ఆర్ సి మూర్తి పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ నాగరాజు మరియు ఖమ్మం జిల్లా టిజిఓ కార్యదర్శి మోదుగు వేలాద్రి సుధీర్ బాబు షాబుద్దీన్ నరసింహ చారి పర్వతాలు రాజగోపాల చారి రవీంద్ర గౌడ్ లావణ్య రాధా మహమ్మద్ ర ఫీ జయరాం గురు జగదీశ్వర్ సాయికుమార్ రాజా జ్యోతిరావు అజార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిజిఓ అసోసియేషన్ ప్రెసిడెంట్ భానోతు దస్రు వెంకటేశ్వర్లు శ్రీనివాస్ ప్రసన్నకుమార్ అమృత సాత్విక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి టి ఏ .కె.స్.ర్.సి. మూర్తి సత్యనారాయణ ని ప్రతిభను గుర్తించి వారిని ఘనంగా సన్మానించడం జరిగింది.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివి

### బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్మికులకు దుస్తులు, కట్టర్ మిషన్ అందజేత.

### బి ఆర్ ఆర్ ఫౌండేషన్ సేవలను మరింత విస్తృతం చేస్తాం.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం : -** దసరా పండుగ పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పలు గ్రామాలలో బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు నూతన దుస్తుల పంపిణీతో పాటు కార్మికులకు సామాగ్రిని అందజేశారు. ఈ మేరకు మంగళవారం దండు మైలారం, నేర్రపల్లి, పోల్కంపల్లి, నాగన్ పల్లి గ్రామాలలో బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి చేతుల మీదుగా కార్మికులకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. నిత్యం గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో పంచాయతీ కార్మికులు ఎనలేని సేవలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. వారి కష్టానికి ఫలితంగా తగినంత ఆర్థిక ప్రోత్సాహం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. కరోనా మహమ్మారి నుండి కాపాడేందుకు పారిశుద్ధ్య కార్మికులు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి అనేక కార్యక్రమాలను నిర్వహించారని ఆయన గుర్తు చేశారు, అలాంటి వారికి ప్రభుత్వం సైతం తగిన ప్రోత్సాహం కల్పించి ఆదుకోవాలని ఆయన కోరారు. అలాగే గ్రామాల్లో ఉన్న యువతీ యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తుకు చక్కని బాటలు వేసుకుంటూ ముందుకెళ్లాలని ఆయన సూచించారు. బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో జరగబోయే క్రీడా పోటీలకు ప్రతి గ్రామం నుండి విద్యార్థులు, యువకులు పాల్గొని తమ ప్రతిభను కనబరచాలని ఆయన పిలుపునిచ్చారు. బిఆర్ఆర్ ఫౌండేషన్ సేవలను నియోజకవర్గం మొత్తంగా విస్తరిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కంబాలపల్లి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను కలిసి ఫౌండేషన్ చైర్మన్ చేతుల మీదుగా విరాళంగా 10,000/- అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సహకార సంఘం చైర్మన్లు, ఫౌండేషన్ సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మంగళ గౌరీదేవి అవతారంలో అమ్మవారి దర్శనం

### అమ్మవారి పూజలో పాల్గొన్న శ్రీసుమన్యు



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్ధిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.రెండవ రోజు మంగళవారం కార్తీక్ శర్మ రమ్య దంపతుల కుమారుడు శ్రీ సుమన్యు అమ్మవారి పూజలో పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ మంగళ గౌరీదేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం శరావళి మాత ఉత్సవ సేవా సమితి వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రత్యేకంగా 2.5గ్రాముల బంగారం ముక్కుపుడక టోకెన్ పెట్టడం జరిగిందని,301రూపాయలతో టోకెన్ తీసుకొని భక్తులు వారి అదృష్టాన్ని,అమ్మవారి కృపా కటక్షాన్ని పొందగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,శరావళి మాత ఉత్సవ సేవా సమితి సభ్యులు,గ్రామ ప్రజలు,అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జి పి వర్కర్లకు పెండింగ్ రెండు నెలల వేతనాలు చెల్లించాలి

### కెవిపిఎస్ మర్కూక్ మండల అధ్యక్షులు పొట్టోల్ల దాసు



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్ధిపేట జిల్లా మర్కూక్ మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులకు రెండు నెలల బకాయిలు వెంటనే చెల్లించాలని కె విపీఎస్ మండల అధ్యక్షులు పొట్టోల్ల దాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ మండల అధ్యక్షులు దాసు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు పండగ పూట పస్తులేనా తెలంగాణలో అతి ముఖ్యమైన పెద్ద పండుగ బతుకమ్మ,దసరా పండగలను ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకుంటారు. కానీ గ్రామపంచాయతీ కార్మికులకు రెండు నెలల బకాయి ఉండడంతో వారు పండగ జరుపుకోలేని పరిస్థితులు ఉన్నాయి అని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు పేద కుటుంబాల వారు అని ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామపంచాయతీ నిధులు కేటాయించి గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించాలని కోరారు. ప్రతి దసరాకు గ్రామపంచాయతీ నిధుల నుండి కొత్త బట్టలు ఇచ్చేవారని ఇప్పుడు అవి కూడా లేవని అన్నారు. గ్రామపంచాయతీ సర్పంచులు ఉండి ఉంటే వాళ్ల సొంత ఖర్చులతో అయినా వారికి బట్టలు కొనిచ్చేవారని అన్నారు.

# గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ దుర్వినియోగంపై పోలీసులకు ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు..



**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ పట్టణంలో ముట్రాజ్ పల్లి రోడ్డు లో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని కొందరు ప్రైవేటు వ్యక్తులు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు వారి వ్యక్తిగత మీడియా సమావేశాలకు వాడుకోవడం చట్టరీత్య నేరం 21-09-2025 ఆదివారం రోజున కొందరు ప్రైవేటు వ్యక్తులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని దుర్వినియోగానికి పాల్పడ్డారు. వారికి ఎటువంటి ప్రభుత్వ బాధ్యతలు లేకున్నా వారి సొంత వ్యవహారాలకు మీడియా సమావేశాలు నిర్వహించుకోవడం చట్ట వ్యతిరేక చర్యగా భావిస్తుంది అని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ ఆధ్వర్యంలో గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రవేట్ వ్యక్తులు వాడటాన్ని ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు, సిద్దిపేట జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు నత్తి శివకుమార్, సిద్దిపేట జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకటరెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శులు నాయిని సందీప్ కుమార్ మదుగురి నరసింహ ముదిరాజ్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ బీజేపీ కార్యదర్శులు చిక్కుడు ప్రసాద్ పంజాల శివకుమార్ గౌడ్, బిజెపి నాయకులు నాగు ముదిరాజ్, మంద వెంకట్, కాళ్ల సాయికుమార్, బత్తిని నరేష్, శివలింగు బాలరాజ్, తుప్పతి నరేష్, చిక్కుడు సాయి, కోటే స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మచారిని రూపంలో అమ్మవారు




**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా :** బ్యూరో (తాడేపల్లిగూడెం) దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెం శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠంలో అమ్మవారిని మంగళవారం బ్రహ్మచారినీ రూపంలో అలంకరించారు. ఈ సందర్భంగా పీఠం నిర్వాహకులు బ్రహ్మశ్రీ గరిమెళ్ళ వెంకటరమణ శాస్త్రి మాట్లాడుతూ బ్రహ్మచారిని రూపంలో ఉన్న అమ్మవారు మనలో ఉండే మోహ వికారాలను తొలగించి జ్ఞాన చైతన్యం కలిగించే విశేష శక్తి స్వరూపిణి అని వేదమాత అయిన గాయత్రీ రూపంలో అలంకరించి ఇదే రోజున అమ్మవారిని అర్చిస్తారని చెప్పారు. సర్వశక్తి ప్రధాయని అయిన అమ్మవారి నీ ఈరోజు మంత్రోక్త విధానంగా అర్చనలు నవావరణ పూర్వక శ్రీ చక్ర అర్చన స్వామి వారికి విశేష అభిషేకాలు నిర్వహించా మన్నారు. తాడేపల్లిగూడెం ఆదాయపన్నుల శాఖ అధికారి శేఖర్ దంపతులు ప్రముఖ వ్యాపారవేత్త నాగేశ్వరరావు దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని లలితా సహస్రనామ పారాయణం చేశారు. శ్రీ బాలా త్రిపుర సుందరిపీఠం ప్రతినిధులు గరిమెళ్ళ కృష్ణ సందీప్, ఈమని శశి కుమార్ శర్మలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# దాబాలలో మద్యం అమ్మకాలు జరపరాదు: ఎస్సై మోహన్ రెడ్డి




**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని దాబాలలో మద్యం అమ్మకాలు జరపరాదని బిచ్కుంద ఎస్ఐ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బిచ్కుంద మండలంలో గల దాబా యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాబాలలో మద్యం అమ్మడం, సిట్టింగులు చేయించడం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఇంతకుముందు చేసిన బైండోవర్ కి ఈసారి బైన్ డౌన్ చేసి చెడ్డపరమైన చర్యలు తీసుకుంటానన్నారు. ప్రతి ఒక్కరు దాబాలలో మద్య నిషేధం పాటించాలని పేర్కొన్నారు.

# అంజన్న సేవలో మాజీ డిప్యూటీ స్పీకర్




**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని మంగళవారం మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి,మాజీఎమ్మెల్యే సునీత దర్శించుకున్నారు.ఆలయ అధికారులు అర్చకులు వారికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ,మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ సతీమణి దీవెన,మాజీ జెడ్పిటిసి ప్రశాంతి, జిల్లా మండల మహిళా నాయకులు,మండల అధ్యక్షుడు జనగం శ్రీనివాస్,నాయకులు మిట్టపెల్లి దశరథం,కట్కూరి అరుణ్,గుర్రం మల్లేశం,శ్రీనివాస్ పలువురు నాయకులు పాల్గొన్నారు.


# తలసానితో కంటోన్మెంట్ నేతల భేటీ

### భవిష్యత్తు కార్యాచరణ పై కసరత్తు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్లో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి నేతలు సిద్ధమయ్యారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తో భేటీ అయ్యారు. భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించినట్లుగా నేతలు తెలిపారు. గడచిన కొద్ది రోజులుగా కంటోన్మెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలు నెమ్మదించాయ్. తాజాగా పార్టీని బలోపేతం చేసే విధంగా నేతలు కసరత్తు చేపట్టారు. మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సహకారం తీసుకుని పార్టీని బలోపేతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. దేవీ నవరాత్రులు దసరా పండగ తర్వాత నేతల్లో కొత్త ఉత్సాహం నింపేందుకు తలసాని ఉత్సాహాన్ని నింపినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోయిన్పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్, బోర్డు మాజీ సభ్యులు నళిని వెంకట రావు, పాండు, శ్యామ్, అనిత ప్రభాకర్, పనాస సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విశేష ఆరోగ్య శిబిరం




**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సెప్టెంబర్ 24,25వ తేదీలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విశేష ఆరోగ్య శిబిరం నిర్వహించబడుతుందని మండల ప్రజలకు శిబిరంలో నిపుణులైన వైద్యులు అందించే సేవలు 24 వ తేదీ బాలల మరియు జనరల్ ఆరోగ్య శిబిరం పీడియాట్రిక్ స్పెషలిస్ట్ డాక్టర్ అందుబాటులో ఉంటారని,గర్భిణీ స్త్రీల పరీక్షలు,టీబి మరియు డయాబెటిస్ స్క్రీనింగ్ పరీక్షలు,25 వ తేదీన దంత మరియు జనరల్ ఆరోగ్య శిబిరం మందుల పంపిణీ, ఆరోగ్య అవగాహన ఉంటాయని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డాక్టర్ మౌనిక కోరారు.

# మసక చీకట్లో ఇసుక మాయం



**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండలంలో రెవెన్యూ అధికారులు సోమవారం మధ్యాహ్నం సీజ్ చేసిన అక్రమ ఇసుక డంపు ను మంగళవారం తెల్లవారుజామున మాయమైంది. అధికారులు సీజ్ చేసిన తర్వాత అక్రమార్కులు ఆ ఇసుకను తరలించినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై గ్రామస్థుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మార్వో శ్రీనివాస్‌ను వివరణ కోరగా.. ఇసుక డంపును తరలించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మహేశ్వరం లో అండర్ డ్రైనేజ్ పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వర గ్రామంలో ఒక వార్డులో అండర్ డ్రైనేజ్ వర్క్ కాంగ్రెస్ పార్టీ మహేశ్వర నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి,సహకారంతో పది లక్షల రూపాయలు సాంక్షన్ చేయబడినది ఈ కార్యక్రమంలో శివగంగ టెంపుల్ చైర్మన్ అల్లే కుమార్, పట్టణ శాఖ అధ్యక్షులు లాజర్, కాకి ఈశ్వర్,అల్లే బిక్షపతి, కే రాములు, ఎస్ సుభాష్,జంగయ్య, రాజు నాయక్,పరమేష్, మైసయ్య,హరికృష్ణ, చంద్రయ్య,పి చందు,తదితరులు వార్డు సభ్యులు పాల్గొనరు, కావున వార్డు సభ్యుల తరపున మా తరపున కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి,కి కృత కృతజ్ఞతలు ధన్యవాదములు జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్

# గిడ్డంగుల సంస్థ ఉద్యోగులతో చైర్మన్ రాయల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్



**అక్షర విజేత ఖమ్మం:-** పెద్దతండా లోని గిడ్డంగుల సంస్థ గోడౌన్ నుంచి రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సంస్థ ఉద్యోగుల తో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన వారికి తగు సూచనలు,సలహాలు అందించారు.ముందుగా గిడ్డంగుల సంస్థ ఉద్యోగులు అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.గిడ్డంగుల సంస్థ ఉద్యోగులకు బోనస్ ఇస్తామని ఆయన అన్నారు..ఇంకో 5000 మెట్రిక్ టన్ను లు పూర్తి అయితే రాష్ట్ర వ్యాప్తంగా వంద శాతం అక్యుపెన్సీ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ సాధించినట్లే అన్నారు.ఇందులో అందరూ బాగా పని చేశారని ఇంకా బాగా పని చేయాలని ఆయన తెలిపారు.అందరూ ఆర్.యం. లు స్టోరేజ్ చార్జెస్ పెండింగ్ త్వరగా వసూలు చేయాలన్నారు.తద్వారా కార్పొరేషన్ ను అభివృద్ధి లో నడిపించాలనిచెప్పారు.హైదరాబాద్ రీజిన్ లో స్టోరేజ్ చార్జీలు ఎక్కువ పెండింగ్ ఉన్నాయన్నారు.గోడౌన్ లో నిల్వ ఉన్న స్టాకును టైమ్ టు టైమ్ పురుగుల రాకుండా కాపాడాలని పురుగులు లేకుండా పిడిఎస్ పంపాలని ఆయన చెప్పారు..అందరం కలిసి పని చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడదామని ఆయన పిలుపునిచ్చారు.

# పేదింటి దళిత బిడ్డకు ఎంబీబీఎస్ సీట్

### వనపర్తి ప్రభుత్వ వైద్య కళాశాలలో ఫ్రీ సీటు సాధించిన అఖిల



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా విపనగండ్ల మండల కేంద్రానికి చెందిన పేదింటి దళిత బిడ్డకు నీట్ 2025 ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో వనపర్తి ప్రభుత్వ వైద్య కళాశాలలో ఫ్రీ ఎంబీబీఎస్ సీటును సాధించింది, వివరాలకు వెళితే విపనగండ్ల మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన రాజు వెంకటేశ్వర్లు పేదింటి అఖిల 2025 మెడికల్ ఎంట్రన్స్ లో ఉత్తీర్ణత సాధించి వనపర్తి ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీటును సాధించింది. తన తండ్రి కూలి నాలి పనిచేసుకొని జీవనం సాగిస్తున్న దళితుల్లో నిరుపేద కుటుంబం అఖిల ఎంబిబిఎస్ డాక్టర్ చేయాలనే తన తండ్రి కలను నిజం చేస్తూ వనపర్తి మెడికల్ సీట్ సాధించి తన తండ్రికి మెడికల్ సీటు రూపంలో గిఫ్ట్ ఇచ్చి వారి కుటుంబంలో ఆనందాన్ని నింపింది. చిన్నప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన చేసిన తక్కువేం కాదంటూ నిరూపించాడు,అంబేద్కర్ ఆశయ సాధనలో అఖిల ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గద్దల రాముడు మరియు గౌరవ సలహాదారుడు మీసాల శీను ప్రధాన కార్యదర్శి దయ్యపు రాజు మీసాల నాగరాజు పంచాయతీ సెక్రెటరీ దయ్యపు రాముడు తప్పేట స్వాములు సభ్యులు దయ్యపు మద్దిలేటి గడ్డమీద కురుమయ్య జోల్లు అశోక్ బొల్లి నరేందర్ గడ్డమీది రాముడు బండారి విష్ణు తోలు రాముడుమీసాల వీరబాబు తదితరులు పాల్గొన్నారు

## ముకునూర్ లో స్వచ్ఛత హి సేవా 2025



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ముకునూరు గ్రామంలో స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా ఏడవ రోజు గ్రామంలోని పెద్దలు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు అందరికీ పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండు వరకు రోజు ఒక కార్యక్రమం చొప్పున మన గ్రామంలో నిర్వహించడం జరుగుతుంది. కాబట్టి ప్రజలందరూ సహకరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి మీ ఇండ్లలోని చెత్తను మీ కుటుంబ సభ్యులకు చెప్పి తడి చెత్త, పొడి చెత్త వేరుచేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ కి ఇవ్వాలి ఎక్కడ రోడ్డుపైన గాని ఖాళీ స్థలాలలో గాని చెత్త వేయరాదని తెలిపారు. వర్షాకాలం సందర్భంగా కరెంటు స్తంభాల దగ్గర పెద్ద పెద్ద చెట్ల కింద ఉండరాదు అని తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామంలోని ముఖ్యంగా వృద్ధులు పిల్లలు భారీ వర్షాలకు బయటకు వెళ్ళరాదని ఈ విషయమై ప్రతి ఒక్కరు సహకరించాలని పంచాయతి కార్యదర్శి రాజ్ కుమార్ తెలిపారు. యువత స్వచ్ఛందంగా శ్రమదాన కార్యక్రమంలో కూడా పాల్గొనాలని తెలిపారు. చివరకు గ్రామ ప్రజలకు పచ్చత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

## ఎస్ఎన్‌డిపి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్ఎన్‌డిపి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎస్ ఎన్ డి పి ట్రంక్ లైన్ పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదటి విడతలో ఎన్ని ట్రంక్ లైన్ పనులు పూర్తయ్యాయి, ఎన్ని పనులు ఇంకా పూర్తి కాలేదు అన్న వివరాలు సేకరించారు.రెండో విడతలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, హయాంలో మంజూరైన నిధులతో ఎన్ని పనులు ప్రారంభమయ్యాయి, ఎన్ని పనులు ఇంకా మొదలుకాలేదు, దానికి గల కారణాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు.ట్రంక్ లైన్ పనులపై కోర్టు కేసులు వేసిన వారి జాబితా కూడా తెప్పించుకుని, వాటి స్థితిగతులపై అధికారులను ప్రశ్నించారు.అంతేకాకుండా, వర్షాకాలం తగ్గుముఖం పట్టిన వెంటనే విజయదశమి తర్వాత బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అన్ని పెండింగ్‌లో ఉన్న ఎస్ ఎన్ డి పి ట్రంక్ లైన్ పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎన్‌డిపి అధికారులు ఇతరులు పాల్గొన్నారు.

## మోగిళ్ళ దామోదర్ ను పరామర్శించిన దేవరకొండ

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**అక్షరవిజేత, దేవరకొండ :** చందంపేట మండలంలోని గన్నెర్ల పల్లి గ్రామానికి చెందిన మోగిళ్ళ దామోదర్ రోడ్డు ప్రమాదంలో గాయాలై హైదరాబాద్ లోని ఎల్బీ నగర్ కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని హైద్రాబాద్ లోని ఎల్బీ నగర్ కామినేని ఆసుపత్రికి చేరుకోని మోగిళ్ళ దామోదర్ ను పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులకు సూచించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్,దేవరకొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాయితి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీలో ఆటపాటలతో పాటు ప్రీ-స్కూ



**అక్షర విజేత గరిడేపల్లి :** గడిపల్లి మండల పరిధిలోని గానుగబండ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ రేవతి మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఆటపాటలతో పాటు ప్రీ-స్కూల్ విద్యను అందిస్తున్నామని తెలిపారు. పిల్లలు స్థానికంగా దొరికే బొమ్మలతో ఆడుకోవడం, స్వదేశీ బొమ్మల తయారీ పద్ధతులను నేర్పడం ద్వారా వారి మానసిక వికాసానికి తోడ్పడుతుందని ఆమె పేర్కొన్నారు. పోషకాహారం విషయంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషణ కలిగిన వంటకాలను చేయడం ద్వారా కుటుంబాలు ఆరోగ్యవంతంగా ఉండవచ్చని సూచించారు. పల్లిపట్టి, నువ్వుల ఉండలు, మునగాకు పకోడీ, పాలకూర పకోడీ తదితర వంటకాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ యానాల రాజేష్, అంగన్వాడీ టీచర్లు పోకల వెంకమ్మ, అమరారపు సత్యవతి, జంగం అనిత, ఆయా గోవిందమ్మ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు, ప్రీ-స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

## 26న ఛలో హుజూర్నగర్ లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ

### గరిడేపల్లి మండల జేఏసీ పిలుపు

**అక్షర విజేత గరిడేపల్లి :** ఈనెల 26వ తేదీన జరగబోయే లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీని విజయవంతం చేయాలని గరిడేపల్లి మండల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీ కోసం గరిడేపల్లి మండలంనుంచి వందల సంఖ్యలో బయలుదేరేందుకు సన్నద్ధం కావాలని వారు సూచించారు. జాతి కోసం, భవిష్యత్తు తరాల కోసం ఒక్క రోజు సమయం కేటాయించి ర్యాలీలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. మన అస్తిత్వం, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వారు పేర్కొన్నారు. ఈ పిలుపులో లంబాడా విద్యార్థి నాయకులు, ఉద్యోగ సంఘ నాయకులు, మహిళా నాయకులు, అన్ని కుల సంఘాల ప్రతినిధులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. "జై లంబాడా %-% జై సేవాలాల్ మహారాజ్" నినాదాలతో ర్యాలీకి హాజరవ్వాలని కోరారు. ఈ సందర్భంగా లంబాడా జేఏసీ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు గుగులోతు కృష్ణ నాయక్, బానోతు వీటి నాయక్, గుగులోతు నాగరాజు నాయక్, బానోతు శ్రీను నాయక్, గుగులోతు బాబు నాయక్, బానోతు సైదా నాయక్ (మీసాల), బానోతు వెంకటేశ్వర్లు నాయక్, బానోతు రాములు నాయక్, బానోతు జయరాం నాయక్, బానోతు రమేష్ నాయక్, గుగులోతు రామకోటి నాయక్, గుగులోతు శంకర్ నాయక్, గుగులోతు నరేందర్ నాయక్, వాంకుడోత్ బిక్షం నాయక్, గుగులోతు వెంకటేశ్వర నాయక్, బానోత్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న దర్శనానికి వికలాంగులకు తప్పని తిప్పలు





**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దర్శనానికి వచ్చే వికలాంగులకు ఆలయ అధికారులు సరియైన ఏర్పాట్లు చేయకపోవడంతో వికలాంగులకు తిప్పలు తప్పడం లేదు,వాహనాల రద్దీని తగ్గించడానికి ఆలయ ఈవో శ్రీకాంత్ రావు వాహన పూజ మండపం వద్ద గేటు ఏర్పాటు చేశారు.అంజన్న దర్శనానికి వచ్చిన ఓ కుటుంబం వృద్ధ భక్తురాలి కోసం వీల్ చైర్ తెప్పించి తీసుకువెళ్లి ప్రయత్నం చేయగా గేటు తాళం చెవి లభించకపోవడంతో నలుగురి సహాయంతో గేటు అవుతలికి తీసుకువెళ్లి వీల్ చైర్ ద్వారా స్వామివారి దర్శనానికి తీసుకువెళ్లారు. వృద్ధులకు, వికలాంగులకు, నడవలేని భక్తులకు మాత్రం తిప్పలు తప్పట్లేదు.ఆలయ అధికారులపై ఆలయ ఈవో పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆ కుటుంబ సభ్యులు అంజన్న దర్శనానికి వెళ్లారు.

## అక్షర విజేత ఎఫెక్ట్: అక్షర విజేత కథనానికి స్పందన



మూతపడ్డ రేవల్లి పశువైద్యశాల, స్పందించిన అధికారులు





### ఎట్టి కేలకు తెరుచుకున్న రేవల్లి పశు వైద్యశాల

**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్:** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలోని మూతపడ్డ పశు వైద్యశాల అనే శీర్షిక అక్షర విజేత పత్రికలో ప్రచురీచించిన విషయం అందరికీ తెలిసినదే ఈ కథనానికి అధికారులు స్పందించి తాత్కాలిక సిబ్బందిని కేటాయించారు. అదేవిధంగా మంగళవారం తాత్కాలిక సిబ్బందిని కేటాయించి పశు వైద్యశాలను యధావిధిగా నడిచేటట్లు గొర్లు, మేకలు, పశువులు కు మొదలైన వాటికి వైద్య చికిత్సలు అందిస్తున్నారు. మూతపడ్డ పశు వైద్యశాల ను యధావిధిగా నడిపించేలా వార్త రాసిన అక్షర విజేతకు మండల ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మూగజీవాల పట్ల ఎల్లవేళలా వైద్యం చేస్తూ రైతులకు అందుబాటులో ఉండాలని ప్రజలు రైతులు కోరుతున్నారు.

## 26న లంబాడీల బేరి సభను అడ్డుకుంటాం

### కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద చల్లడం ఏమాత్రం సరికాదు

### లంబాడీల బేరి సభ కాదు బిఆర్ఎస్ పార్టీలో లంబాడోళ్ళు ఓడించిన ఆత్మగౌరవం సభ

### మాజీ ప్రధాని ఇందిరా గాంధీ షెడ్యూల్ ట్రైబ్ లో ఎస్టీలుగా గుర్తించిన ఘనత కాంగ్రెస్ పార్టీది

### వనపర్తి జిల్లా సేవాలాల్ సేన అధ్యక్షులు తిరుపతి నాయక్



**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్:** గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మెడికల్ కాలేజీ అలాగే కలెక్టర్ కార్యాలయం కోసం బంజారా బిడ్డల భూములను తీసుకొని 200 ఎకరాలు మాయ చేసిన రాజకీయ ద్రోహులు బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు మళ్లీ గొండోళ్లు కోయ సోదరులకు మా మధ్యలో కావాలని చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తా ఉన్నారు. గతంలో బిఆర్ఎస్ నాయకులు అదే సోయం బాబురావు ఎంపీగా ఉన్నప్పుడు తనతో హైకోర్టులో సుప్రీంకోర్టులో కేసును దాఖలు చేసిన మూర?త్వపు బుద్ధి బీఆర్ఎస్ నాయకులకి ఎప్పుడు ఏదో ప్రజాపాలనలో కొంతైనా బంజారా వాళ్లకు మేలు చేస్తున్న ఈ ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద చల్లడం ఏమాత్రం సరికాదు కావాలని రెచ్చగొడుతూ అ రాజకీయ సౌలభ్యం కోసం వాళ్ళ ఎత్తుగడల కోసం ఇలాంటి కుట్రలు చేసి అమాయకమైన బంజారా గిరిజన సోదరులకు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే సేవాలాల్ సేన నుండి ఆ బహిరంగ సభను అడ్డుకుంటాం ఖబర్దార్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తన రాజకీయ సౌలభ్యం కోసం గిరిజనులను ఏరకంగా వాడుకోవడం సిగ్గుచేటు తెల్ల వెంకటరావు మీ పార్టీ వాడే మరప్పుడు ఏం చేశారు. ఇప్పుడు మళ్లీ స్వయంబాబును తెల్ల వెంకటరావును కాంగ్రెస్ పార్టీలో చేర్పించి ఇలాంటి కుట్రలు చేయిస్తున్న మీ వంకర బుద్ధి ప్రజలకు తెలుసు ఇటువంటి నీచపు రాజకీయం మానుకోవాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు తిరుపతి నాయక్ హెచ్చరిస్తూనాము. అదేవిధంగా గతంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ షెడ్యూల్ ట్రైబ్ లో మాకు ఆ రోజే 36 తెగలను కలుపుకొని ఎస్టీ జాబితాల కింద ఎస్టీలుగా గుర్తించిన ఘనత కాంగ్రెస్ పార్టీది ఇప్పటికీ మాకు రిజర్వేషన్ ఇచ్చి 50 సంవత్సరాల అయినప్పటికీ మరి మేము ఇందిరా గాంధీకి కాంగ్రెస్ పార్టీకి రుణపడే ఉన్నాం. అలాంటిది రాజకీయ సౌలభ్యం కోసం కొంతమంది రాజకీయ నాయకులు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టడమే మా ముఖ్య లక్ష్యం అదే పెద్దగూడెం తండా లంబాడి సోదరి చనిపోతే ఆరోజు గుర్తుకు రాలేదా బిఆర్ఎస్ నాయకులకు ఇది కరెక్ట్ కాదు మీరు తప్పు దోవ పట్టించడానికిప్రయత్నిస్తున్నారు. దీనికి తీవ్రంగా ఖండిస్తున్నాము సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు తిరుపతి నాయక్.

## ఆ ఎస్ హెచ్ వో రూటే సపరేటు



### దందాలు చేసే వారే దళారులు

### స్టేషన్ లో సెటిల్ మెంట్ లకు వారే కేరాఫ్

### అసాంఘిక కార్యక్రమాల నిర్వాహకుల నుంచి వసూళ్ళు

### చేతికి మట్టిఅంటకుండా నెలవారి మామూళ్ళు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లాకు ఎగువ భాగాన ఉన్న ఆ పోలీస్ స్టేషన్ పేరు చెబితేనే సివిల్ పంచాయితీలకు, ఇల్లీగల్ దందా నిర్వాహకులకు స్వర్గదామం. ఎందుకంటే ఆ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ వో వారితోనే సెటిల్ మెంట్లు చేయడం ఆయనకు వెన్నుతో పెట్టిన విద్య. సర్కిల్ కార్యాలయంకు అడుగుల దూరంలోనే స్టేషన్ ఉన్నప్పటికీ ఆయన కనుసన్నుల్లో లేకుండా జరుగని దందా లేదు . . . జరుగని ఇల్లీగల్ పనులు కావు. అందరూ పోలీసు అధికారులు ఒక తీరు అయితే తాను ఒకతీరు అన్న చందంగా వ్యవహరించడం ఆయనకు పరిపాటి. ఎవరైనా తనను కదిపితే చాలు తాను నీతివంతుడునని, పెద్ద పెద్ద వారినే వదలలేదని ఊకదంపుడు ఉపన్యాసాలకు ఆయనే కేరాఫ్ అడ్రస్. ఆయన చెబుతున్న మాటలకు, చేస్తున్న పనులకు పొంతన ఉండదని పోలీస్ స్టేషన్ లో ఎవరిని అడిగినా చెబుతారు. పేరుకు అధికారులున్నా రాత్రి విధులు నిర్వహించే ఏఎస్సైలు లేదా పెట్రో కారు నడిపే హోంగార్డుతోనే వ్యవహారం నడుపడం ఆసార్ కు తెలిసినట్లు మరెవ్వరికి తెలియదేమో. ఎందుకంటే ఇటీవల కాలంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఆ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన పరిణామాలు ఇల్లీగల్ దందాలు, అసాంఘిక కార్యక్రమాలను చూసి అధికారులే నివ్వెరపోయారు. నిజామాబాద్ జిల్లా కేంద్రానికి విసిరేసినట్లుగా దశాబ్ద కాలం క్రితం ఏర్పడిన ఆ పోలీస్ స్టేషన్ వివాదాస్పద పీఎస్ గా రికార్డులకెక్కుతుంది. అంతగా ఆదాయం లేని పోలీస్ స్టేషన్ గా పేరున్న ఆ ఠాణాను ఆ సార్ ఆదాయ వనరుగా మార్చారు. ఇటీవల నిజామాబాద్ సీసీఎస్ అధికారులు గత ఐదు సంవత్సరాలుగా జరుగుతున్న వ్యభిచార దందాపై రైడ్ చేస్తే తనకు విషయం తెలియదని చెప్పి జారుకోవడం ఆయనకే చెల్లింది. అయితే రైడ్ చేసింది సీపీ ఆదేశాల మేరకైనా కేసు నమోదు, విచారణ సదరు ఎస్ హెచ్ వోకే అధికారం ఉండగా బాధ్యుల నుంచి లకారం వసూళ్ళు చేశారని అంతా కోడైకూస్తోంది. ఆ స్టేషన్ మీదుగా అర్ధరాత్రి పాత కోటగిరి మండలం నుంచి జరిగే ఇసుక దందా నిర్వాహకుల నుంచి టిప్పర్ కు రూ.8 వేలు వసూల్ చేసిన ఘనత సారే దక్కించుకున్నారు. ఇసుక దందా నిర్వహించే నిర్వాహకుల వద్ద నెలవారీగా మామూళ్ళు వసూల్ చేశారు. పోలీస్ స్టేషన్ కు సమీపంలో ఉన్న కాలనీలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు బెల్టు షాప్ లు నిర్వహిస్తున్నారు. సారా కాసీ అమ్ముతారని పేరు గడించిన వారే ఫాస్ట్ ఫుడ్ సెంటర్ వద్ద పేకాటను నిర్వహిస్తారని నానుడి. ఈ దందాను నిర్వహించే నిర్వాహకుల ద్వారానే పోలీస్ స్టేషన్ లో సెటిల్ మెంట్లు నిర్వహించి నిర్వహిస్తున్నారని కాలనీ అంతా నిర్వాహకులు చాటింపు వేసి చెప్పుకునే పరిస్థితి నెలకొంది. సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలో బెట్టింగ్ ఐడి నిర్వాహకులతో సార్ మిలాఖత్ అయ్యారని, సామాజిక వర్గం పేరు చెప్పి దోస్తానా చేస్తున్నారని ఆరోపణలున్నాయి. ఐడి నిర్వహించే వారినే స్టేషన్ కు రప్పించి రాచమర్యాదలతో వారు చెప్పిన వారిపై కేసులు, లేకపోతే వసూళ్ళు అనే ప్రచారం జోరుగా సాగుతుంది. స్థానిక కాలనీల్లో చోటామోటా లీడర్లను స్టేషన్ కు పిలిచి వారిచేతనే ఆయా కాలనీల్లోని సివిల్ పంచాయితీలను, క్రిమినల్ కేసులు అవుతాయని బెదిరించి వసూల్ చేస్తారన్న ఆరోపణలు లేకపోలేదు. స్థానికంగా రేషన్ దందా నిర్వాహకుల వద్ద, మట్కా, గంజాయి దందా చేసే వారి నుంచి కూడా ప్రతినెల మామూళ్ళు వసూల్ జరుగుతుందని అందుకే తమపై కేసులు ఉండవని వారే బల్లగుద్ది ప్రచారం చేస్తున్నారు.

## ఎస్ఎన్‌డిపి నాలా రెండవ దశ పనులు త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలి



మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి









**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ, 5వ డివిజన్‌లలో వినాయక హిల్స్, నవార్ యాదిరెడ్డి కాలనీ, సౌభాగ్యలక్ష్మీ కాలనీల్లో పర్యటించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, స్థానిక సమస్యలను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ గతంలో మాజీ ముఖ్యమంత్రి, వర్షాలు వస్తున్నాయి అంటే సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని రంగాలను అలర్ట్ చేసేవారు కానీ ఇప్పుడున్న ముఖ్యమంత్రి ఎలాంటి అవగాహన లేకుండా పరిపాలిస్తున్నారని. "గతంలో వర్షం వస్తే చాలు కాలనీలు ముంపుకు గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు, ఆధ్వర్యంలో కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి ఎస్ఎన్‌డిపి నాలా పనుల మొదటి దశ విజయవంతంగా పూర్తి చేశారు. అయితే, రెండవ దశ పనులు నిధుల నిలిపివేసిన కారణంగా ఇట్టి పనులు నిలిచిపోవడం వల్ల మళ్లీ ప్రజలు ముంపు సమస్యలను ఎదుర్కొంటున్నారు" అని పేర్కొన్నారు."ఎటువంటి ఆటంకం లేకుండా రెండవ దశ పనులు త్వరితగతిన ప్రారంభించి, సమయానికి పూర్తి చేస్తేనే ప్రజలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. అంతేకాకుండా ఇప్పటికే పూర్తి చేసిన నాలాల్లో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోతున్నందున వాటిని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తే సమస్యలు తలెత్తవు" అని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కమిషనర్ నాగమణి, డి.ఈ., ఏ.ఈ., బిఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, పెద్దబావి ఆనంద్ రెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాసరెడ్డి, ముత్యాల కృష్ణ, ఏనుగు రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సంస్థ రాష్ట్ర డైరెక్టర్ మునస్వామికు ఘన సన్మానం



**అక్షరవిజేత ,రామకుప్పం: :** రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గా నియమితులైన రామకుప్పం మండలం మాజీ జడ్పిటిసి సభ్యుడు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ విభాగం ఉపాధ్యక్షుడు మునస్వామి ను గొరివిమాకులపల్లి పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామకుప్పం సింగల్ విండో చైర్మన్, మాజీ సర్పంచ్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కేకు కత్తిరించి మునస్వామికు పూలమాలలు వేసి దృశ్యాలవులతో సన్మానించారు. ఈ సందర్భంగా మునస్వామి మాట్లాడుతూ మండల మరియు నియోజకవర్గ పార్టీ పెద్దలు మరియు పార్టీ కుటుంబ సభ్యుల సహాయ సహకారాలతో ఈ పదవి రావడానికి కారణమైందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు కుప్పం నియోజకవర్గం పెద్దలు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉపాధ్యక్షుడు, కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పిఎస్ మునిరత్నం మరియు పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు మార్గదర్శకంలో నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి మరియు రాష్ట్రవ్యాప్తంగా గల గ్రంథాలయాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు రామిరెడ్డి, ముఖ్య నేతలు కుమార్ స్వామి, బాబు సబ్, అబన్న ,వెంకటరెడ్డి, వేణుగోపాల్, మురుగేష్ పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీ నలుగురికి గాయాలు



**అక్షర విజేత:చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని రేకొండ చిగురుమామిడి గ్రామాల శివారులో రెండు బైకులు ఢీకొని నలుగురికి గాయపడ్డారు.గాయపడ్డ వారిని 108 లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి స్థానికులు తరించారు.వివరాల్లోకి వెళితే రేకొండ గ్రామానికి చెందిన గోపగోని తిరుపతి గౌడ్ చిగురుమామిడి మండల కేంద్రంలో టీ కొట్టు నడిపించుకుంటూ జీవనోపాధి కొనసాగిస్తున్నాడు రేకొండ నుండి తిరుపతి అతని భార్య ఇరువురు టూ వీలర్ పై చిగురుమామిడికి వెళ్తుండగా రేకొండ గ్రామానికి చెందిన గడ్డం అనీల్ అతని భార్య చిగురుమామిడి నుండి రేకొండకు వస్తుండగా, వీరి ఇరువురి బైకులు ఒకరికొకరు డికొన్నాయి . పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కొండగట్టు సెక్యూరిటీ సిబ్బంది తో పెయింటింగ్ పనులు





**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో విధులు నిర్వర్తిస్తున్న ప్రైవేట్ ఏజెన్సీ కి చెందిన కొందరు సెక్యూరిటీ సిబ్బంది చేయాల్సిన విధులు పక్కన పెట్టేసి టెంపరరీగా ఏర్పాటు చేసే ఐరన్ పార్టిషన్ కౌంటర్ కు రంగులు వేశారు.ఆలయంలో పటిష్ట బందోబస్తు భక్తుల భద్రతతో పాటు ఆలయ రక్షణ కోసం పోలీసు సిబ్బందితోపాటు ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా నియమించబడిన సెక్యూరిటీ సిబ్బందిని,అధికారుల అజమాయిషి కారణంగానే సెక్యూరిటీ సిబ్బందితో పెయింటింగ్ పనులు,అర్చకులకు,ఉన్నతాధికారులకు ప్రతి రోజు టీ,కాఫీలు,టిఫిన్లు తీసుకురావడం వంటి వ్యక్తిగత పనులకు ఉపయోగిస్తున్నట్లుగా విమర్శలు ఉన్నాయి.

## శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో శ్రీ గాయత్రి అమ్మవారి మహా యజ్ఞం

**అక్షర విజేత, దేవరకొండ :** శ్రీశ్రీశ్రీ దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలలో రెండవరోజు తేదీ సందర్భంగా మంగళవారం ఉదయం 9 గంటలకు శ్రీ గాయత్రి మాత అమ్మవారి మహా యజ్ఞం నిర్వహించడం జరిగింది అనంతరం గాయత్రి మాత అమ్మవారికి పూజలు, అభిషేకంలు, సహస్ర నామ కుంకుమార్చన పూజలు, చాలా ఘనంగా వేదమంత్రాలతో నిర్వహించడం జరిగింది అనంతరం భక్తులందరూ తీర్థప్రసాదాలు మహా ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృప పాత్రులైనారు. ఈ కార్యక్రమంలో పాల్గొనీ విజయవంతం చేసిన భక్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## తర్వాత చూద్దాంలే అనుకుంటే





టైమ్‌పాస్‌కి మాత్రమే కాకుండా అన్ని అవసరాలకు తగిన కంటెంట్‌ని యూట్యూబ్‌లో నిత్యం చూస్తుంటాం. కానీ, కొన్నిసార్లు చూడటానికి టైమ్ ఉండదు. అలాంటప్పుడు ఏం చేస్తారు? ఆయా వీడియోలను లింక్‌లను కాపీ చేసి విండోస్ ఉన్న స్టిక్కీ నోట్స్‌లోనో.. మరెక్కడైనా సేవ్ చేసి పెట్టుకుంటున్నారా? అంత కష్టపడక్కర్లేదు. యూట్యూబ్ ప్రత్యేకంగా 'వాచ్ లేటర్' అనే ఫీచర్‌ను అందిస్తున్నది. చాలామంది పెద్దగా గమనించరు. దీంతో చాలా సులభంగా వీడియోలను బుక్ మార్క్ చేసి పెట్టుకోవచ్చు. డెస్క్‌టాప్ లేదా మొబైల్ యాప్‌లో ఈ ఫీచర్‌ను సులభంగా ఉపయోగించవచ్చు. సేవ్ చేయాలనుకున్న వీడియోను ఓపెన్ చేసిన తర్వాత కనిపించే మూడు చుక్కల ఐకాన్ (మెనూ)పై క్లిక్ చేసి 'సేవ్ టు ప్లేలిస్ట్' ఆప్షన్‌ను ఎంచుకోవాలి. అక్కడ 'వాచ్ లేటర్ చెక్ బాక్స్‌ను ట్యాప్ చేయడం ద్వారా ఆ వీడియోను సేవ్ చేసుకోవచ్చు. ఇలాగే, మొబైల్ యాప్‌లో కూడా 'సేవ్' బటన్ ట్యాప్ చేసి 'వాచ్ లేటర్' ఎంపిక చేయడం ద్వారా వీడియోలు జాబితాలో చేరతాయి. ఇలా సేవ్ చేసిన వీడియోలను 'వాచ్ లేటర్' ప్లేలిస్ట్‌లో చూసేందుకు డెస్క్‌టాప్‌లో ఎడమవైపు ఉన్న హ్యాంబర్గర్ మెనూలో 'వాచ్ లేటర్' ఆప్షన్‌ను ఎంచుకోవచ్చు. మొబైల్ యాప్‌లో, హోంపేజీలో కింద ఉన్న లైబ్రరీ ట్యాబ్ ద్వారా 'వాచ్ లేటర్' ప్లేలిస్ట్‌కు చేరుకోవచ్చు. ఈ ఫీచర్ ద్వారా వినియోగదారులకు వీడియోల లింక్‌ను కాపీ చేసి భద్రపర్చుకోవాల్సిన అవసరం ఉండదు.

## చైనాలో మరో మహమ్మారి హెచ్‌ఎంపీవీ లక్షణాలు, నివారణ చర్యలు ఇవే




ఐదేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారికి పుట్టినిల్లుగా చెప్పుకునే చైనాలో ఇప్పుడు మరో వైరస్ వ్యాప్తి కలవరానికి గురిచేస్తోంది. ప్రస్తుతం అక్కడ హ్యూమన్ మెటాప్న్యూమోవైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందిందని, కొవిడ్ వెలుగులోకి వచ్చిన సరిగ్గా ఐదేండ్ల తర్వాత మరో ప్రమాదకర వైరస్ వ్యాప్తి చెందుతున్నదని స్థానిక, సామాజిక మాధ్యమాల్లో వార్తలు వస్తున్నాయి. ఈ వైరస్ బారినపడి అక్కడి ప్రజలు పెద్ద ఎత్తున ఆసుపత్రుల్లో చేరుతున్నట్లు సమాచారం. హెచ్‌ఎమ్‌పీవీతోపాటు ఇన్‌ఫ్లూయెంజా ఏ, మైకోప్లాస్మా, నిమోనియా, కొవిడ్ -19 వైరస్‌లు కూడా వ్యాప్తి చెందుతున్నట్లు తెలిసింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఆ దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ ప్రకటించినట్లు పలువురు నెటిజన్లు పేర్కొంటున్నారు. అయితే, దీనిపై స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో ఈ కొత్త వైరస్ లక్షణాలు, ఎలా వ్యాపిస్తుంది, నివారణ చర్యలు వంటి విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం. ఈ వైరస్ సోకిన వారిలో కొవిడ్ తరహా లక్షణాలే కనిపిస్తాయని తెలిసింది. దగ్గు, జ్వరం, ముక్కు రంధ్రాలు మూసుకుపోవడం.

## తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డికి











### తాండూర్ నియోజకవర్గం నుండి నాయకులు అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు

### తాండూర్ జిల్లా ఆస్పత్రిలో బిడ్కర్ రఘు ఆధ్వర్యంలో యువకుల రక్తదాన శిబిరం

**అక్షర విజేత తాండూరు :** తెలంగాణ చీఫ్ విప్, మాజీ మంత్రి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. మంగళవారం హైదరాబాద్‌లో మహేందర్ రెడ్డి నివాసంలో ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తాండూర్ నియోజవర్గం చెందిన నాయకులు అభిమానులు ఆయన నివాసంలోటిపీపీసి ప్రచార కోఆర్డినేటర్ కర్ణం పురుషోత్తం రావు మహేందర్ రెడ్డికి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మాజీ చైర్మన్ విశ్వనాథ్ గౌడ్ మహేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. యువ నాయకులు కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తాండూర్ పట్టణంలోని జిల్లా ఆస్పత్రిలో యువనాయకులు బిడ్కర్ రఘు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు తెలంగాణ చీఫ్ విప్, మాజీ మంత్రి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తాండూర్ పట్టణంలోని జన్మదినాన్ని పురస్కరించుకొని తాండూర్ పట్టణ జిల్లా ఆస్పత్రిలో యువనాయకులు బిడ్కర్ రఘు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. దాదాపు 26 మంది యువకులు పాల్గొని రక్తదానం చేశారు అనంతరం ఆసుపత్రిలోని రోగులకు, బంధువులకు అల్పహారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పరిమళ, అబ్దుల్ ఖవి, భగవాన్, పునీత్ కుమార్, శివానంద్, సంకేత్, సిద్ధు, ఆనంద్ గౌడ్, మణికంఠ శ్రీనివాస్, కాంతు, రజక క్రిష్ణ, నర్సింహా, మెట్లి వెంకట్, యువకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బిడ్కర్ రఘు, పలువురు నేతలు హైదరాబాద్‌లో మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మహేందర్ రెడ్డిని గజమాలతో సత్కరించి.. ఫోటో జ్ఞాపికను అందజేసి జేజేలు పలిశారు.

# జాయ సేనాపతి

జరిగిన కథ : అది మువ్వ మరణించిన రోజు. ఆ విషాదాన్ని తట్టుకుంటూనే తలగడదీవి చేరాడు జాయపుడు. పృథ్వీశ్వరుడు ద్వారంవద్దే నిలిచి.. అనుమకొండ నుంచి వచ్చిన లేఖను చూపాడు. అసలే మువ్వ మరణంతో దిమ్మెరబోయిన జాయచోడుడు.. ఇక క్షణం ఆగలేదు. విక్రమతో కలిసి గిరుక్కున వెనుదిరిగాడు. చీకట్లో అలా అలా.. నడిచి నడిచి ఊర్లు దాటారు. అప్పుడు వినిపించింది.. డప్పు చప్పుడు. అది సూరప్పడి డప్పు. ఇక్కడెక్కడో.. ఏ ఊరు ఇది?! ఇక్కడున్నాడేమిటి? ఆవలగా మిణుకుమిణుకు అంటున్న దీపాల కదలికలు. కాస్త అవతలగా కృష్ణమ్మ నిద్రలో గురక లాంటి మెలమెల్లని గలగలలు. నడుస్తూనే చుట్టూ పరికిస్తూనే ఆ డప్పుశబ్దం వైపుగా నడిచాడు. దగ్గరయ్యాక సూరపను గుర్తించి.. ఆశ్చర్యంగా నిలబడిపోయాడు. అది ఓ పంచములవాడ పొలిమేరలోని తాడితోపు. ఓ తాడిచెట్టు కింద కూర్చుని ఉన్నాడు సూరప. ఒంటిపై వస్త్రం లేదు. కేవలం మొలకు ఓ గోచిగుడ్డ. ఆ దట్టమైన చీకటిలో ఒంటరిగా చెట్టుకు జారగిలబడి అత్యంత విషాద

### రాగాలను వాయిస్తున్నాడు మంద్రంగా..

ఇద్దరూ ఒక్కసారే ఒకరినొకరు చూసుకున్నారు. చటుక్కున లేచి నిలబడ్డాడు సూరప. "దేవరా దండాలు! సావీ దండాలు! ఈ యదవ ఈడ ఉండాడని వచ్చారా దేవరా!" ఘొల్లుమన్నాడు. జాయచోడుడు వెలనాడు విడిచి వెళ్లిపోతున్నాడని అతనికి తెలియదు కదా! "నువ్వేమిటి.. ఇక్కడ?? సరే సరే అసలు సంగతి చెప్పు.. అనుమకొండ వెళ్లావా? రాజాస్థానానికి వెళ్లావా? నాలేఖ చూపావా? రాజాస్థానంలో డప్పుప్రదర్శన చేశావా? పెద్దలంతా ఏమన్నారు? మెచ్చుకున్నారా? బావగారు.. అదే మహామండలేశ్వరులు నీ కళను విని ఏమన్నారు..?"ప్రశ్నల వర్షం. దేనికీ జవాబు చెప్పలేనట్లు జాయపుని పాదాలవద్ద కుప్పకూలిపోయి.. ముఖాన్ని చేతులతో కప్పుకొని కుళ్లికుళ్లి ఏడవసాగాడు. ద్రాన్పడిపోయాడు జాయపుడు. శుభవార్త కాదు.. ఏదో ఘోరం జరిగినట్లుంది. లేపి భుజాన చేయివేసి లాలనగా అడిగాడు. "ఏమైంది.. చెప్పు. దేనికైనా.. ఏ మాట వినడానికైనా సిద్ధపడి ఉన్నాను. చెప్పు చెప్పు.." చెప్పలేనట్లు మరికాసేపు ఏడ్చి తెప్పరిల్లి లేచి మళ్లీ జాయపుని పాదాలవద్ద కూలబడి చెప్పాడు. "తమరి లేఖ సూసి నన్ను సాదరంగా రానిచ్చారు. కళామండపమంట. ఆడ.. పెద్దోళ్ల ముందు నేను డప్పు వాయిస్తన్నాను. మీమీద గురితో నన్ను వాయించమన్నారు కానీ.. ఆళ్లంతా నన్ను రోతగా చూస్తన్నారు. నన్ను, నా డప్పువాదనను ఏమాత్రం ఒప్పుకొనే ధోరణి ఆళ్ల ముఖాల్లో కనపడ్డంలేదు. ఇష్టంలేనట్టు.. అసలు ఆళ్లకు సంగీతమే తెలియనట్లు కూకున్నారు. నన్ను గౌరవించడం సంగతి దేవుడెరుగు.. అసలు ఇనడమే లేదు. నాలో ధైర్యం తగ్గిపోతాంది. డప్పు శ్రుతి తప్పుతాంది. సరిగ్గా అప్పుడే ఆ దేవుడు.. ఆ పెద్దాయన లోపలికొచ్చారు. ఆయన యంట వచ్చినోళ్ల పొగడ్తలతో డప్పు ఆపేశాను. అప్పుడే ఎవురో నా కాడికొచ్చి.. 'కాసేపు నీ డప్పు ఆపరా మాదిగ యధవా! శవాల ముందు వాయించే డప్పు.. రాజనగరిలో మహామండలేశ్వరుల ముందు.. మాబోటి మహావిద్వాంసుల ముందు వాయిస్తావా!? ఎంత ధైర్నం.. సావడానికే ఇక్కడికి వచ్చావ్. ఆపెహే!' అన్నాడు. అట్టాంటోళ్లు సాధారణంగా నా బోటోడితో మాట్టడానికే వొప్పుకోరు. అట్టాంటిది.."

### "సరే సరే.. ఆయన.. మహామండలేశ్వరులు..

వారేమన్నారు??". జాయపునిలో ఆశ్చర్యం, దిగ్భ్రమ కలసిన అసహన కెరటాలు ఉవ్వెత్తున లేస్తున్నాయి. "ఆ సావి దేవుడు మారాజా! కానీ, ఆ దేవుడుగోరు కూడా నన్ను కనికరించలేదు. పొమ్మన్నాడు.. 'బయటకు పో.. ఇది రాజాస్థానం. ఇక్కడ గొప్పగొప్ప విధ్వాంసులకే గౌరవం. డప్పు ఇక్కడ వాయించడానికి సరిపోదు. చాటింపుకు, శవాల కాడ వాయించుకో.. పోపో!' అన్నారు సావి.." ఖంగుతిన్నట్లు కొయ్యబారిపోయాడు జాయపుడు. బోరున విలపిస్తున్నాడు సూరప. మళ్లీ చావుదెబ్బ. గొడ్డలితో గుండెపై నరికారు. నరికింది ఎవరోకాదు. బావగారు! అంటే సాక్షాత్తూ దేవుడు!! విక్రమపై వాలిపోయాడు జాయపుడు. అప్పుడు తడిశాయి కళ్లు. తొలిసారి.. బావగారిపై.. నమ్ముకున్న దేవుడే అవమానించినట్లు.. కోపంతో శరీరం వణికింది.

సూరప డప్పు తీసుకుని మెల్లగా వాయించసాగాడు.

చివ్వున కదిలి భుజానున్న ఉత్తరీయం నడుముకు కట్టుకుని స్థానకం తీసుకుని కాలు కదిలించాడు. తలపైకెత్తి రుద్రదేవునికి నమస్కరించి కాలు కదిలించాడు. జాయపుని శరీరభాష గుర్తించిన సూరప నిలబడి ఆయన నృత్త కదలికలకు అనుగుణంగా డప్పు వాయించసాగాడు. ఇద్దరు కళాకారులు తీవ్ర అవమానభారంతో, దుఃఖ భాజమైన మనస్సుతో, విషాద హృదయాన్ని రసావిష్కరణ జరిపితే.. ఆ నృత్తం, తదనుగుణమైన డప్పువిన్యాసం ఎలా ఉంటుందో ఆ అర్ధరాత్రి కటికచీకటిలో.. పైన చంద్రుడు, దగ్గరగా కృష్ణమ్మ, ఆవలగా సముద్రుడు మౌనంగా సజలనయనాలతో వీక్షించారు. ఆ అద్భుత విషాద తాండవ నృత్తవిన్యాసాలకు ఆ రుద్రదేవుడే స్పందించాడా అన్నట్లు అప్పటికప్పుడే చిన్నపాటి వర్షం ఇద్దరినీ తడిపిపోయింది. ఆ వర్షంలో ఆ అలా డప్పు మోగుతూనే ఉంది.. గజ్జెలు లేని పాదాలు తాండవ నృత్తమాడుతూనే ఉన్నాయి. ఆడిఆడి వర్షంలో తడిసి తడిసి అక్కడే కుప్పకూలిపోయాడు జాయపుడు.

### 'ఎంత అవమానం చేశారు బావగారూ!'..

అయితే, గణపతిదేవునితో తను చెప్పమన్న ఒక్కమాట సూరప్పడు చెప్పలేదని జాయపునికి తెలియదు. మర్నాడు ఉదయానికి మొదటి రాజసత్రం వద్దకు చేరాడు జాయపుడు. ధనదుపురానికి, అనుమకొండకు మధ్య పాతిక రాజసత్రాలున్నాయి. అవి కాకతీయ రాజవంశాల వారికి మాత్రమే పరిమితం. చిందరవందరగా ఉన్న తలకట్టు.. అసహ్యంగా పెరిగిన గడ్డం.. బురదలో నృత్తం తొక్కాడేమో.. మట్టి కొట్టుకుపోయిన కంచుకం, పంచె, ఉష్ణీషం.. మొత్తంగా పరమ అసహ్యంగా ఉన్న జాయపుణ్ని చూసి.. రాజసత్రం నిర్వాహకుడు జాలయ అలా ఉండిపోయాడు.

### జాలయ ముఖకవళికలు గుర్తించిన జాయపుడు..

"కాస్త విశ్రాంతి తీసుకుంటాను. మంగళవాడిని పిలిపించు.." అంటూనే తల్పంపై వాలిపోయాడు. క్షౌర సంస్కారంతో కాస్త ఊపిరి తీసుకుని తిరిగి బయల్దేరుతున్న జాయపునితో అన్నాడు జాలయ.. "పై సత్రంవద్దకు తమరికి కొత్తదుస్తులు సిద్ధం చెయ్యమని వార్త పంపాను దేవరా.." తిరిగి చూసి ఆప్యాయంగా నవ్వి విక్రమను అధిరోహించాడు. మరి నాలుగురోజుల తర్వాత అనుమకొండ చేరాడు. అప్పటికి గూడుకట్టుకున్న విషాదం గుమ్మనంగా లోలోన ఘనీభవించింది. ప్రదేశం మారడంతో కాస్త వాన వెలసినట్లు తెరిపిన పడినట్లయ్యింది. సైనిక స్వాగతంతో మరికాస్త తేరుకున్నాడు. పుర నివాసం. మర్నాడు తన పురనివాసం ముందు నిలబడి మొత్తంగా పైనుంచి కిందికి చూసుకున్నాడు. దాని కింది భాగమంతా వెలనాడు మండలేశ్వరుని కార్యాలయం. ఈ మధ్యకాలంలో వెలనాడు మండలాధికారుల కార్యకలాపాలు ఎక్కువకావడంతో మరిన్ని నియోగాలు వచ్చాయి. కానీ, మొదటి అంతర్వులో అతని నివాసం మాత్రం అలాగే ఉంచారు. అంతా తిరిగి చూసుకున్నాడు. తర్వాత రాజప్రాసాదం, నియోగాలు, రాజనగరి.. అంతా తిరిగాడు. రాజప్రాసాదపు రూపురేఖలు మారాయి. రాజనగరిలో కూడా ఎంతో మార్పు.. వీధులు చూస్తూ ఆ ఇల్లు.. గతంలో ఇంద్రాణి వాళ్ల ఇల్లు ఉన్న వీధిలోకి మళ్లబోతూ ఆగి మరోవైపు వెళ్లాడు. ఎదురొచ్చిన వారంతా కొత్తగా కనిపిస్తున్నారు. ఒక్కరో ఇద్దరో పాతవాళ్లు. వాళ్లు కూడా కుశలప్రశ్నలు వేశారు వాళ్ల ధోరణిలో. "జాయసేనానీ.. ఏమిటి.. వెలనాడు వెళ్లాక కాస్త ఒళ్లు చేశారే?!". "కాస్త ముదురు తేలారు.." అంటూ జాయపుణ్ని కొత్తగా చూడసాగారు. పరిపాలనా భవనాలు కూడా కొత్తవి కనిపించాయి. కొత్తనియోగాలు, అధికారులు, మంత్రులు, మహామంత్రులు, సేనానులు, దళపతులు, సైన్యాధ్యక్షులు.. ఒకరేమిటి.. పరిచారికలు, కంచుకీలు, ప్రతీహరులు, కాపలా భటులు.. వేగులు కూడా చాలామంది మారిపోయారు. అక్కడక్కడా పాతముఖాలు కనిపిస్తున్నాయి. కానీ, జాయసేనాని, జాయ చమూపతి, జాయ గజసాహిణి, జాయచోడుడు, జాయ చోడదేవుడు.. ఏ పేరు ఉచ్చరించినా విన్నపేరులా గుర్తుపట్టి ఆత్మీయంగా, అత్యంత వినయవిధేయతలతో, రెప్పవేయని ఆశ్చర్యంతో.. కొత్తవాళ్లు నిబిడాశ్చర్యంతో నోర్లు వెళ్లబెట్టి.. పాతవాళ్లు

మధురస్మృతుల మాధుర్యచూపులతో..

తర్వాత గణపతిదేవుడు వచ్చారని తెలిసినా ఆయనను కలవలేదు. సూరప్పడి అవమానం తనదిగా భావించి.. గణపతిదేవునిపై కలిగిన కోపం ఆయనను కలవకుండా చేసింది.ఓ సాయంత్రం కళామందిరానికి వెళ్లాడు. దూరం నుంచే కళాత్మక పరిమళం! ఆత్మీయబంధం!! ఉద్వేగం హెచ్చింది. గబగబా వెళ్లబోయి సూరప్పడికి జరిగిన అవమానం ఇక్కడే కదా.. అని గుర్తొచ్చి మెల్లగా, మౌనంగా వెళ్లాడు లోపలికి. ఊహాతీతంగా లోపల నాట్యప్రదర్శన.. జాయచోడుని నృత్తరీతులతో లాస్య నృత్తం ప్రదర్శిస్తున్నది లలితాంబ. ఆశ్చర్యంగా చూస్తూ మరికొన్ని అడుగులు వేశాడు. జాయచోడుణ్ని ఆమె చూడటం ఏమిటి.. నృత్తం ఆపడం ఏమిటి.. అందరూ తలతిప్పి జాయచోడుణ్ని చూడటం, గుర్తించడం ఏమిటి!? అన్నీ ఒకేసారి జరిగాయి. మందిరమంతా కోలాహలం.. ఉత్సాహ ఉద్వేగాల పరవళ్లు. ఖంగుతిన్నాడు జాయచోడుడు. అంతా చుట్టుముట్టడంతో ఉక్కిరి బిక్కిరయ్యాడు. అక్కడున్నవారిలో ముప్పాతిక ముప్పంతులమంది అతనికి పూర్తిగా కొత్త. అయితే జాయచోడుడు వెలనాడు మండలేశ్వరునిగా అక్కడ నిర్మించిన కూసెనపూండి కళాక్షేత్రం, కళాయుద్ధం ద్వారా మతఘర్షణలను నివారించి విజయం సాధించడం.. రెండూ సామాన్య విషయాలు కాదు. ఎవరెవరో ముందుకొచ్చి చేతులు పట్టుకోవడం.. వంగి నమస్కరించడం.. ఏదేదో పొగడటం.. ఏవేవో గుర్తు చేయడం.. తమను తాము పరిచయం చేసుకోవడం.. వాళ్ల రచనలను ఉటంకించడం.. వాళ్ల నాట్య, నృత్త, నృత్యాలను చెప్పుకోవడం.. జాయచోడుని ఇబ్బంది గుర్తించిన లలితాంబ ముందుకొచ్చి అందరినీ నిలువరించి ఒక్కొక్కరినీ ఆయనకు పరిచయం చేయసాగింది. అది అందరికీ ఎంతో బాగున్నా.. జాయచోడుని ముఖ కవళికలు చూస్తుంటే అసలు వింటున్నాడో లేదోనని వారంతా భావిస్తుండగా.. జాయచోడుడే లలితను మెల్లగా అడిగాడు. "లలితా.. మహామండలేశ్వరులు.. అదే బావగారు ఇప్పుడు ఇక్కడికి వస్తారా??" "ఇప్పుడే మరికొన్ని క్షణాలలో వారు ఎప్పుడైనా రావచ్చు. నిన్ననే నన్ను అడిగారు.. 'జాయ వచ్చాడు కలిశావా!?' అని.." మరేదో చెప్పబోతుండగా చటుక్కున చేతులెత్తి అందరికీ నమస్కరించి.. వేగంగా ఎవరో తరుముతున్నట్లు బయటికి వెళ్లిపోయాడు జాయచోడుడు. అయితే ఆయన తొందరతొందరగా వెళ్లిపోతుండటం.. అప్పుడే పల్లకి దిగిన గణపతిదేవుడు చూశాడని జాయచోడునికి తెలియదు. అంతఃపురంలోకి వెళ్లబోతూ ఆ ద్వారాన్ని చూసి ఆశ్చర్యపోయాడు. ఇప్పుడు ఒక్కటే ద్వారం! మొన్న వచ్చాడు కదా.. అప్పుడు గుర్తించలేదు.. అక్కను చూడాలన్న తొందరలో. అంటే బావగారు రెండు అంతఃపురాలు ఏకం చేశారన్నమాట. గతంలో హరిహరుని మరణవార్త అందినప్పటి సంఘటన గుర్తొచ్చింది. అద్దంకి, పాకనాడు రాజ్యాల మతగొడవల సమయంలో.. "దేవరా తమరికి ప్రత్యేక వార్త" అంటూ అనుమకొండ వార్తాహరుడు లేఖాపత్రాన్ని అందించాడు. 'హరిహరదేవుడు మరణించాడు..' భారంగా కుప్పకూలిపోయాడు. తమ పిల్లలు తమ కళ్లముందే మరణించడం.. హతవిధీ!! పసివాడిగా ఉన్నప్పుడే అతనిపై విషప్రయోగం జరిగినప్పటినుంచీ హరిహరదేవుడు కోలుకోలేదు. ఎప్పుడూ ఏదో అనారోగ్యమే. చివరికి శివసాయుజ్యం పొందాడు. "ఒకడికి మేము కొలిచే మురారి అని, మరొకడికి హరిహరులకు భేదం లేదని మేము నమ్మినట్లు హరిహర దేవుడు అని నామకరణం చేద్దాము.." అన్నాడు గణపతిదేవుడు కొడుకులు పుట్టిననాడు.



### అక్కకు, బావగారికి గర్భశోకం!

ఇద్దరు కళాకారులు తీవ్ర అవమానభారంతో, విషాద హృదయాన్ని రసావిష్కరణ జరిపితే.. ఆ నృత్తం, తదనుగుణమైన డప్పువిన్యాసం ఎలా ఉంటుందో ఆ అర్ధరాత్రి కటికచీకటిలో.. పైన చంద్రుడు, దగ్గరగా కృష్ణమ్మ, ఆవలగా సముద్రుడు మౌనంగా సజలనయనాలతో వీక్షించారు.

# బీసీలకు కుల గణనతోనే న్యాయం



భారతదేశ సామాజిక ముఖచిత్రం కులం పునాదిగా ఏర్పడింది. ఈ నేపథ్యంలో అన్ని కులాలకు, తరగతులకు సమాజంలోని వివిధ వర్గాల మధ్య తీవ్ర అసమానతలను తగ్గించి, బలహీన వర్గాల సామాజిక, ఆర్థిక జీవన ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వాలను భారత రాజ్యాంగం నిర్దేశిస్తున్నది. ఇందులో భాగంగానే ప్రాతినిధ్యం లేని, లేదా తక్కువగా ఉన్న వివిధ కులాలకు, తరగతులకు అవకాశాలు కల్పించేందుకు అనేక మార్పులను, చర్యలను ప్రభుత్వాలు తీసుకుంటూ వస్తున్నాయి. అనేక రకాలైన అభివృద్ధి, సంక్షేమ కార్యాచరణతో పాటు రిజర్వేషన్లను కూడా రాజ్యాంగం రచించిన పెద్దలు ఒక ఆసరాగా అణగారిన వర్గాల కోసం అందించారు. స్వాతంత్ర్యానంతర భారతదేశంలో విద్య, ఉద్యోగాల్లో కొన్ని కులాలు తీవ్ర వెనుకబాటుకు గురవుతుండగా వారిని గుర్తించి, మిగతా వారితో సమానంగా అవకాశాలు కల్పించే ప్రయత్నమే రిజర్వేషన్ల ఏర్పాటు. దీనికి నేపథ్యం స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే ఉన్నది. అప్పట్లోనే బ్రిటిష్ వారి కాలంలో 1881-1931 మధ్య జరిగిన 5 జనాభా లెక్కల్లో ఈ వెనుకబాటును గుర్తించి రిజర్వేషన్లు కల్పించింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ఈ వర్గాల సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ స్థితిగతులను అధ్యయనం చేసిన రాజ్యాంగ ముసాయిదా కమిటీ అదే పద్ధతిని కాలానుగుణమైన మార్పులతో కొనసాగించాలని భావించింది. రాజ్యాంగంలోని అధికరణం 38 ప్రకారం ప్రభుత్వాలు సామాజిక క్రమాన్ని కాపాడటం ద్వారా ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలి. సామాజిక న్యాయం, ఆర్థిక, రాజకీయ న్యాయాలు సాధించాలి. అది ప్రభుత్వాల బాధ్యత. రాజ్యాంగంలో అత్యంత వెనుకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు చేర్చబడినాయి. అయితే అప్పటికీ ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించబడలేదు. చంపకం దొరై రాజన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తమిళనాడులో బీసీ రిజర్వేషన్లు చెల్లవని తీర్పు ఇచ్చింది. దీనికి వ్యతిరేకంగా తమిళనాడు అంతటా నిరసనలు పెల్లుబుకాయి. పెరియార్ రామస్వామి నాయకర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తమిళ ప్రజలు ఉద్యమించారు. దీంతో దిగొచ్చిన కేంద్రం 1951లో తొలి రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 15 (4), 16 (4) లను రాజ్యాంగంలో చేర్చింది. ఈ క్రమంలో 1961లో రాష్ట్రాలు తమ సొంత సర్వేలు నిర్వహించి, రాష్ట్ర-నిర్దిష్ట ఓబీసీ జాబితాలను రూపొందించాలని భారత ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దానికనుగుణంగా ఉమ్మడి ఏపీలో ప్రయత్నాలు జరిగినా పాలకుల చిత్తశుద్ధి లేక విఫలమయ్యాయి. చివరగా అనంత రామన్ కమిషన్ 1970లో సమర్పించిన నివేదిక వల్ల తొలిసారి బీసీలకు రిజర్వేషన్లు దక్కాయి. ఇక కేంద్ర సంస్థల్లో రిజర్వేషన్ల విషయానికి వస్తే మొరార్జీ దేశాయ్ ప్రభుత్వం సామాజికంగా లేదా విద్యాపరంగా వెనుకబడిన తరగతులను గుర్తించడానికి, కేంద్ర సంస్థల్లో రిజర్వేషన్ల కోసం 1979 జనవరి 1 నాడు మండల్ కమిషన్‌ను ఏర్పాటుచేసింది. ఈ కమిషన్ 1980 డిసెంబర్ 31న ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. దురదృష్టవశాత్తూ ఈ నివేదిక పదేండ్ల పాటు కాంగ్రెస్ పాలనలో కోల్డ్ స్టోరేజీలో పెట్టబడింది. మళ్లీ 1990లో నేషనల్ ఫ్రంట్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం ఉండగా ఈ నివేదిక వెలుగుచూసింది. సుప్రీంకోర్టు క్లియరెన్స్ ఇవ్వడంతో 1990 ఆగస్టు 7న అప్పటి ప్రధాని వీపీ సింగ్ పార్లమెంట్‌లో మండల్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తామని ప్రకటించారు. బీసీలకు కేంద్రం నియంత్రణలోని విద్యా సంస్థల్లో, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ప్రకటించి అమలుచేశారు. 1993, సెప్టెంబర్ 8 నుంచి కేంద్ర విద్యావకాశాలు, ఉపాధి రంగాల్లో ఓబీసీ రిజర్వేషన్లు అమలవుతున్నాయి.

కుల, జనగణన అవసరం: భారతదేశంలో ఇప్పుడు లభిస్తున్న రిజర్వేషన్లకు స్వాతంత్ర్యానికి పూర్వం 1931లో బ్రిటిష్ ప్రభుత్వం నిర్వహించిన కులగణన మాత్రమే ఆధారం. ఆ తర్వాత ఇప్పటివరకూ కేంద్రం మళ్లీ ఆ పనికి పూనుకోలేదు. 2018లో అప్పటి కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తాము 2019లో మళ్లీ అధికారంలోకి వస్తే దేశవ్యాప్త కులగణన చేస్తామని హామీ ఇచ్చారు. తర్వాత వారు అధికారంలోకి వచ్చినా మళ్లీ ఆ మాటే ఎత్తలేదు. బ్రిటిష్ పాలనలో 1881 నుంచి 1931 మధ్య జరిగిన 5 జనాభా లెక్కల్లో అన్ని కులాలను లెక్కించారు. 1951లో నిర్వహించిన మొదటి జనాభా గణనలో, కులాన్ని లెక్కించరాదని జవహర్‌లాల్ నెహ్రూ నేతృత్వంలోని భారత ప్రభుత్వం ఆదేశించింది. అయితే, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు రాజ్యాంగంలో చేర్చారు కాబట్టి ఎస్సీ, ఎస్టీలను లెక్కించేందుకు మినహాయింపు ఇచ్చారు. 1951 నుంచి ప్రతి జనగణనలో షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీలు), షెడ్యూల్డ్ తెగల (ఎస్టీలు) వారిని లెక్కించారు. అయితే అప్పటికే ఎస్సీ, ఎస్టీల అంత ఎక్కువ వెనుకబాటు కాకపోయినా మిగతా కులాల కన్నా వెనుకబాటుకు గురవుతున్న ఓబీసీల సమస్యలు తెరమీదికి వచ్చాయి. అయితే ఓబీసీ రిజర్వేషన్ల కోసం కులాలవారీగా, ప్రాంతాలవారీగా ఓబీసీల జనాభా లెక్కలు తప్పనిసరి. కాబట్టి భారత ప్రభుత్వం ఆ తర్వాత తొలిసారిగా వచ్చిన 2001 జనాభా లెక్కల ప్రకారం ఓబీసీలను లెక్కించి ఉండాలి. కానీ, అలా చేయలేదు. దీనివల్ల మొత్తంగా అన్ని రిజర్వేషన్లు కలిపి 50 శాతానికి మించినప్పుడు ఎవరో ఒకరు కోర్టుకు వెళ్లారు. విచారించిన కోర్టు ఓబీసీల కులగణన జరగలేదు కాబట్టి మొత్తంగా 50 శాతానికి దాటకుండా అందులోనే బీసీ రిజర్వేషన్లు సర్దుబాటు చేయాలని చెప్తూ వచ్చాయి. కాబట్టి ఓబీసీలకు తమ రిజర్వేషన్లు తమకు దక్కాలంటే కులగణన అనివార్యమవుతుంది. 2012లో ఉమ్మడి ఏపీ స్థానిక ఎన్నికల్లో నోటిఫికేషన్ రాగా అదే సమస్య మళ్లీ తెరపైకి వచ్చింది. విషయం కోర్టుకు చేరడంతో హైకోర్టు నిమ్మక జయరాజు వర్సెస్ స్టేట్ ఆఫ్ ఏపీ కేసులో రిజర్వేషన్లు 50 శాతం దాటుతున్నాయనే కారణం చేత బీసీ రిజర్వేషన్లను కొట్టివేసింది. ఇదే సందర్భంలో ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన మరో రెండు తీర్పులు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల మనుగడనే ప్రశ్నార్థకం చేశాయి. 2021లో మహారాష్ట్ర ఎన్నికలకు సంబంధించిన వికాస్ కిషన్‌రావు గవలి వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసులో అయినా, 2022లో మధ్యప్రదేశ్ ఎన్నికలకు సంబంధించి సురేష్ మహాజన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మధ్యప్రదేశ్ కేసులో అయినా సుప్రీంకోర్టు స్పష్టంగా ట్రిపుల్ టెస్ట్ ప్రకారం మాత్రమే బీసీ రాజకీయ రిజర్వేషన్లు ఇవ్వాలని తీర్పునిచ్చింది. అంటే%శా% 1.డెడికేటెడ్ బీసీ కమిషన్ రిజర్వేషన్ ప్రక్రియ పర్యవేక్షించేందుకు నియమించాలి. 2.బీసీల జనాభా నమోదు చేయాలి. వారి వెనుకబాటును నిరూపించగలగాలి. 3.మొత్తంగా రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదు. ఈ నేపథ్యంలో 2023 తెలంగాణ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ చేసింది. ఇందులో భాగంగా బీసీలకు ఉపవర్గీకరణతో కూడిన 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి తర్వాత అధికారంలోకి రావడం జరిగింది. ఆ మేరకు కాంగ్రెస్ చర్యలు తీసుకోవలసి ఉన్నది. బీసీ రిజర్వేషన్ల కోసం ఇదివరకే కోర్టులు సూచించిన మేరకు డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వల్ల చాలా జాప్యం జరిగింది. దాదాపు 12 నెలల కాలం వృథా కావడం జరిగింది. ఎట్టకేలకు ఏర్పర్చిన డెడికేటెడ్ కమిషన్ నిర్వహిస్తున్న సర్వేలో అనేక అంశాలు సరిచేసుకోవలసి ఉన్నది. ఇంకా ఎన్యుమరేటర్లు చాలా ఇండ్లకు రానట్టు తెలుస్తున్నది. అలాగే సమయాభావం ఉన్నందున ఎన్యుమరేషన్ నెమ్మదిగా జరగడం సరికాదు. కొన్నిచోట్ల కులగణన పత్రాలు రోడ్ల పక్కన కనిపిస్తుండటం ఆందోళనకరం. ప్రస్తుత బీసీల స్థితిగతుల నేపథ్యంలో వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ ముందడుగుకు ఈ కింది చర్యలు తీసుకోవలసి ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం కుల, జనగణనను పారదర్శకంగా, సమగ్రంగా నిర్వహించాలి. కామారెడ్డి డిక్లరేషన్‌లో హామీ ఇచ్చినట్టుగా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకనే ఎన్నికలు నిర్వహించాలి. బీసీల వెనుకబాటుకు, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇచ్చేందుకు రిజర్వేషన్ల మొత్తం పరిమితిని 50 శాతం దాటి పెంచేందుకు అవసరమైన రాజ్యాంగ సవరణ చేయాలి. బీసీ విద్యార్థులకు రీయింబర్స్‌మెంట్ ఎప్పటికప్పుడు విడుదల చేయాలి. సంక్షేమ హాస్టళ్లలో విద్య, వసతి, భోజనం మెరుగుపర్చాలి. శాసనసభలో మహాత్మా జ్యోతీబా పూలే విగ్రహం ఏర్పాటు చేయాలి.

**వివిధ సభల్లో బీసీల ప్రస్తుత ప్రాతినిధ్యం :** స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు దాటుతున్నా నేటికీ బీసీల ప్రాతినిధ్యం ఎందులోనూ వారి జనాభా ప్రకారం లేవు. లోకసభలో ఓబీసీ ఎంపీలు (2024 ఎన్నిక తర్వాత) ప్రస్తుతం 138 (25.4 శాతం) మంది ఉన్నారు. గత ఎన్నికల్లో కానీ, అంతకు ముందు ఎన్నికల్లో కానీ ఎప్పుడూ వీరు ఇంతకన్నా తక్కువే ఉన్నారు. 2009లో 18 శాతం ఉండగా, 2014లో 20 శాతం, 2019లో 22.8 శాతం ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో 21 శాతం మంది మాత్రమే ఓబీసీ వర్గానికి చెందినవారు. దేశంలోని ఏ ఎన్నిక తీసుకున్నా బీసీల ప్రాతినిధ్యం 20 నుంచి 25 శాతం లోపే. సమాజంలో 52 శాతం ఉన్న బీసీలు ఉమ్మడి ఏపీలో 294 మంది ఎమ్మెల్యేల్లో వీరి సంఖ్య ఏ రోజూ 40 మందిని దాటలేదు. 90 మంది ఉన్న కౌన్సిల్ సభ్యుల్లో 20 మందిని చేరలేదు. ఇక తెలంగాణలో 119 మంది ఎమ్మెల్యేలలో కేవలం 22 మంది (18.5 శాతం) మాత్రమే బీసీలు. ఈ పరిస్థితే ఇలా ఉంటే స్థానిక సంస్థల్లో బీసీల ప్రాతినిధ్యం నామమాత్రంగానే ఉన్నది. అలాగే ఇటు నిధుల పరంగానూ బీసీలు ప్రస్తుతం కేంద్రంలో తమకు రావాల్సిన వాటిలో కనీసం సగం వనరులు, అవకాశాలు కూడా పొందలేక పోతున్నారు. ఈ పరిస్థితుల్లో బీసీల సంక్షేమం కోసం కేంద్రంలో ఒక్క మంత్రిత్వ శాఖ లేకపోవడం విచారకరం. బీసీలకు శాఖ ఉంటే బడ్జెటరీ కేటాయింపుల్లో ప్రాధాన్యం దక్కేది. 48 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్‌లో ఓబీసీల సంక్షేమానికి 2 వేల కోట్లు మాత్రమే కేటాయిస్తే ఓబీసీ సంక్షేమం, అభివృద్ధి ఎలా జరుగుతుంది? సమగ్రమైన కులాల వారీ డేటా లేకుం డా విద్య, ఉద్యోగాల్లో, రాజకీయ రంగా ల్లో వెనుకబాటును గుర్తించలేం. ఈ పరిస్థితి వల్ల రిజర్వేషన్లకు ప్రతిబంధకాలు ఏర్పడుతాయి. అలాగే బలహీన వర్గాల కోసం రాజ్యాంగబద్ధంగా నిర్దేశించబడిన సామాజిక న్యాయ విధానాలు సమర్థవంతంగా అమలు కావు. బీసీలకు సంబంధించినంత వరకు రాజ్యాంగం కులాలకు బదులుగా తరగతి అనే పదాన్ని ఉపయోగించినప్పటికీ, సుప్రీంకోర్టు ఇప్పటివరకు ఇచ్చిన వివిధ తీర్పులు వెనుకబడిన తరగతులను నిర్వచించడానికి కులాన్ని ప్రధాన ఆధారంగా పరిగణించాయి. తెలంగాణ జాగృతి విద్య, ఆర్థిక, రాజకీయంగా వెనుకబడిన వర్గాల, కులాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న సామాజిక సంస్థ. అసెంబ్లీలో బడుగుల సూర్యుడు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో అనేక కార్యక్రమాలు, ఉద్యమ రూపాలు తీసుకొని విగ్రహాన్ని సాధించిన సంస్థ. తర్వాత మహిళా బిల్లు కోసం సైతం ఢిల్లీ వేదికగా అఖిల పక్షాల మద్దతు కూడగట్టడమే కాకుండా జంతర్ మంతర్‌వద్ద భారీ ధర్నా నిర్వహించింది. రాజకీయ రంగంలో నేటికీ నామమాత్ర ప్రాతినిధ్యానికే పరిమితమవుతున్న బీసీల కోసం హైదరాబాద్ సహా 5 చోట్ల రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి మద్దతు కూడగట్టింది. ఈ సందర్భంగా వివిధ కులసంఘాలు, బీసీ మేధావులు లేవనెత్తిన అనుమానాలు హేతుబద్ధమైనవి. వీటన్నింటినీ నివృ త్తి చేసి, సమర్థవంతంగా కులగణన చేయవలసిన అవసరం ఉన్నది. బీసీలకు స్థానిక సంస్థల్లో న్యాయమైన వాటా దక్కేదాకా సమష్టిగా రాజకీయ పార్టీల సంస్థల కృషి అవసరం. ఇప్పటికే 2011లో జతీయ జనాభా లెక్కల్లో భాగంగా సేకరించిన కులాల వారీ వివరాలు చెల్లుబాటు కానందున ఎక్కువ జాగ్రత్త అవసరమని మేము భావిస్తున్నాం. ఇటీవల బీహార్‌లో చేసిన కులగణన కూడా సాంకేతిక సమస్యలతో తాత్కాలికంగా అమలు కాలేదు. కాబట్టి ము న్ముందు చట్టసభల్లో, న్యాయస్థానాల్లో నిలబడేలా సాధికారిక సమగ్ర కులగణన జరపాలి.

**రాజకీయ రిజర్వేషన్లు :** ఇక స్థానిక సంస్థల్లో ఓబీసీ రిజర్వేషన్ల విషయానికి వస్తే 1993 వరకు జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ఎక్కడా బీసీ రిజర్వేషన్లు లేవు. 73వ, 74వ సవరణల (1993) తర్వాత, రాజ్యాంగం పంచాయతీలు, మున్సిపాలిటీలలో ఓబీసీలకు కూడా తొలిసారిగా రిజర్వేషన్లు కల్పించింది. ఇందుకు రాజ్యాంగంలో ఆర్టికల్ 243 (6) మరియు ఆర్టికల్ 243డీ (6) చేర్చబడ్డాయి. ఈ ఆర్టికల్స్ ప్రకారం షెడ్యూల్డ్ కులాలకు జనాభా దామాషా ప్రకారం, మహిళకు 33.33 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. ఇవి తప్పనిసరిగా ఇవ్వవలసినవి అని సూచించారు. కానీ, ఓబీసీలకు వచ్చేటప్పటికి రిజర్వేషన్లు ఎంత శాతమో చెప్పలేదు. వెనుకబడిన తరగతుల వారు ఆయా రాష్ట్రాలు ఇచ్చిన రిజర్వేషన్లు పొందాలని రాజ్యాంగంలో పొందుపరిచారు. దీనికనుగుణంగా ఉమ్మడి ఏపీలో పంచాయతీ రాజ్ చట్టం (1994) తీసుకువచ్చారు. కొన్ని లోపాలు ఉన్నప్పటికీ ఈ చట్టంతో స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు 1994 నుంచి లభించడం ప్రారంభమైంది.

# వీసాకు భరోసా




గత కొన్ని రోజులుగా అమెరికా రాజకీయ చర్చ హెచ్1-బీ వీసాల చుట్టే తిరుగుతుండటం మనం చూస్తున్నాం. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' (క్లుప్తంగా 'మాగా' లేదా అమెరికాకు పూర్వవైభవం సాధిద్దాం) అనే నినాదంతో ట్రంప్ ఎన్నికల బరిలో దిగి ఘన విజయం సాధించారు. జనవరి 20వ తేదీన ఆయన అమెరికా అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించబోతున్నారు. ఆ రోజు దగ్గర పడుతున్న కొద్దీ హెచ్1-బీ ఆశావహుల్లో ఆందోళన పెరుగుతున్నది. అమెరికన్లకు వీసాల వల్ల 'అన్యాయం' జరుగుతున్నదనీ, అవి 'చాలా చెడ్డవని' గతంలో ఆయన చేసిన ప్రకటనలే అందుకు కారణం. అయితే, ట్రంప్ విజయంలో కీలక పాత్ర పోషించిన పారిశ్రామిక దిగ్గజం ఎలాన్ మస్క్ చేస్తున్న ప్రకటనలు కొంత గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. నిజానికి ట్రంప్ కంటే ముందే వీసాలకు అనుకూలంగా ఎలాన్ మస్క్ మాట్లాడటం గమనార్హం. ఆయన తీరులోనే ట్రంప్ కూడా ఇప్పుడు అమెరికాకు నిపుణులైన ఉద్యోగుల అవసరం ఉన్నదని, వీసాలు ఉండాల్సిందేనని అంటున్నారు. పైగా తాను ఎప్పుడూ వీసాలకు వ్యతిరేకంగా మాట్లాడలేదని సమర్థించుకున్నారు. ఈ యూటర్న్ ట్రంప్ సంప్రదాయిక మద్దతుదారులకు సహజంగానే ఆగ్రహం తెప్పిస్తున్నది. వీసాలను సమర్థిస్తే 'అమెరికాకే ప్రథమ ప్రాధాన్యం' అనే నినాదాన్ని అటకెక్కించినట్టు అవుతుందనే వాదన వినిపిస్తున్నది. ఆచరణాత్మకంగా చూస్తే హెచ్1-బీ వీసాలు లేకపోతే ఐటీ కంపెనీల మనుగడ కష్టమవుతుంది. స్థానిక అమెరికన్లలో నైపుణ్యాలు కొరవడటమే ఇందుకు కారణం. భారత్ వంటి విదేశాల నుంచి నిపుణులను ఆకర్షించే ఉద్దేశంతోనే 1990లో సీనియర్ బుష్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు హెచ్1-బీ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. పరిశోధన, ఇంజినీరింగ్, సాఫ్ట్‌వేర్ రంగాల్లో ఖాళీల భర్తీకి ఈ వీసాలను ఉద్దేశించడం తెలిసిందే. వీసాల్లో 70 శాతం భారతీయులు, 12-13 శాతం చైనీయులు దక్కించుకుంటారు. మిగిలినవి మెక్సికో, ఫిలిప్పీన్స్, తైవాన్, కొరియా వంటి దేశాల నుంచి భర్తీ అవుతాయి. భారత్ సహా అనేక వర్ధమాన దేశాలకు చెందిన విద్యార్థులు వీసా లభిస్తే భవితకు భరోసా అని నమ్ముతారు. అమెరికా పౌరసత్వానికి తొలిమెట్టులా ఉపయోగపడుతుందనీ భావిస్తారు. ఏటా 65 వేల వీసాలను అమెరికా జారీ చేస్తుంది. అదనంగా మరో 20 వేల వీసాలు అధిక విద్యార్హతలు, నైపుణ్యాలున్న వారికి కేటాయిస్తారు. అయితే వీసాల సంఖ్య కన్నా అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉండటంతో లాటరీ పద్ధతి ప్రవేశపెట్టారు. దీనివల్ల రెండు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఒకటి, నైపు ణ్యం కన్నా అదృష్టమే నిర్ణాయకం కావడం. దీనివల్ల అద్వితీయ నైపుణ్యం ఉన్నప్పటికీ అవకాశం లభించకపోవచ్చు. రెండు, హెచ్1-బీ వీసాలతో వెళ్లేవారికి స్థానికుల కన్నా తక్కువ వేతనాలు లభిస్తాయి. 'చీప్ లేబర్' అనే ముద్ర పడింది అందుకే. కానీ, భారత్ వంటి వర్ధమాన దేశాలవారికి డాలరు అధిక విలువ కారణంగా అవే పెద్ద వేతనాలుగా కనిపిస్తాయి. వీసాలు అమెరికన్ యువతకు ఉద్యోగాలు దక్కకుండా చేస్తున్నాయని, విదేశీయులకే పెద్దపీట వేస్తున్నారనే విమర్శలు మాత్రం మొదటినుంచీ ఉన్నా యి. ముఖ్యంగా భారత్ నుంచి వచ్చే యువతీ యువకులు ఉద్యోగాలు ఎగరేసుకుపోతున్నార నే అక్కసు కూడా స్థానికుల్లో అంతకంతకూ పెరుగుతున్నది. హెచ్1-బీ వలసలకు అడ్డుకట్ట వేయాలని వాదించే రిపబ్లికన్ పార్టీ నేతల్లో భార త సంతతి అమెరికన్లు కూడా పెద్ద సంఖ్యలో ఉండటం విడ్డూరం. మరోవైపు ఈ ఉద్యోగాల్లో నియమించడానికి అమెరికాలో తగినంత మంది నిపుణులున్నారనీ, మరింతగా వలసలను అనుమతించాల్సిన అవసరం లేదని 60 శాతం అమెరికన్లు భావిస్తున్నట్టు ఓ సర్వేలో వెల్లడైంది. ఈ తరహా అభిప్రాయాలు విదేశీయుల పట్ల వ్యతిరేకతకు దారితీయడం జరుగుతున్నది. ఈ వ్యతిరేకతను సొమ్ము చేసుకొని ట్రంప్ విజయం సాధించారనేది తెలిసిందే. గెలిచిన తర్వాత జనాకర్షక విధానాలకు, ఆచరణీయతకు మధ్య సమతూకం పాటించే పనిలో ఆయన పడ్డారని అర్థమవుతూనే ఉన్నది. ప్రస్తుత పరిణామాలు గమనిస్తుంటే వీసాలు రద్దు కావడం దాదాపు అసాధ్యమనే అర్థమవుతుంది. ఒకవేళ సంస్కరణలంటూ జరిగితే వేతనాలు పెరిగి వీసా అభ్యర్థులకు మేలే జరుగుతుందని ఆశించవచ్చు.

# డిటాచ్ అయ్యారా.. డిజిటల్ అటాచ్ వద్దు!

బస్‌స్టాప్‌లో ఓ చిరునవ్వు.. ప్రేమ మొగ్గ తొడుగుతుంది. కాలేజీ కెఫేలో మరో నవ్వు.. లవ్వు రివ్వుమంటుంది. అలా చిగురించిన కాదల్.. స్వచ్ఛమైనది అయితే, కాలపరీక్షను తట్టుకొని నిలబడేది. విఫలమైతే.. ఆ ప్రేమ చిత్తు కాగితాలపై కవితలై గాలికి కొట్టుకుపోయేది. ఇదంతా నిన్నటి తరం ముచ్చట. ఇప్పుడు.. వాట్సాప్ నంబర్ ఉంటే చాలు! పొద్దున జస్ట్ 'హాయ్'తో మొదలయ్యే ముచ్చట్లు.. సాయంత్రానికి 'ఓకే బేబీ' వరకు వెళ్లిపోతున్నాయి. మర్నాటికి 'లవ్యూ' దాటేస్తున్నాయి. సామాజిక మాధ్యమాల్లో చిగురిస్తున్న ప్రేమలు.. ఫలవంతమైతే మంచిదే! విఫలమైతేనే.. డిజిటల్ దునియాలో వెంటాడే జ్ఞాపకాలు జీవితాంతం వేధిస్తాయి! 'ఫాలో.. ఫాలో.. యూ' అంటూ 'ఎక్స్'ని పదేపదే 'ఎక్స్' వేదికగానో.. ఇన్‌స్టా రీల్స్‌తోనో.. యాక్సెస్ చేస్తూ నాన్సెన్స్ క్రియేట్ చేసుకుంటారు. బ్రేకప్ తర్వాత మీ అడుగులు, ఆలోచనలు అటు పోకుండా ఉండాలంటే ఏం చేయాలి? కొన్ని బౌండరీలు గీసుకుని మాజీల యాక్సెస్‌ని బ్లాక్ చేయాల్సిందే!! రేష్మి సోషల్ మీడియాలో తెగ యాక్టివ్. సెల్ఫీ పోస్టు చేసిన అరగంటకే మరో సెల్ఫీ ఎఫ్‌బీ వాల్‌లో వాలిపోవాల్సిందే! అలా ఓ సెల్ఫీకి వచ్చిన కామెంట్‌తోనే దగ్గరయ్యాడు వరుణ్. అది మొదలు వాట్సాప్ తోడుగా.. ఎఫ్‌బీ సాక్షిగా.. ఇన్‌స్టాలో టన్నుల కొద్దీ ప్రేమ ఊసులు పంచుకున్నారు. వాస్తవ ప్రపంచంలో కన్నా.. సోషల్ దునియాలోనే ఎక్కువ కాలం గడిపారు. అయితే, వారి ప్రేమలోకి బగ్స్ ప్రవేశించడానికి ఎక్కువ సమయం పట్టలేదు. కారణాలు ఏవైనా ఇద్దరూ బ్రేకప్ చెప్పుకొన్నారు. 'నీ దారి నీది.. నా దారి నాద'ంటూ లవ్ ఎకౌంట్ నుంచి సైన్ అవుట్ అయ్యారు. సామాజిక మాధ్యమం వేదికగా ఒక్కటైన ఈ జంట బ్రేకప్ తర్వాత కూడా అదే సోషల్ మీడియా వలలో గతించిన జ్ఞాపకాలను పదే పదే పోగేసుకోవడం మొదలుపెట్టారు. నిద్ర లేవగానే వరుణ్ ఇన్‌స్టా అకౌంట్ ఓపెన్ చేస్తున్నాడు. రేష్మి ఎవరికి గుడ్‌మార్నింగ్ పెట్టిందో, ఏ పోస్టు చేసిందో చెక్ చేయడమే పనిగా పెట్టుకున్నాడు. రేష్మి పరిస్థితి కూడా దాదాపు అంతే. గతంలో ట్విట్టర్‌లో చెప్పుకొన్న చిట్టిపొట్టి సంగతులను స్క్రోల్ చేస్తూ చూసుకుంటున్నారు. ఇద్దరూ ఇక కలవడం అసాధ్యం అని తెలుసు. అయినా ఒకరినొకరు ఫాలో అవుతూనే ఉన్నారు. వీళ్లిద్దరే కాదు.. ఈ తరంలో చాలామంది పరిస్థితీ ఇలాగే ఉంది. అప్పటివరకూ ఫోన్, ల్యాపీ, ట్యాబ్‌లో పంచుకున్న ఎమోజీలన్నీ ఎమోషనల్ బ్లాక్‌మెయిల్ చేస్తుంటే తట్టుకోలేకపోతున్నారు. కానీ, మీ ప్రయాణం ముందుకు సాగాలంటే.. జ్ఞాపకాల రీల్స్‌ను దాటుకొని రియల్ లైఫ్‌లోకి రావాల్సిందే! అందుకోసం గతించిన సోషల్‌లైఫ్ గదుల తలుపులు మూయాల్సిందే. అందుకు ఈ నియమాల్ని అనుసరించండి.

## ప్రొఫైల్ బ్లాక్ చేసేద్దాం..

దూరం శాశ్వతం అని ఫిక్స్ అయితే ఆలస్యం చేయొద్దు. వెంటనే మీ సోషల్ మీడియా నెట్‌వర్క్ నుంచి వారిని తొలగించండి. ప్రొఫైల్‌ని బ్లాక్ చేయడమే అందుకు మార్గం. అంతేకాదు.. మీ అత్యంత సన్నిహితులైన మిత్రులకు విషయం చెప్పి వారి నెట్‌వర్క్ నుంచి కూడా మాజీలను బ్లాక్ చేయమనాలి. దీంతో వారి అప్‌డేట్స్ మీ వరకు రాకుండా ఉంటాయి. సామాజిక మాధ్యమాల్లో మీరు పంచుకున్న జ్ఞాపకాలను విధిగా తుడిచేయాలి. వీలైతే పాత అకౌంట్‌ను డిలీట్ చేసి.. కొత్తది క్రియేట్ చేసుకోవడం ఉత్తమం. ఊహించని ట్విస్ట్‌లతో విధి ఎప్పుడైనా మళ్లీ ఇద్దరినీ కలిపితే ఏం చేయాలో అప్పుడు ఆలోచించుకోవచ్చు. అప్పటివరకు 'మీకు మీరే.. మాకు మేమే' మంత్రం పఠించాల్సిందే!!

## రీప్లేస్ చేయాల్సిందే

ఫోన్ చేతిలోకి తీసుకోగానే మునివేళ్లు సోషల్ మీడియా ఐకాన్లపైకి పోకుండా చూసుకోవడం కష్టమే. అయినా, కొత్త ఐకాన్లపై



దృష్టిమళ్లేలా చేసుకోవాలి. మ్యూజిక్ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకొని ఇష్టమైన సంగీతాన్ని ఎంజాయ్ చేయండి. మీకు నచ్చిన వెబ్‌సిరీస్‌ని పనిగట్టుకొని చూడండి. మీ నైపుణ్యాలను సానబెట్టుకునేందుకు తగిన వెబ్ సర్వీసులు, ఈ-పుస్తకాల్ని చదవండి. మిమ్మల్ని మీరే ప్రేరేపించుకునేలా ఫోన్‌లో వాల్ పేపర్లను సెట్ చేయండి. దీంతో మీరు ఫోన్ అన్‌లాక్ చేసిన ప్రతిసారి చక్కటి సందేశం వాల్‌పేపర్ మీద కదలాడి మిమ్మల్ని ప్రేరేపిస్తుంది.

## ఫైన్ వేసుకోండి

అన్నీ మూటకట్టేసి మాజీల జోలికి వెళ్లకూడదు అనుకోవడం.. ఆత్రుత చంపుకోలేక ఏదో ఒక బలహీన క్షణంలో వారి అకౌంట్స్ చెక్ చేయడం చేస్తుంటారు చాలామంది. ఇలా జరగకుండా ఉండాలంటే.. వారి అకౌంట్ చెక్ చేయాలని భావించినప్పుడు, చెక్ చేసినప్పుడు మీకు మీరే ఫైన్ వేసుకోండి. మీ మనసు లయ తప్పిన ప్రతిసారీ ఫైన్ బాక్స్‌లో నిర్దేశించుకున్న మొత్తం వేయండి. దాంట్లో డిపాజిట్ అవుతున్న మొత్తాన్ని చూసినప్పుడు మీ బలహీనత తెలిసొస్తుంది. దాన్ని అధిగమించాలనే ఆలోచనలూ కలుగుతాయి. అందుకు ప్రయత్నాలూ మొదలుపెడతారు.

## 'ట్రీట్' ఇచ్చుకోండి

మొదట్లో రోజుకి ఓ పదిసార్లు వారి గురించి తెలుసుకునే ప్రయత్నం చేసిన మీరే ఏదో ఒకరోజు ఐదుసార్లే ఫాలో అవుతారు. మీకే షాకింగ్‌గా అనిపిస్తుంది. ఆ రోజు మీకు మీరే 'ట్రీట్' ఇచ్చుకోండి. నచ్చిన సినిమా చూడొచ్చు. లేదంటే.. ఫేవరేట్ రెస్టారెంట్‌కి వెళ్లి ఇష్టమైనవి తిని సెలెబ్రేట్ చేసుకోండి.

## మీకు మీరే ధైర్యం

ఏదైనా విషయాన్ని మనతో మనమే బిగ్గరగా మాట్లాడుతూ చెప్పుకొంటే ఎక్కువ క్లారిటీ వస్తుందంటారు. మదిలోకి మాజీల ధ్యాస వచ్చిన వెంటనే 'ప్రొఫైల్ క్లిక్ చేయడం.. ఫొటోలు చూడటం.. అప్‌డేట్స్ తెలుసుకోవడం వల్ల ఎవరికి ప్రయోజనం? గతాన్ని తవ్వుకుంటూ.. చేదు జ్ఞాపకాల్ని మోసుకుంటూ.. వాస్తవ ప్రపంచానికి దూరంగా ఎందుకు ఉండాలి? నువ్వు అలా ఉండొద్దు. థింక్ ప్రాక్టికల్లీ. డూ యువర్ బెస్ట్' అని మీకు మీరే ధైర్యం నూరిపోసుకోండి.

## స్నేహితుల సాయం

అప్రయత్నంగానే మాజీల గురించి క్రేజీగా ఆలోచిస్తున్నట్టయితే మీ దగ్గరి స్నేహితుల సాయం కోరండి. మీరున్న స్థితిని వారితో పంచుకోండి. వారి గురించి తెలుసుకోవాలనే ఆలోచన వచ్చినప్పుడు మీ ఫ్రెండ్స్‌కి ఫోన్ చేయండి. పదేపదే కంట్రోల్ తప్పుతున్నారన్న భావన కలిగితే.. స్నేహితులతో కలిసి సరదాగా విహారానికి వెళ్లండి. కొత్త లక్ష్యాలను నిర్దేశించుకోండి. మిత్ర బృందంతో కలిసి ఏదైనా గొప్ప పనికి శ్రీకారం చుట్టండి. తద్వారా మీ ఆలోచనల్లో మార్పు వస్తుంది.

## నేరుగా కలవండి..

నెట్టిల్లు పరిచయం కాకముందు కూడా ఈ ప్రేమలు.. బ్రేకప్‌లు ఉన్నాయి. ఇప్పుడూ ఉన్నాయి. అయితే, అప్పటికీ ఇప్పటికీ మాధ్యమాలు మారాయి. అప్పట్లో విడిపోయిన జంట మళ్లీ ఎదురుపడటానికే దశాబ్దాల సమయం పట్టేది. కానీ, ఇప్పుడు బ్రేకప్ చెప్పిన మరుక్షణంలో ఇన్‌స్టాలో ఇద్దరి అప్‌డేట్స్ మిలాఖత్ చేసుకుంటున్నాయి. బ్రేకప్ తర్వాత మాజీలు చేసే పోస్టులు చూసి చాలామంది అతిగా ఊహించేసుకుంటారు. వాళ్లు విరహ సందేశాన్ని పోస్టు చేస్తే వీళ్లు తెగ బాధపడిపోతారు. క్యాజువల్ పోస్టు పెడితే.. 'విడిపోయామన్న బాధే లేదు' అనుకుంటూనే తెగ ఆవేదన చెందుతుంటారు. సదరు వ్యక్తి సోషల్ మీడియా అకౌంట్ ఫాలో అవ్వడం వల్లే ఇలాంటి పరిస్థితి వస్తుంది. 'అలా ఫాలో అవుతూ ఉంటే.. ఎప్పటికైనా మళ్లీ కలవకపోతామా?' అన్న భావనలో ఉంటారు మరికొందరు. కలవాలనే ఉంటే.. నేరుగా కలుసుకోవచ్చుగా! మధ్యలో ఈ ఇన్‌స్టంట్ వారధి ఎందుకు? దీనివల్ల బ్రేకప్ బాధ తగ్గదు సరికదా.. కొత్త సమస్యలు పుట్టుకురావొచ్చు. ఒకసారి బ్రేకప్ తర్వాత ఇద్దరి మానసిక స్థితి కూడా గందరగోళంగానే ఉంటుంది. పూర్తిగా కోలుకోవడానికి కొంత సమయం తీసుకోవాలి. అంతగా ఆ వ్యక్తిని కోరుకుంటే నేరుగా కలిసి మాట్లాడుకోవాలి. అంతేకానీ, బీటలువారిన బంధాన్ని సోషల్ మీడియాలో సరి చేసుకుంటానంటే కుదరదు.

## కరిగిపోతున్న విదేశీ నిల్వలు



విదేశీ నిల్వలు క్రమంగా కరిగిపోతున్నాయి. గత నెల చివరినాటికి భారత్‌లో విదేశీ మారకం నిల్వలు 4.112 బిలియన్ డాలర్లు తరిగిపోయి 640.279 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఈ విషయాన్ని రిజర్వు బ్యాంక్ తన వారాంతపు సమీక్షలో వెల్లడించింది. అంతక్రితం వారంలోనూ రిజర్వులు 8.478 బిలియన్ డాలర్లు తగ్గి 644.391 బిలియన్ డాలర్లకు పడిపోయిన విషయం తెలిసిందే. విదేశీ కరెన్సీ రూపంలోవున్న ఆస్తుల విలువ 4.641 బిలియన్ డాలర్లు తగ్గి 551.921 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. కానీ, పసిడి రిజర్వులు మాత్రం 541 మిలియన్ డాలర్లు ఎగబాకి 66.268 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.

## వీఐ వార్షిక ప్లాన్‌లో అన్‌లిమిటెడ్ డాటా



ప్రముఖ టెలికం సంస్థ వొడాఫోన్ ఐడియా(వీఐ) తన కస్టమర్లకు శుభవార్తను అందించింది. వార్షిక రీచార్జి ప్లాన్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ప్లాన్ల కింద అన్‌లిమిటెడ్ డాటాను అర్ధరాత్రి నుంచి మధ్యాహ్నం వరకు అందుకోవచ్చునని తెలిపింది. రూ. 3,599, రూ.3,699, రూ.3,799 ప్రీ-పెయిడ్ ప్లాన్లలో అర్ధరాత్రి 12 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు వరకు అన్‌లిమిటెడ్ డాటాతోపాటు మిగతా సమయంలో రోజువారి 2జీబీ డాటాను కూడా పొందవచ్చునని తెలిపింది. ఈ ప్రత్యేక ప్యాక్‌లు మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, తమిళనాడు, కేరళ, బెంగాల్, పంజాబ్, హార్యానా సర్కిళ్లలో అందుబాటులోకి తీసుకొచ్చినట్లు, సమీప భవిష్యత్తులో మిగతా సర్కిళ్లలో కూడా ఈ ప్లాన్‌ను ప్రవేశపెట్టనున్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి.

## స్టాక్ మార్కెట్లలో అదరగొట్టిన డీమార్ట్ 11 శాతం లాభంతో ముగిసిన షేర్..!



డీ-మార్ట్ పేరుతో రిటైల్ చైన్ నెట్‌వర్క్ నిర్వహిస్తున్న అవెన్యూ సూపర్ మార్కెట్స్ శుక్రవారం స్టాక్ మార్కెట్లలో అదరగొట్టింది. 2024 డిసెంబర్ నెలతో ముగిసిన త్రైమాసికంలో స్టాండలోన్ ఆదాయం 17.5 శాతం సాధించినట్లు రిపోర్ట్ చేయడంతో డీ-మార్ట్ షేర్ 11 శాతానికి పైగా పెరిగింది. బీఎస్ఈ సెన్సెక్స్‌లో డీ-మార్ట్ షేర్ రూ.4,023.25ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్ లో 15.12 శాతం వృద్ధితో రూ.4,165 వరకూ దూసుకెళ్లింది. మరోవైపు ఎన్ఎస్ఈలోనూ 11 శాతం లబ్ధి పొంది రూ.4,011.90 వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 15.36శాతం పుంజుకుని రూ.4,165.90 వరకూ దూసుకెళ్లింది. బీఎస్ఈలో డీ-మార్ట్ షేర్లు 6.82 లక్షల షేర్లు, ఎన్ఎస్ఈలో 92.84 లక్షల షేర్లు ట్రేడయ్యాయి. 2024 డిసెంబర్ నెలాఖరుతో ముగిసిన త్రైమాసికంలో డీ-మార్ట్ 17.5 శాతం వృద్ధితో రూ.15,565.23 కోట్ల స్టాండలోన్ రెవెన్యూ సంపాదించింది. ఏడాది క్రితం 2023 డిసెంబర్ త్రైమాసికంలో రూ.13,247.33 కోట్ల ఆదాయం సముపార్జించింది. దేశవ్యాప్తంగా 387 డీ-మార్ట్ షేర్లు ఉన్నాయని అవెన్యూ సూపర్ మార్ట్స్ శుక్రవారం బీఎస్ఈ ఫైలింగ్‌లో తెలిపింది. డీ-మార్ట్‌లో బేసిక్, గృహ వినియోగ వస్తువులు, పర్సనల్ కేర్ వస్తువులు విక్రయిస్తారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీ-ఎన్సీఆర్, తమిళనాడు, పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో డీ-మార్ట్ స్టోర్లు విస్తరించి ఉన్నాయి. దీనికి రాధాకిషన్ దమానీ కుటుంబం ప్రమోటర్‌గా ఉంది.

## న్యూ ఇయర్ ఆఫర్.. ఈ కార్లపై హెూండా డిస్కౌంట్ గరిష్టంగా రూ.90 వేల వరకూ ధర తగ్గింపు..!



ప్రముఖ కార్ల తయారీ సంస్థ హెూండా కార్స్ నూతన సంవత్సర ఆఫర్ కింద తమ ఫ్లాగ్‌షిప్ కార్లపై భారీ డిస్కౌంట్లు ప్రకటించింది. జనవరి నుంచి ధరలు పెంచుతున్నట్లు ఇంతకుముందే వెల్లడించిన సంగతి తెలిసిందే. హెూండా ఎలివేట్ ఎస్‌యూవీ, హెూండా సిటీ, హెూండా హైబ్రీడ్ సెడాన్ కార్లపై రాయితీలు ప్రకటించింది. గరిష్టంగా రూ.90 వేల వరకూ డిస్కౌంట్‌లు ఆఫర్ చేసింది. ఈ నెలాఖరు వరకూ డిస్కౌంట్లు వర్తిస్తాయి. గత నెలలో మార్కెట్లో ఆవిష్కరించిన న్యూ జనరేషన్ అమేజ్ సబ్ కంపాక్ట్ సెడాన్ కారుపై డిస్కౌంట్ లేదు. కానీ పాత మోడల్ హెూండా అమేజ్ మీద డిస్కౌంట్ కొనసాగుతుంది. ఈ నెల ఒకటో తేదీ నుంచి తన కార్లపై రెండు శాతం ధరలు పెంచుతామని ఇంతకు ముందే హెూండా కార్స్ ప్రకటించింది. ధరల పెంపును అధికారికంగా వెల్లడించలేదు. హెూండా ఎలివేట్, హెూండా సిటీ, హెూండా సిటీ హైబ్రీడ్ కార్లపై ధర పెరుగనున్నది. హెూండా సిటీ హైబ్రీడ్ సెడాన్ కారుపై గరిష్టంగా డిస్కౌంట్ అందిస్తోంది. క్యాష్ డిస్కౌంట్, లాయల్టీ, ఎక్స్ఛేంజ్ బెనిఫిట్ తదితర రూపాల్లో రూ.90 వేల వరకూ డిస్కౌంట్ లభిస్తుంది. స్కోడా స్లావియా, ఫోక్స్‌వ్యాగన్ విర్టస్, హ్యుండాయ్ వెర్నాలతో పోటీ పడుతున్న ఫిఫ్త్ జనరేషన్ సిటీ కారుపై రూ.73,300 డిస్కౌంట్ ఆఫర్ చేస్తోంది. హెూండా తన కంపాక్ట్ ఎస్‌యూవీ ఎలివేట్ కారు మీద రూ.86,000 డిస్కౌంట్ అందిస్తుంది. హ్యుండాయ్ క్రెటా, కియా సెల్టోస్, మారుతి సుజుకి గ్రాండ్ విటారా మోడల్ కార్లకు ఎలివేట్ పోటీనిస్తుంది. ఈ డిస్కౌంట్‌లో క్యాష్ డిస్కౌంట్, లాయల్టీ బెనిఫిట్ తదితరాలు ఉన్నాయి. ఇటీవల ఆవిష్కరించిన ఎలివేట్ అపెక్స్ ఎడిషన్ కారుపై రూ.45,000 డిస్కౌంట్ అందిస్తోంది. ఈ నెలాఖరులో ఎలివేట్ న్యూ బ్లాక్ ఎడిషన్ కారు ఆవిష్కరించనున్నది.

# రెండేండ్ల తర్వాత.. వడ్డీరేట్ల కోతకు వేళాయె!

### రాబోయే ద్రవ్యసమీక్షల్లో కీలక వడ్డీరేట్ల తగ్గింపునకు అవకాశం

### జూన్‌కల్లా రెపోరేటు అర శాతం తగ్గొచ్చన్న అంచనాలు



ఈ ఏడాది ప్రథమార్ధం (జనవరి-జూన్)లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలక వడ్డీరేట్లను తగ్గించే వీలుందన్న అంచనాలు గట్టిగా వినిపిస్తున్నాయిప్పుడు. దీంతో రాబోయే మూడు ద్రవ్యసమీక్షలు అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నాయి. జూన్‌కల్లా రెపోరేటు 50 బేసిస్ పాయింట్లు (అర శాతం) తగ్గవచ్చని అమెరికాకు చెందిన బహుళజాతి ఆర్థిక సేవల సంస్థ జెఫ్రీస్ చెప్తున్నది. దీంతో ఫిబ్రవరి, ఏప్రిల్, జూన్ నెలల్లో ఆర్బీఐ జరిపే ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలపైనే ఇప్పుడు అందరి దృష్టీ నెలకొంటున్నది.

**రెండేండ్ల తర్వాత..**

దాదాపు రెండేండ్లుగా రెపో, రివర్స్ రెపో వడ్డీరేట్లను ఆర్బీఐ యథతథంగానే ఉంచుతున్నది. 2023 ఫిబ్రవరిలో చివరిసారిగా వడ్డీరేట్లను సెంట్రల్ బ్యాంక్ సవరించింది. రెపోరేటును గరిష్ఠంగా 6.5 శాతానికి తీసుకెళ్లింది. ఇక అప్పట్నుంచి అది అక్కడే ఉంటున్నది. కరోనా సమయంలో దిగాలుపడిన దేశ జీడీపీని ఉత్సాహపర్చేందుకు వడ్డీరేట్లను బాగా తగ్గించిన ఆర్బీఐ.. ఆ తర్వాత ద్రవ్యోల్బణం అదుపునకు అంతే స్థాయిలో పెంచుకుంటూపోయింది. ఇప్పటికీ ద్రవ్యోల్బణం గణాంకాలు ఆర్బీఐ ఆమోదయోగ్య స్థాయిని మించే నమోదవుతుండటంతో వరుస ద్రవ్యసమీక్షలను వడ్డీరేట్ల జోలికి వెళ్లకుండానే ముగిస్తూ వచ్చేశారు. అయితే ఇప్పుడు వడ్డీరేట్ల కోతకు వేళైందన్న అభిప్రాయాలు అంతటా వినిపిస్తున్నాయి. పైగా ఆర్బీఐకి కొత్త గవర్నర్‌గా శక్తికాంత దాస్ స్థానంలో సంజయ్ మల్హోత్రా రావడం, ఫిబ్రవరి ద్రవ్యసమీక్ష ఆయన ఆధ్వర్యంలోనే జరుగుతుండటం కూడా ఈసారి మీటింగ్‌పై సహజంగానే అంచనాలు పెరిగాయి.

**సంకేతాలకు తగ్గట్టుగానే..**

గత నెల డిసెంబర్‌లో నిర్వహించిన ద్రవ్యసమీక్షలోనే దాస్.. ఆర్బీఐ ఇన్నాళ్లూ అవలంభిస్తూ వస్తున్న కఠిన ద్రవ్య వైఖరికి గుడ్‌బై చెప్పిందన్న సంకేతాలిచ్చారు. ఇకపై న్యూట్రల్ పాలసీ ఉంటుందని ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లో ద్రవ్యోల్బణం, జీడీపీల ఆధారంగా వడ్డీరేట్ల పెంపు, తగ్గింపులుంటాయని స్పష్టం చేశారు. అయితే ఇప్పటికే వడ్డీరేట్లు గరిష్ఠ స్థాయిల్లోనే ఉండటంతో ఇక తగ్గింపు తప్ప, పెంపునకు ఆస్కారం లేదన్న వాదనలున్నాయి. దీంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లో కోతలేనన్న అంచనాల్ని వేస్తున్నారు. అదీగాక నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్ఆర్)ని 50 బేసిస్ పాయింట్లు గత సమీక్షలోనే తగ్గించారు. ఫలితంగా ఈసారి రెపోరేటు కోతలుండవచ్చని అంటున్నారు.

**ఆటో, రియల్టీ ఒత్తిళ్లు**

వడ్డీరేట్లను తగ్గించాలని వాహన, నిర్మాణ రంగాల నుంచి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిళ్లు గతకొంతకాలంగా పెరుగుతున్నాయి. ఈఎంఐల భారంతో రుణగ్రహీతలు, అధిక వడ్డీల భయంతో కొనుగోలుదారులు ఆందోళనలో ఉన్నారని ఆయా రంగాలు చెప్తున్నాయి. ఇక దేశ జీడీపీ వృద్ధిరేటుపై అనుమానాలు పెరుగుతున్న నేపథ్యంలో వడ్డీరేట్లు తగ్గితే ఆయా రంగాలను ప్రోత్సహించినట్టు అవుతుందని ప్రభుత్వ పెద్దలు సైతం భావిస్తున్నారు. దీంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లో వడ్డీరేట్ల కోతలకే వీలుందన్న అభిప్రాయాలున్నాయి. పైగా ఇబ్బందుల్లో ఉన్న సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్ఎంఈ)ల వృద్ధికీ వడ్డీరేట్లు కలిసొస్తాయని చెప్తున్నారు. మొత్తానికి కొత్త గవర్నర్ అధ్యక్షతన కూర్చునే ద్రవ్య విధాన కమిటీ ఏం నిర్ణయిస్తుందోనన్న టెన్షన్ నెలకొన్నది.

# ఎస్బీఐ సరికొత్త డిపాజిట్లు



### హర్ ఘర్ లఖ్‌పతి, ప్యాట్రాన్స్ ప్రారంభం

డిపాజిట్‌దారులను ఆకర్షించేందుకు ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) రెండు సరికొత్త డిపాజిట్ పథకాలను పరిచయం చేసింది. హర్ ఘర్ లఖ్‌పతి, ప్యాట్రాన్స్ పేరిట వీటిని ప్రారంభించినట్టు శుక్రవారం బ్యాంక్ ప్రకటించింది. ఖాతాదారుల ఆర్థిక అవసరాలు ఇంకా సౌకర్యవంతంగా తీరేలా, మరింత విలువతో ఈ నయా స్కీములను రూపొందించింది.

**హర్ ఘర్ లఖ్‌పతి**

ఇదో ప్రీ-కాలిక్యులేటెడ్ రికరింగ్ డిపాజిట్ పథకం. లక్ష రూపాయలు, ఆపై మొత్తాలను కస్టమర్లకు అందించేలా ఈ స్కీమును డిజైన్ చేసినట్టు ఓ ప్రకటనలో ఎస్బీఐ స్పష్టం చేసింది. ఈ డిపాజిట్‌తో కస్టమర్ల ఆర్థిక లక్ష్యాలు సులభంగా తీరుతాయని, ఆర్థిక ప్రణాళిక-పొదుపు మరింత ప్రభావవంతంగా ఉంటాయన్నది. ఎఫ్‌డీపై అమల్లో ఉన్న వడ్డీరేట్లే దీనికీ ఉంటాయి. ప్రస్తుతం ఏడాదికిపైగా కాలపరిమితి కలిగిన ఎఫ్‌డీలపై 6.80 శాతం, రెండేండ్లకుపైగా కాలపరిమితి ఎఫ్‌డీపై 7 శాతం, 3-5 ఏండ్ల ఎఫ్‌డీలపై 6.75 శాతం, 5-10 ఏండ్ల ఎఫ్‌డీలపై 6.5 శాతం వడ్డీరేట్లున్నాయి. రికరింగ్ డిపాజిట్ల కనీస కాలపరిమితి సంవత్సరం. గరిష్ఠం 10 ఏండ్లు.

**ప్యాట్రాన్స్‌జి**

80 ఏండ్లు, ఆపై వయసు కలిగినవారి కోసం ఈ పథకాన్ని ఎస్బీఐ ప్రత్యేకంగా తీసుకొచ్చింది. ఇందులో సీనియర్ సిటిజన్లకు మరింత వడ్డీరేటు లభిస్తుంది. అదనంగా మరో 10 బేసిస్ పాయింట్ల వడ్డీరేటు వర్తిస్తుంది. ప్రస్తుత, కొత్త టర్మ్ డిపాజిట్ కస్టమర్లకు ఈ పథకం అందుబాటులో ఉంటుందని ఎస్బీఐ తెలియజేసింది. ముఖ్యంగా ఎప్పట్నుంచో బ్యాంక్‌తో అనుబంధాన్ని కొనసాగిస్తున్న వృద్ధులకు లాభం చేకూర్చాలనే దీన్ని రూపొందించామని పేర్కొన్నది. కాగా, డిపాజిట్లలో ఎస్బీఐ మార్కెట్ వాటా 23 శాతంగా ఉన్నది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రకటించిన ఈ రెండు డిపాజిట్లతో మార్కెట్‌లో మరింత వాటాను అందిపుచ్చుకుంటామన్న ఆశాభావాన్ని ఈ సందర్భంగా బ్యాంక్ చైర్మన్ సీఎస్ శెట్టి వ్యక్తం చేశారు. ఇదిలావుంటే ఎన్ఆర్ఈ, ఎన్ఆర్వో ఖాతాలను తెరిచేందుకు ఎన్నారైల కోసం ఓ ట్యాబ్ ఆధారిత ఎండ్-టు-ఎండ్ డిజిటల్ ఆన్-బోర్డింగ్ ప్రక్రియను ఎస్బీఐ ప్రకటించింది. దేశంలోని అన్ని ఎస్బీఐ శాఖల్లో, ఎంపిక చేసిన కొన్ని విదేశీ కార్యాలయాల్లో ఇది అందుబాటులో ఉంటుందని వివరించింది.

## ఫిబ్రవరి ఒకటో తేదీన కియా సిరోస్ ఆవిష్కరణ ప్రీ బుకింగ్స్ ప్రారంభం

ప్రముఖ కార్ల తయారీ సంస్థ కియా ఇండియా భారత్ మార్కెట్‌లో త్వరలో కంపాక్ట్ ఎస్‌యూవీ కియా సిరోస్ కారు ఆవిష్కరించనున్నది. ఈ నేపథ్యంలో శుక్రవారం నుంచి కియా సిరోస్ కార్ల బుకింగ్స్ ప్రారంభం అయ్యాయి. ఆసక్తి గల కస్టమర్లు ఆన్‌లైన్‌లో గానీ, డీలర్‌షిప్‌ల వద్ద గానీ రూ.25,000 చెల్లించి బుక్ చేసుకోవచ్చు. ఫిబ్రవరి ఒకటో తేదీన భారత్ మార్కెట్‌లో కియా సిరోస్ కారు ఆవిష్కరిస్తారు. ఫిబ్రవరి రెండో వారం నుంచి డెలివరీ ప్రారంభం అవుతాయి. కియా కార్నివాల్, కియా ఈవీ3, కియా ఈవీ9 కార్ల నుంచి స్ఫూర్తిగా తీసుకుని కియా సిరోస్ కారును డిజైన్ చేశారు. బంపర్ ఎడ్జ్ మీద స్టాక్డ్ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్స్, త్రీ ఎల్ఈడీ ప్రొజెక్టర్ యూనిట్లు, డిస్టినిక్టివ్ డ్రాప్ డౌన్ ఎల్ఈడీ డే టైమ్ రన్నింగ్ లైట్, సిల్వర్ అసెంటెడ్ బ్లాక్ ట్రిమ్ ఉంటాయి. ఏ-,సీ-, డీ పిల్లర్స్ విత్ బాడీ కలర్డ్ బీ-పిల్లర్స్, క్లీన్ విండో లైన్, ఫ్లష్ ఫిటింగ్ డోర్ హ్యాండిల్స్, వీల్ ఆర్చ్ క్లాడింగ్, 17- అంగుళాల 3-పెటల్ అల్లాయ్ వీల్స్, యునిక్ రేర్ విండో కింక్, రేర్‌లో హై మౌంటెడ్ ఎల్-షేప్డ్ టెయిల్ ల్యాంప్స్, టూ టోన్ రేర్ బంపర్ వంటి ఫీచర్లు ఉంటాయి. కియా సిరోస్ కారులో ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్‌తోపాటు రీడిజైన్డ్ డాష్ బోర్డ్ విత్ డ్యుయల్ 12.3 అంగుళాల డిస్ ప్లే, ఫోమింగ్ 30- అంగుళాల యూనిట్, టూ స్పోక్ స్టీరింగ్ వీల్, వైర్‌లెస్ చార్జింగ్ పాడ్, అంబియెంట్ లైటింగ్, ఫిజికల్ హెచ్‌వాక్ స్విచ్చెస్, ఏసీ వెంట్స్, హారిజొంటల్ డిజైన్ లైన్స్ తదితర ఫీచర్లు కూడా జత చేశారు. ఈ కారు ధర రూ.9.70 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.16.70 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకూ పలుకుతుందని భావిస్తున్నారు. హ్యుండాయ్ క్రెటా, మారుతి సుజుకి గ్రాండ్ విటారా, సబ్ కంపాక్ట్ ఎస్‌యూవీలు టాటా నెక్సాన్, కియా సోనెట్, మారుతి బ్రెజా కార్లతో కియా సిరోస్ కారు పోటీ పడుతుంది. కియా సిరోస్ కారు రెండు ఇంజిన్ చాయిస్‌ల్లో లభిస్తుంది. ఒకటి 1.0 లీటర్ల 3-సిలిండర్ టర్బో పెట్రోల్ ఇంజిన్‌తో వస్తోంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 120 హెచ్పీ విద్యుత్, 172 ఎన్ఎం టార్క్



వెలువరించడంతోపాటు 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ లేదా 7-స్పీడ్ డీసీటీ ఆప్షన్లలో అందుబాటులో ఉంటుంది. 1.5 లీటర్ల 4 సిలిండర్ టర్బో డీజిల్ ఇంజిన్‌తో వస్తోంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 115హెచ్పీ విద్యుత్, 250ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. ఈ ఇంజిన్ 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్లలో లభిస్తుంది. వెన్యూ, క్రెటా, సోనెట్ తదితర మోడల్ కార్లలో ఈ ఇంజిన్లను హ్యుండాయ్, కియా వినియోగిస్తున్నాయి.

## తొలివారం నష్టాలతో ముగిసిన స్టాక్స్

## 24 వేల ఎగువన నిఫ్టీ సెన్సెక్స్ 720 పాయింట్లు లాస్



దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాలతో ముగిశాయి. బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 720.60 పాయింట్ల నష్టంతో 79,223.11 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 80,072 పాయింట్ల గరిష్ట స్థాయి నుంచి 79,147.32 పాయింట్ల కనిష్ట స్థాయి వరకూ సాగింది. మరోవైపు, ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ 183.90 పాయింట్లు కోల్పోయి 24,004.75 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో 24,196.45 పాయింట్ల గరిష్ట స్థాయికి దూసుకెళ్లి, 23,978.15 పాయింట్ల కనిష్ట స్థాయికి పడిపోయింది. బీఎస్ఈ-30 సెన్సెక్స్ లో జోమాటో, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, టెక్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, టీసీఎస్ షేర్లు భారీగా నష్టపోయాయి. టాటా మోటార్స్, టైటాన్, నెస్లే ఇండియా, హిందూస్థాన్ యూనీ లివర్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు లాభ పడ్డాయి. గ్లోబల్ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 75.61 డాలర్లు పలికితే, ఔన్స్ బంగారం 2670 డాలర్ల వద్ద ట్రేడయింది. బ్యాంకింగ్, ఫైనాన్సియల్, ఐటీ స్టాక్స్ మీద అమ్మకాల ఒత్తిడితో సూచీలు పతనం అయ్యాయి. హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, టీసీఎస్ తదితర బ్లూచిప్ కంపెనీల షేర్లపై ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు ప్రాధాన్యం ఇచ్చారు. ఎన్ఎస్ఈ-50 నిఫ్టీలో 32 స్టాక్స్ నష్టాల్లోనే ముగిశాయి. విప్రో, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, టెక్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, సిప్లా వంటి స్టాక్స్ 2.83 శాతం వరకూ నష్టపోయాయి. మరోవైపు, ఓఎన్జీసీ, టాటా మోటార్స్, టైటాన్, నెస్లే ఇండియా, ఎస్బీఐ లైఫ్ తదితర 18 స్టాక్స్ 5.11 శాతం వరకూ లాభ పడ్డాయి. బ్రాడర్ మార్కెట్లు %-% నిఫ్టీ మిడ్ క్యాప్-100 సూచీ 0.30 శాతం, నిఫ్టీ స్మాల్ క్యాప్-100 సూచీ 0.24 శాతం నష్టాలతో ముగిశాయి. ఇక సెక్టార్ల వారీగా ఇండెక్సుల్లో మిశ్రమ ధోరణి కనిపించింది. బ్యాంక్ నిఫ్టీ ఇండెక్స్ 616 పాయింట్ల నష్టంతో 50,988.80 పాయింట్ల వద్ద ముగిసింది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ 2.53 శాతం, ఐసీఐసీఐ బ్యాంక్ 1.94 శాతం నష్టపోయాయి. నిఫ్టీ ఎఫ్ఎంసీజీ, నిఫ్టీ మీడియా, నిఫ్టీ మెటల్, నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్, నిఫ్టీ ఓఎంసీ ఇండెక్సులు 1.26 శాతం లాభ పడ్డాయి. మరోవైపు నిఫ్టీ ఫైనాన్సియల్ సర్వీసెస్, నిఫ్టీ ఐటీ, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్, నిఫ్టీ హెల్త్ కేర్ ఇండెక్సులు 1.44 శాతం వరకూ నష్టాలతో ముగిశాయి.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com